సత్య కేంద్రిత రూపాంతరం

మాడ్యూల్



# సౌవార్తీకరణ

## బోధకుని మార్గదర్శి

Arizona, United States of America. www.reconciledworld.org
Truth Centered Transformation—Module: Evangelism version 3. Copyright ©2018 Reconciled World, Phoenix, Arizona, United States of America. www.reconciledworld.org
This work is made available under the terms of the Creative Commons Attribution–ShareAlike 3.0 license. You are permitted and encouraged to adapt the work, and to copy, distribute, and transmit it under the following conditions:
**Attribution** – You must attribute the work by including the following statement: Copyright © 2018 Published by Reconciled World (www.reconciledworld.org) under terms of the Creative Commons Attribution–ShareAlike 3.0 license. For more information, see www.creativecommons.org.
**Non-Commercial** – You may not use this work for commercial purposes.
If you are interested in translating this material, please contact info@tctprogram.org.
All scripture quotations, unless otherwise indicated, are taken from the Holy Bible, New International Version®, NIV®. Copyright ©1973, 1978, 1984, 2011 by Biblica, Inc.TM. Used by permission of Zondervan. All rights reserved worldwide. www.zondervan.com. The “NIV” and “New International Version” are trademarks registered in the United States Patent and Trademark Office by Biblica, Inc.TM.

# విషయసూచిక


**పాఠ్యాంశం 1 : సౌవార్తీకరణ అంటే ఏమిటి**..............................................6

పరిచయం : సౌవార్తీకరణ అంటే ఏమిటి?..........................................6

సౌవార్తీకరణ ఎందుకు అంత ప్రాముఖ్యం?..........................................7

ఎవరు సౌవార్తీకరణ చేయాలి?....................................................9

ముగింపు.........................................................................9

**పాఠ్యాంశం 2 : మీరు సువార్తికులు**.....................................................**11**

పరిచయం.........................................................................11

మనమందరం సువార్తికులుగా ఉండుటకు పిలువబడ్డాము..........................12

మీరు సిద్ధపడ్డారా? .................................................................13

సమాధానమివ్వడం ఎలా? ...........................................................13

ముగింపు ..........................................................................15

**పాఠ్యాంశం 3 : సంపూర్ణ సౌవార్తీకరణ ....................................17**

పరిచయం ..........................................................................17

విత్తువాని ఉపమానం(మత్తయి 13:3-9, 18-23)...................................21

స్వభావ అద్వయనం : నేలలను గుర్తించుట........................................22

సంపూర్ణ సౌవార్తీకరణ ..........................................................23

ముగింపు ...........................................................................24

**పాఠ్యాంశం 4 : సౌవార్తీకరణ యొక్క పని ........................................26**

పరిచయం ..........................................................................26

సౌవార్తీకరణ -నిరంతర ప్రక్రియ .....................................................28

సౌవార్తీకరణలో ప్రధానమైన పనిముట్లు .............................................28

సౌవార్తీకరణ దేవుని సమయానికి అనుగుణంగా జరుగుతుంది .........................30

ముగింపు ...........................................................................31

**పాఠ్యాంశం 5 : సౌవార్తీకరణ,నేలను ఎలా సిద్ధపరుస్తుంది..........................32**

పరిచయం ..........................................................................32

నాటిక : నేలను సిద్ధపరచుట ........................................................32

ప్రార్ధన పొలమును శుభ్రం చేస్తుంది ..................................................33

ప్రేమ కార్యాలు క్రీస్తు కొరకు మనసులను తెరుస్తాయి ................................34

దేవుని వాక్యం నేలకు బలానిస్తుంది ..................................................35

**పాఠ్యాంశం 6 : సిద్ధంగా ఉన్న నేలలను గుర్తించుట ...............................38**

పరిచయం ..........................................................................38

సిద్ధపరచబడని నేల.................................................................38

సిద్ధపరచబడిన నేల .................................................................40

ముగింపు ...........................................................................42

**పాఠ్యాంశం 7 : సౌవార్తీకరణ - విత్తనాలను నాటి & జీవాన్ని తీసుకొస్తుంది..............44**
పరిచయం ........................................................................44
విత్తనాలు నాటడం ..............................................................44
సువార్తను పంచుకోవడం సాధన చేయాలి .....................................45
అంగీకరించుటకు ఆహ్వానం ...................................................48
కేవలం దేవుడు మాత్రమే నూతన జీవితాన్ని సృష్టించగలడు ......................49
ముగింపు ........................................................................50

**పాఠ్యాంశం 8 : యేసునకు సమస్తాన్ని ఇవ్వడం ......................................51**
పరిచయం ........................................................................51
యేసు యొక్క ప్రభుత్వానికి సమస్తాన్ని అప్పగించడం ..............................51
యేసుని అంగీకరించుటకు ఆటంకాలు ..........................................52
సమస్తము లేదా ఏమిలేదు ......................................................54
నిరంతరం కొనసాగే సౌవార్తీకరణ ..............................................55
ముగింపు ........................................................................56

**పాఠ్యాంశం 9 : సౌవార్తీకరణ - పంట కొరకు శ్రద్ధ కలిగి ఉంటుంది ....................57**
పరిచయం ........................................................................57
బయటి అపాయాలు : కలుపు మరియు చీడపురుగులు ..............................58
ప్రార్ధన విశ్వాసులను రక్షిస్తుంది .................................................60
వాక్యం విశ్వాసులను రక్షిస్తుంది ..................................................61
ప్రేమ కార్యాలు విశ్వాసులను రక్షిస్తాయి ...........................................62
ముగింపు ........................................................................63

**పాఠ్యాంశం 10 : సౌవార్తీకరణ - పంటను కోస్తుంది** ........................................64
పరిచయం ........................................................................64
ఫలాలు సమయాన్ని తీసుకుంటాయి ............................................64
పొలాలు కోతకొచ్చాయి ........................................................64
వెళ్ళుటకు సిద్ధపడుట ..........................................................65
ఇప్పుడు వెళ్ళండి ...............................................................68
పున:సమీక్ష ......................................................................69
ముగింపు ........................................................................69

**విధ్యార్ధి మార్గదర్శకం ..............................................................70**
**వ్యక్తిగత సాక్ష్యమును వ్రాయుట.....................................................72**
**అవరోధాలు & వనిముట్లు ..........................................................73**

## మీరు ప్రారంభించడానికి ముందు

ఒక పాఠ్యాంశాన్ని బోధించుటకు సిద్ధపడుట.

1. బోధకుని మార్గదర్శిని, సాధ్యమైతే కొన్నిసార్లు జాగ్రత్తగా చదవండి. ప్రాముఖ్యమైన విషయాలను మీరు జ్ఞాపకం చేసుకొనగలుగునట్లు, పేజికి పక్కన నోట్సు రాసుకొనండి లేదా హైలైట్ చేసుకొనండి.
2. ప్రతి పాఠ్యాంశంలోని ముఖ్య ఆలోచనలను చూడండి, దాని వల్ల ఆ పాఠ్యాంశంలో ఏఏ విషయాలు విధ్యార్ధులు నేర్చుకోవాలో మీకు తెలుస్తుంది.
3. లేఖన భాగాలను ముందుగానే చదవండి.
4. ప్రతిపాఠ్యాంశంలో అవసరమైన మెటిరీయల్స్‌ని చూడండి, మరియు విధ్యార్ధి మార్గదర్శకాల కాపీలు అందుబాటులో ఉండేలా చూసుకొనండి మరియు పాఠ్యాంశంలో ఉపయోగించే దృశ్యమాలికలను తయారు చేసి పెట్టుకొనండి.
5. ప్రతి పాఠ్యాంశంలోని కార్యచరణలు మీకు బాగా తెలిసి ఉండేలా చూసుకొనండి. (నాటికలు, ఆటలు & దృశ్యమాలికలు)మీరు వాటిని మీ స్నేహితులో కాని, మీ కుటుంబ సభ్యులతో కాని సాధన చేయండి.
6. దేవుడు విధ్యార్ధులను సిద్ధపరచాలని, దేవుడు ఏదైతే విధ్యార్ధులు వినాలని కోరుకుంటునాడో అది విధ్యార్ధులు వినగలుగునట్లు, ఈ మెటిరీయల్స్‌ని బోధించుటలో దేవుడు మీకు సహాయం చేయునట్లు, సమయం తీసుకుని ప్రార్ధించండి. కేవలం దేవుని శక్తి ద్వారానే ప్రజలలో మార్పు రావడం మనం చూడగలమని జ్ఞాపకం చేసుకొనండి.

ప్రభావవంతమైన భోధనకు సహాయపడే కొన్ని మెళకువలు:

1. ముందుగా వచ్చి, మీ మెటిరీయల్స్ అన్ని చక్కగా ఏర్పాటు చేసుకుని, మీరు ఉపయోగించే ప్రాంతమంతా సర్ధుకొనండి.
2. మెటిరీయల్‌ని ఉపయోగించుటలో త్వరపడకండి. చర్చ కొరకు, కార్యచరణల కొరకు మరియు విరామానికి సరిపడినంత సమయాన్ని కేటాయించుకొనండి. విధ్యార్ధులకు అర్ధం చేసుకొనే సమయం కలిగి ఉండడం, మరియు నేర్చుకొను ప్రక్రియలో వారు భాగస్వాములవ్వడం అనేది మన లక్ష్యం. కొన్ని మాడ్యూల్స్ సగం లేదా రోజంతని తీసుకోవచ్చు.
3. తరచుగా పున:సమీక్షించండి. ప్రతి సెషన్ ప్రారంభంలో, శిక్షణా మాడ్యూల్‌లో అప్పటి వరకూ వారు నేర్చుకున్న ఆంశాలను గూర్చి పున:సమీక్షించండి. ఈ సమీక్ష వలన వ్యక్తులు వారు నేర్చుకున్న అంశాలను జ్ఞాపకం చేసుకోగలుగుతారు.
4. బోధకుని మార్గదర్శకాన్ని మరియు సిద్ధపాటు నోట్సుని అనుసరించండి.
5. ప్రతి పాఠ్యాంశంలో ఈ నాలుగు భాగాలు ఉండేలా జాగ్రత్త పడండి.

   ఎ. అంశాన్ని పరిచయం చేయుట – కార్యచరణలు, వారిని వారి గత అనుభవాలతో అనుసంధానం చేస్తాయి.

   బి. నూతన సమాచారాన్ని ఇవ్వండి – నూతన సమాచారాన్ని పంచుకోవడానికి చాలా మార్గాలు ఉన్నాయి.

   సి. విధ్యార్ధులు వారు నేర్చుకున్న దానిని ఆధారం చేసుకుని క్రొత్తగా చేయడానికి అభ్యాసాలు ఇవ్వండి –

కార్యచరణలు, ఇతరులతో కలిసి చేయడం ద్వారా, క్రొత్తవాటిని సృష్టించడం ద్వారా లేదా నూతన సమాచారాన్ని ఏదో ఒక విధానంలో ఉపయోగించడం ద్వారా, వారు నేర్చుకున్న సమాచారాన్ని మరింత ఉన్నతంగా అర్ధం చేసుకోగలరు.

డి. సమాచారాన్ని వారి జీవితాలకు అన్వయించండి – ఇది విధ్యార్థి తాను నేర్చుకున్న సమాచారాన్ని ప్రత్యేకమైన విధానంలో తమ జీవితాలకు అన్వయించుకోవడానికి సహకరించే అన్వయపు మెట్టు. జీవితానికి అన్వయించుకోకుండా నేర్చుకోవడం అంతగా మార్పుని తీసుకుని రాదు మరియు అంతగా ఉపయోగకరంగా కూడా ఉండదు.

6. సహాయకుని అభివృద్ధి శిక్షణా కార్యక్రమంలో మీకు చెప్పబడిన నేర్చుకోనే నియమాలు మరియు మీ ఇతర నైపుణ్యాలను పున:సమీక్షించండి.

ఎ. స్పష్టమైన మార్గదర్శకాలను ఇవ్వండి.

బి. అవును/కాదు అనే సమాధానాలు ఇవ్వగలిగే అనేక ప్రశ్నలను అడగండి.

సి. పాల్గొన్నందుకు వారికి వందనాలు చెప్పండి.

డి. పరిశోధన ద్వారా ఏమి నేర్చుకొనగలరో వారికి చెప్పకండి.

ఈ. వ్యక్తులకు ఇప్పటికే తెలిసిన విషయాలపై బోధనను నిర్మించండి మరియు వారి అనుభవాలను గుర్తించండి.

ఎఫ్. వ్యక్తులు స్పందించే వరకూ సహనంతో వేచి ఉండండి.

7. చర్చల్లో ప్రతి ఒక్కరు పాల్గొని, వారి ఆలోచనలను పంచుకొనునట్లు ప్రతి ఒక్కరిని ప్రోత్సహించండి. మోమాటం కలిగిన వ్యక్తులు ఏమాత్రం సిగ్గుపడకుండా పాల్గొనునట్లు, నెమ్మదిగా ప్రోత్సహించే మార్గాలను కనుగొనండి.

8. మీకును మరియు విధ్యార్ధులకు దేవుడు నూతన విషయాలను బయలుపరచునట్లు రోజంతా ప్రార్ధించండి.

**ఈ బోధకుని మార్గదర్శిని ఎలా ఉపయోగించాలి:**

1. ముఖ్య ఆలోచనలు మరియు మెటిరీయల్స్ : ప్రతి పాఠ్యాంశం ఈ సెక్షన్‌తో ప్రారంభం అవుతుంది.

ఎ. ముఖ్య అలోచనలు – ప్రతి పాఠ్యాంశంలో చాలా మంచి ఆలోచనలు ఉన్నాయి, కాని విధ్యార్థులు, పాఠ్యాంశం ముగింపుకల్లా ఈ ముఖ్య ఆలోచనలను అర్ధం చేసుకోవాలి. చర్చలన్నీ మరియు కార్యచరణలన్ని, ఈ ముఖ్య ఆలోచనలను బలోపేతం చేస్తాయి, కాబట్టి విద్యార్థులు కూడా అవి వారి జీవితాలను ఎలా ప్రభావితం చేసాయో నేర్చుకుంటారు."ఈ పాఠ్యాంశం తరువాత విధ్యార్థులు ఏం నమ్ముతారు, ఏం చేస్తారు?" అని మిమ్మల్ని మీరు అడగడం మంచిది. విధ్యార్ధులు ఈ ముఖ్య ఆలోచనలను జ్ఞాపకం చేసుకోనునట్లు తరచుగా ఈ ముఖ్య ఆలోచనలను పున:సమీక్షించుటకు సమయం తీసుకొనండి మరియు వాటిని వారి జీవితాలకు అన్వయించుకోనే మార్గాలను గూర్చి వారితో చర్చించండి.

బి. మెటిరీయల్స్ – దృశ్యమాలికలు మరియు విధ్యార్థులకిచ్చే నోట్స్‌తో కలిపి, ప్రతి పాఠ్యాంశంలో అవసరమైన మెటిరీయల్స్ ఇవ్వబడ్డాయి. విధ్యార్థి మార్గదర్శకాల కాపీలను ప్రతి విధ్యార్థికి మనం ఇవ్వవచ్చు లేదా చిన్న బృంద చర్చలకు సరిపడా తక్కువ కాపీలను చేసుకోవచ్చు. ఒకవేళ మీరు విధ్యార్థి మార్గదర్శకాలను ఉపయోగించనట్లయితే, మీరు వచనాలను మరియు ప్రశ్నలను బోర్డుపైన రాయచ్చు లేదా చిన్న కాగితాలపైన వచనాలను రాసి, ప్రతి బృందానికి ఇవ్వవచ్చు. ఒకవేళ విధ్యార్థి మార్గదర్శిని, ప్రతి విధ్యార్థి కలిగి ఉండడం కష్టమైనప్పుడు, దానిని మెటిరీయల్ జాబితాలో గుర్తించాలి. పెద్ద బృంద కార్యచరణ కొరకు చాక్ బోర్డు కాని, వైట్ బోర్డు కాని ఉపయోగించవచ్చు.

2. సహాయకునికి సూచనలు: శిక్షణా కార్యక్రమాన్ని సక్రమంగా నడిపించడానికి, కొన్ని ప్రత్యేకమైన సూచనలు ప్రతి పాఠ్యాంశంలో ఇవ్వబడినాయి. ఇవి విధ్యార్థులతో పంచుకోవడానికి ఉద్ధేశించబడినవి కాదు. మీరు చర్చలను మరియు కార్యచరణలు నడిపించుటకు సిద్ధపడునట్లు వీటిని ముందుగా చదవండి. విధ్యార్థులతో ఏఏ ఆలోచనలు నొక్కి చెప్పాలో సహాయకుడిగా మీరు తెలుసుకొనునట్లు మీకు సహాయపడే కొన్ని ప్రశ్నలకు విభిన్నమైన అక్షరాలలో సమాధానాలు ఇవ్వబడ్డాయి. ఇవి మాత్రమే మంచి సమాధానాలు కాదు కాని ఇవి కూడా కొన్ని మంచి ఆలోచనలే.

3. సమయాన్ని మరియు బోధనా విధానాన్ని నిర్వహించుట : ప్రతి పాఠ్యాంశం కొరకు సమయాన్ని ఇవ్వలేదు.

ఎ. పాఠ్యాంశంలోని ఆలోచనలన్నీ, విధ్యార్థులు అర్ధం చేసుకొనుటకు సహాయపడునట్లు, అవసరమైనంత సమయాన్ని తీసుకొనండి. నిర్ణయించిన సమయంలో పాఠ్యాంశాన్ని ముగించడం కంటే, విధ్యార్థులు చెప్పబడిన విషయాలన్ని అర్ధం చేసుకొనే విషయాన్ని గూర్చి శ్రద్ధ తీసుకొవడం చాలా విలువైనది.

బి. సహయకులు ఆరాధన చేయడానికి, సాక్ష్యాలు పంచుకోవడానికి, వారికున్న సమస్యలను గూర్చి చర్చించడానికి మరియు కలిసి ప్రార్థించడానికి సమయాన్ని వదలడం మర్చిపోకండి.

విధ్యార్థి మార్గదర్శకం

1. ఈ మాడ్యూల్ కొరకు, బోధకుని మార్గదర్శకం చివర్లో కొన్ని విధ్యార్థి మార్గదర్శక కాపీలు మాత్రమే ఇవ్వబడ్డాయి. క్రింద పేర్కోనబడిన విధంగా బృందాలకు/ విధ్యార్థులకు సరిపడా కాపీలు చేసుకొనండి.

ఎ. పాఠ్యాంశం 2: నా సాక్ష్యమును రాయుట – ప్రతి విధ్యార్థికి ఒక కాపీని చేయండి.

బి. పాఠ్యాంశం 10: అవరోధాలు & పనిముట్లు బృంద చార్ట్స్ – ప్రతి చార్టుకి ఒక కాపీని చేయండి మరియు ప్రతి బృందానికి ఒక చార్టుని ఇవ్వండి.

## పాఠ్యాంశం 1 : సౌవార్తీకరణ అంటే ఏమిటి?

### ముఖ్య ఆలోచనలు

- సౌవార్తీకరణ అంటే యేసుక్రీస్తుని గూర్చిన శుభవార్తను మన మాటల ద్వారా & మన క్రియల ద్వారా ప్రజలతో పంచుకోవడం.
- మనమందరం కూడా సువార్త పని చేయడానికి పిలువబడ్డాము.

### అవసరమైన మెటిరీయల్స్

- ఏమి అవసరం లేదు.

### పరిచయం : సౌవార్తీకరణ అంటే ఏమిటి?

ఈ మాడ్యూల్ యొక్క లక్ష్యమంతా సౌవార్తీకరణను గూర్చినదే. ఒక చిన్న అభ్యాసంతో దీనిని ప్రారంభిద్దాము.

- మీరు సువార్తికులైతే దయచేసి లేచి నిలబడండి. *ఎంతమంది నిలబడ్డారో లెక్కించండి.*
- మీరు క్రైస్తవులైనట్లయితే లేచి నిలబడండి. *అందరూ కాకపోయినట్లయితే కొంతమంది లేస్తారు. వారిని లెక్కించండి.*

వందనాలు. మీరు కూర్చోవచ్చు.

ఇక్కడున్న వారిలో ఎక్కువ మంది క్రైస్తవులున్నారు కాని చాలా కొద్దిమంది మాత్రమే సువార్తికులున్నారు అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. *( అవసరమైతే మీ బృంద వాస్తవికతకు అనుగుణంగా మీరు ఈ మాటను మార్చుకోవచ్చు.)*

తరువాత కొంత సమయం, సౌవార్తీకరణ అంటే ఏమిటో కలిసి ఆలోచించడంలో కొంత సమయం గడపండి.

### చిన్న బృంద కార్యచరణ (3-4 వ్యక్తులు)

3-4 మంది వ్యక్తులు కలిగిన చిన్న బృందాలుగా తరగతిని విభజించండి.

తరువాతి 5 నిముషాలు, సౌవార్తీకరణకు, ఒక్క వాక్య నిర్వచనాన్ని సిద్ధపరచండి. **సౌవార్తీకరణ అంటే.....**

### నివేదిక ఇచ్చుట

***సహాయకునికి సూచనలు:*** *ప్రతి బృందం వారి నిర్వచనాన్ని తరగతితో పంచుకోవాలి. బృందాలు వారి నిర్వచనాలను చెబుతూ ఉండగా, దానిలో సువార్తను పంచుకోవడాన్ని గూర్చి, మాట్లాడడాన్ని గూర్చి, ప్రేమ కార్యాలు చెప్పడం గూర్చి ఏమైనా ముఖ్యమైన ఆలోచనలు ఉన్నాయేమో గుర్తించండి. ఇది బృందాన్ని ఈ క్రింద ఇవ్వబడిన సులభమైన నిర్వచనం దగ్గరకు వారిని నడిపించుటకు సహాయపడుతుంది.*

ఈ వివరణలన్నీ కూడా ఒకే విధమైన ఆలోచనలు కలిగి, చాలా అద్భుతంగా ఉన్నాయి. అందరం కలిసి ఒక సులభమైన నిర్వచనాన్ని ఉపయోగించుదాం:

**సౌవార్తీకరణ అంటే యేసుక్రీస్తుని గూర్చిన శుభవార్తను మన మాటల ద్వారా మరియు మన క్రియల ద్వారా ప్రజలతో పంచుకోవడం.**

***సహాయకునికి సూచనలు:*** *నిర్వచనాన్ని బిగ్గరగా చదివి, దానిని స్పష్టంగా రాసి, పైన పేర్కోన్న విధముగా మూల పదాలను అండర్‌లైన్ చేయండి.*

## బృంద కార్యచరణ

ఈ నిర్వచనాన్ని మనం నాలుగు భాగాలలో ఆలోచించినట్లయితే, దీనిని మనం సులభంగా గుర్తుంచుకోవచ్చు

1 – సౌవార్తీకరణ అంటే పంచుకోవడం

2 – యేసు క్రీస్తుని గూర్చిన శుభవార్త

3 – మన మాటల ద్వారా

4 – మరియు మన క్రియలు

సహాయకునికి సూచనలు: తరగతిని నాలుగు భాగాలుగా విభజించండి. మొదటి బృందం పంచుకోవడం, రెండవ బృందం: యేసుక్రీస్తు, మూడవ బృందం: మాటలు, మరియు నాలుగవ బృందం: క్రియలు. మీరు ప్రతి బృందాన్ని చూపించినప్పుడు, వారు నిలబడి, వారికివ్వబడిన పదాన్ని బిగ్గరగా చెప్పి, వెంటనే కూర్చుండిపోవాలి. ఈ విధంగా కొన్నిసార్లు చేయండి. వేగంగా వేగంగా చేయండి. హాస్యం కొరకు,మీరు బృందాలను ఎత్తి చూపించేటప్పుడు క్రమాన్ని మార్చి చూపించండి. చివరిగా నిర్వచనాన్ని అందరూ కలిసి చెప్పి, ముగించండి.

## సౌవార్తీకరణ ఎందుకు అంత ప్రాముఖ్యం?

మనం ఆ విధముగా సౌవార్తీకరణను నిర్వచించాము, ఇప్పుడు ఇది ఎందుకు ప్రాముఖ్యమో స్పష్టముగా తెలుసుకుందాం! అసలు ఇది అవసరమా? ఇది ప్రాముఖ్యమా? మరి ఈ పనిని ఎవరు చేస్తారు?

సౌవార్తీకరణను గురించి, దేవుని వాక్యం ఏం చెబుతుందో కనుగొందాం.

1 తిమోతి 2:4-6 వచనాలను చదవండి.

"ఆయన, మనుష్యులందరు రక్షణ పొంది సత్యమును గూర్చిన అనుభవజ్ఞానముగలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నాడు. దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరికొరకు విమోచన క్రయధనముగా తన్నుతానే సమర్పించుకొనెను."

ఈ లేఖన భాగం ప్రకారం, సౌవార్తీకరణ చాలా ప్రాముఖ్యం ఎందుకంటే, దేవుడు, మనుష్యులందరు రక్షణ పొందాలని కోరుకుంటున్నాడు.

## చిన్న బృంద కార్యచరణ - 4 బృందాలు

సహాయకునికి సూచనలు : క్రింద ఇవ్వబడిన లేఖన భాగాలను ప్రతి బృందానికి ఒక్కొక్క లేఖనభాగం ఇచ్చి దానిని చదివి, క్రింద ఇవ్వబడిన ప్రశ్నలను చర్చించమని చెప్పండి. 5 నిముషాల తరువాత, బృందాలు, క్రింద ఇవ్వబడిన క్రమంలో వారికి

ఇవ్వబడిన లేఖనభాగాలను మరియు వారి సమాధానాలను చెప్పాలి. ప్రతి వచనం తరువాత, కొన్ని స్పందనలు క్రింద ఇవ్వబడ్డాయి.

సౌవార్తీకరణ ఎందుకు ప్రాముఖ్యమని ఈ వచనాలు మనకు చూపిస్తున్నాయి?

- **అపొ.కార్యములు 13:47**

  "ఏలయనగా నీవు భూదిగంతముల వరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నాను అని ప్రభువు మాకాజ్ఞాపించెననిరి"

  *(అందరికి సువార్త పంచుకోవాలని మనకు ఆజ్ఞాపించబడింది)*

- **మార్కు 16:15**

  "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి"

  *(మనం లోకములోనికి వెళ్ళమని చెప్పబడ్డాము)*

  – కీర్తన 105:1

  "యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి ఆయన నామమును ప్రకటన చేయుడి. జనములలో ఆయన కార్యములు తెలియజేయుడి"

  *(మనం ఆయన నామమును ప్రకటించుటకు ఉన్నాము)*

- 1 యోహాను 4:11-15

  "ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మనమొకనినొకడు ప్రేమింపబద్ధులమైయున్నాము. ఏ మానవుడు ను దేవుని ఎప్పుడును చూచియుండలేదు; మనమొకనినొకడు ప్రేమించిన యెడల దేవుడు మనయందు నిలిచి ఉండును; ఆయన ప్రేమ మనయందు సంపూర్ణమగును. దీనివలన మనము ఆయన యందు నిలిచి ఉన్నామనియు, ఆయన మనయందు ఉన్నాడనియు తెలిసికొనుచున్నాము; ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసియున్నాడు. మరియు తండ్రి కుమారుని లోకరక్షకుడుగా ఉండుటకు పంపియుండుట మేము చూచి సాక్ష్యమిచ్చుచున్నాము. యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు."

  *( దేవుని ప్రేమ, యేసు దేవుని కుమారుడని సాక్ష్యమివ్వడానికి సహాయపడుతుంది.)*

ఈ లేఖనాలలో, యేసుక్రీస్తు యొక్క రక్షణ సువార్తను చెప్పాలని / సాక్ష్యమివ్వాలని ఎంతో స్పష్టంగా మనకు ఆజ్ఞాపించబడింది.!

## పెద్ద బృంద కార్యచరణ

ఈ క్రింది వచనాలను చదవండి:

1. **యోహాను 3:16 –** దేవునితో మనం సంభంధం కలిగి ఉండడానికి మార్గాన్ని సుగమనం చేయడానకి క్రీస్తు చనిపోయాడని ఇక్కడ చూస్తాం.

   - యేసుని వెంబడించని వారికి ఏం అవుతుంది? (యేసుని వెంబడించకపోవడం వల్ల వచ్చే పర్యవసానాల గురించి,ముఖ్యంగా మనకు తెలిసిన మరియు మనం ప్రేమించే వారి గురించి, విధ్యార్థులు ఆలోచించుటకు వారికి కొంత సమయాన్ని ఇవ్వండి.
   - మన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు లేదా ఇరుగుపొరుగు వారికి ఇలా జరగాలని మనం కోరుకుంటామా?

2. **రోమా 10:13-15–** సువార్తను ప్రకటించడం వల్ల కలిగే సుందరమైన ఘనతను గూర్చి ఇక్కడ వ్రాయబడింది.

- వారు వినని వ్యక్తిని వారు ఎలా నమ్ముతారు?

మనం వారికి చెప్పకుండా, వారు నమ్మరు మరియు దేవునితో నిత్యత్వపు ఎడబాటు నుండి రక్షింపబడలేరు. దేవుని సువార్తను భోధించడం ఘనత మరియు ఆశీర్వాదం.

## వ్యక్తిగత ప్రతిస్పందన:

- యేసుక్రీస్తు యొక్క రక్షణ సువార్త యొద్దకు మీరు ఆహ్వానించబడ్డారన్న వాస్తవాన్ని గూర్చి ఆలోచించండి ఎందుకంటే సువార్తను మీకు పంచుకొనమని దేవుడు ఇచ్చిన ఆజ్ఞకు ఎవరో విధేయత చూపారు. *(ఆగండి)*
- దీనిని గూర్చి ఆలోచించండి: ఇదేవిధంగా మీరు కూడా వెళ్ళి ఇతరులకు సువార్త చెప్పే ఘనతను మరియు భాధ్యతను కలిగి ఉన్నారు. *(ఆగండి)*

## ఎవరు సౌవార్తీకరణ చేయాలి?

దేవుని యొక్క రక్షణ సందేశాన్ని ఇతరులతో పంచుకోనుటకు గాను మీ మాటలను ఉపయోగించుకొనుటకు పిలువబడ్డారని మీరు నమ్ముతున్నారా? *(చర్చించుకొనుటకు కొంత సమయాన్ని ఇవ్వండి)*

ఇప్పటి వరకూ మనం పరిశీలించిన లేఖనభాగాలను గూర్చి మరలా ఒకసారి ఆలోచించండి. అవి ఎవరి కొరకు వ్రాయబడ్డాయి? అవి కేవలం ప్రసంగాకుల కొరకు, బోధకుల కొరకు మరియు సువార్తికుల కొరకు మాత్రమే వ్రాయబడ్డాయా? కాదు! అవి విశ్వాసులందరి కొరకు వ్రాయబడ్డాయి! అవి మన కొరకు వ్రాయబడ్డాయి. మనం యేసుని మన స్వంత రక్షకునిగా అంగాకరించి ఆయన యందు నమ్మకముంచినట్లయితే, మనం మన మాటల ద్వారా మరియు మన క్రియల ద్వారా, యేసుక్రీస్తు యొక్క రక్షణ సువార్తను ప్రకటించుటకు పిలువబడ్డాము! కాబట్టి, మనం నమ్మినట్లయితే, మనం సువార్తికులుగా పిలువబడ్డాము!

## ప్రార్ధన:

***సహాయకునికి సూచనలు:*** *ముందుకు వెళ్ళడానికి ముందు కొంత సమయం తీసుకుని ప్రార్ధించండి, అప్పుడు దేవుని వాక్యం సత్యమని మనం నమ్మునట్లు పరిశుద్ధాత్ముడు మన హృదయములను మారుస్తాడు: మనలో ప్రతి ఒక్కరం యేసు యొక్క సువార్తను మన మాటల ద్వారా ప్రకటించుటకు పిలువబడ్డాము.*

## ముగింపు

సౌవార్తీకరణ అంటే ఏమిటో జ్ఞాపకం చేసుకుందాము:

**సౌవార్తీకరణ అంటే యేసుక్రీస్తుని గూర్చిన శుభవార్తను మన మాటల ద్వారా మరియు మన క్రియల ద్వారా ప్రజలతో పంచుకోవడం.**

సౌవార్తీకరణ కార్యం సువార్తను నమ్మని వారికి, నమ్మిన వారు చెప్పవలసినది!

మనం చేయగలిగిన అత్యుత్తమ ప్రేమ కార్యం ఏమిటంటే, లోకమును దానిలోని సమస్తమును సృజించిన దేవుడు వారిని ప్రేమిస్తున్నాడని, యేసు చనిపోయి తిరిగి లేవడం ద్వారా ఆయనను చేరే అవకాశం కల్పిస్తున్నాడని ఇతరులకు చెప్పడం!

ఇప్పుడు విశ్వాసులందరు సౌవార్తీకరణ పని కొరకు పిలువబడ్డారని మనం అర్ధం చేసుకున్నాము, కనుక ఇప్పుడు మనం పాఠ్యాంశం ప్రారంభంలో చేసిన అభ్యాసానిన గూర్చి ఆలోచన చేద్దాం. *(తరగతిలో ఎంతమంది తాము క్రైస్తవులమని నిలబడ్డారో, ఎంతమంది తాము సువార్తికులమని నిలబడ్డారో ఒక్కసారి జ్ఞాపకం చేసుకొనండి)*

ఇప్పుడు మరొకసారి ఆ అభ్యాసాన్ని చెద్దాం:

- మీరు యేసు నందు విశ్వాసముంచిన వారైతే దయచేసి లేచి నిలబడండి? *(అందరు కాకపోతే, ఎక్కువ మంది నిలబడతారు)*
- మీరు సువార్తికులైతే(లేదా సువార్తికులుగా ఉండాలనుకున్నట్లయితే) దయచేసి నిలబడే ఉండండి. *(అందరు నిలబడే ఉండాలి!!!)*

*( ప్రార్ధన చేయుట కొరకు నిలబడివుండండి)*

క్రీస్తు యొక్క అంతిమ ప్రేమ కార్యాన్ని గూర్చి ఎవరో ఒకరు మనకు చెప్పినందుకు దేవునికి కృతజ్ఞతాపూర్వక ప్రార్ధన చెద్ధాం మరియు ఇతరులకు దేవుని సువార్తను చెప్పడంలో నమ్మకంగా ఉండాలని ప్రార్ధన చెద్ధాము.

## పాఠ్యాంశం 2 : మీరు సువార్తికులు

ముఖ్య ఆలోచనలు

- మన మాటలు మరియు మన క్రియల ద్వారా సౌవార్తిక పనిచేయుటకు మనమందరం పిలువబడ్డాము
- సువార్తికుడు ఎల్లప్పుడు “సిద్ధంగా ఉండాలి”.
- మన వ్యక్తిగత సాక్ష్యం, సువార్తకు ఒక బలమైన సాధనం.
- మన వ్యక్తిగత రక్షణ కథను చెప్పడం, మనల్ని రక్షించుటకు దేవుని యొక్క కృపను జ్ఞాపకం చేస్తుంది మరియు ఇతరులకు యేసుని గూర్చి చెప్పుటకు మనలను సిద్ధపరుస్తుంది.

అవసరమైన మెటీరీయల్స్:

- విధ్యార్ధి మార్గదర్శి (బోధకుని మార్గదర్శకం చివరలో కనుగొనగలము) – నా సాక్ష్యమును రాయుట – ఒక్కొక్కరికి ఒక్కొక్కటి చొప్పున ఇవ్వాలి.
- దృశ్యమాలిక – పరిచయ నాటిక
- మీరు క్రీస్తును గూర్చి ఎలా తెలుసుకున్నారో తెలిపే సాక్ష్యం

## <u>పరిచయం</u>

### పెద్ద బృంద కార్యచరణ – నాటిక

*సహాయకునికి సూచనలు:* ముగ్గురు వాలంటీర్లు మరియు ఒక కప్పు లేదా బాటిల్ అవసరం. ఇద్దరు వ్యక్తులు అనారోగ్యంతో ఉన్నారు మరియు ఒక వ్యక్తి చాలా ఆరోగ్యంగా & బలంగా ఉంటాడు. పాఠ్యంశం ప్రారంభం కాకముందే వాళ్ళను సాధన చేయమని చెప్పడం చాలా సహాయకరంగా ఉంటుంది.

*(అనారోగ్యంతో ఉన్న ఇద్దరు మాట్లాడుకుంటున్నారు)*

**అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి :** *(బాగా నీరసంగా ఉండి, మూలుగుతుండాలి)* అయ్యో! నా శరీరం చాలా బలహీనంగా ఉంది. ఈ సమయంలో నేను ఏమాత్రం బలం కలిగిలేను.

**అనారోగ్యంతో ఉన్న రెండవ వ్యక్తి :** *(మూలుగుతూ, అనారోగ్యంగా ఉన్నాడు)* అవును. నాక్కూడా అలానే ఉంది! ఎప్పుడూ నాకు అనారోగ్యంగానే ఉంటుంది. నేను ఆరోగ్యంగాను & బలంగాను ఉండునట్లు నాకు ఈ ఆనారోగ్యానికి ఏదైనా పరిష్కారం దొరికితే బావుండు అనుకుంటున్నాను.

**అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి :** నేను అలానే అనుకుంటున్నాను కాని నాకు సమయం లేదు. నేను తిరిగి పనిలోనికి వెళ్ళాలి..నేను వెళ్ళగలిగితే.

*(అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి వెళ్ళిపోతాడు / ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఆరోగ్యంగాను, బలంగాను ఉన్నట్లు నటిస్తాడు మరియు డ్రింక్‌ని చేతితో పట్టుకుని వస్తాడు.)*

**అనారోగ్యంతో ఉన్న రెండవ వ్యక్తి :** *(ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి వైపు చూస్తూ)* హలో, ఇంతకు ముందు మీరు ఆనారోగ్యంతో ఉండడం చూశాను, కాని ఇప్పుడు ఆరోగ్యంగాను మరియు బలంగాను ఉన్నారు.

**ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి:** అవును! నా ఆరోగ్యానికి నివారణ కనుగొన్నాను! ఆ నివారణ ఇదిగో ఈ ప్రత్యేకమైన డ్రింక్‌లో ఉంది. మీరు దీనిని తాగినట్లయితే, మీరు ఆరోగ్యంగాను మరియు బలంగాను ఉంటారు. మీరు కూడా దీనిని తాగాలి అనుకుంటున్నారా?

**అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి :** దయచేసి ఇవ్వండి!

*( ఆనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి ఆ డ్రింక్ తాగి, ఆరోగ్యంగాను మరియు బలవంతంగాను మారతాడు. ఆరోగ్యవంతుడైన వ్యక్తికి వందనాలు చెబుతాడు. ఆరోగ్యవంతుడైన వ్యక్తి వేదిక మీద నుండి నిష్క్రమిస్తాడు. ఇప్పుడు ఆరోగ్యంగాను మరియు బలంగాను ఉన్న అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి దగ్గరకు అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి తిరిగి వస్తాడు.)*

**అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి :** అద్భుతం. నీవు చాలా మారిపోయావు! నువు చాలా ఆరోగ్యంగాను మరియు బలంగాను కనబడుతున్నావు.

**అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి:** (డ్రింక్‌ని పట్టుకుని) అవును..! నేను మారాను! ఆరోగ్యంగాను మరియు బలంగాను ఉండడం ఎంత అద్భుతమైన భావన.

**అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి :** నేను కూడా ఒకదినాన ఆరోగ్యంగాను, బలంగాను ఉండగలనని ఆశిస్తున్నాను.

**అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి :** నువ్వు కూడా త్వరలోనే ఆరోగ్యంగాను, బలవంతునిగాను మారాలని నేను ప్రార్థిస్తాను.మంచిది. నేను ఇంక వెళ్ళాలి. ఇప్పుడు నాకు చాలా శక్తి ఉంది, నేను నా పొలాన్ని సిద్ధపరచుకొనవలసిన అవసరత ఉంది. వందనాలు.!

*(అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తి మరింత శక్తి కలిగి తన క్రొత్త డ్రింక్ త్రాగాడు. అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి ఇంకా అనారోగ్యంతో ఉండి, మూలుగుతూ వెళ్ళాడు)*

- ఈ నాటికలో మీరు ఏం గమనించారు?
- అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తిని కలిసిన ఆరోగ్యవంతుడైన వ్యక్తికి, అనారోగ్యంతో ఉన్న 2వ వ్యక్తికి మధ్య ఉన్న వ్యత్యాసం ఏమిటి? *(ఆరోగ్యవంతునిగా మారిన వ్యక్తి)* మరియు అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తితో వారి ముఖాముఖి అనుభవం? *(ఆరోగ్యవంతుడైన వ్యక్తి పంచుకోవడానికి మరియు చెప్పడానికి ప్రాధాన్యతనిచ్చాడు. అనారోగ్యంతో ఉన్న రెండవ వ్యక్తి, ఆ విషయాన్ని చెప్పకపోగా దానిని రహస్యంగా ఉంచాడు.)*
- అనారోగ్యంతో ఉన్న మొదటి వ్యక్తి ఎలా ఆరోగ్యంగాను మరియు బలంగాను అవుతాడు? *( కేవలం ఎవరైనా అతనితో చెప్పి, డ్రింక్‌ని అతనితో పంచుకున్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది)*

## మనమందరం సువార్తికులుగా ఉండుటకు పిలువబడ్డాము:

మన మొదటి పాఠ్యాంశంలో, నీవు యేసు నందు విశ్వాసముంచినట్లయితే, ఇతరులతో "సువార్తను" పంచుకొను గౌరవాన్ని మరియు బాధ్యతను పొందావనే సంగతి బైబిల్ స్పష్టం చేస్తుందని మనం నేర్చుకున్నాము.

బహూశా, మీ రక్షకునిగా యేసునందు విశ్వాసముంచారని మీరు దృవీకరించే అవకాశం ఇప్పటి వరకూ మీకు రాలేదు. మనం ఈ అవకాశాన్ని తీసుకుని, లేచి నిలబడి, మన పేరు చెప్పి, మనం యేసుని నమ్మామని దృవీకరించి, మనం సువార్తికులమని చెప్పి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాం. నేను ఆరంభిస్తాను:

నా పేరు............................ నేను యేసునందు విశ్వాసముంచాను. నేను సువార్తికుడను!

సహాకునికి సూచనలు : విధ్యార్థులందరు ఒకేసారి లేచి నిలబడి, దీనిని ఒకేసారి చేయమని చెప్పండి.
దేవునికి వందనాలు! ప్రోత్సహించబడండి! 1 యోహాను 4:15 లో మనం చదివిన వాగ్ధానాన్ని ఒకసారి జ్ఞాపకం

చేసుకుందాం: "యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో వానిలో దేవుడు నిలిచి ఉన్నాడు, వాడు దేవునియందున్నాడు" దేవుడు మనలో నివసించాలని, ఆయన శుభవార్తకు సాక్ష్యమిచ్చునట్లు మనలను ధైర్యపరచాలని దేవునిని అడుగుతూ ప్రార్థన చెద్దాం.!

## మీరు సిద్ధపడ్డారా?

ఇప్పుడు, మీరు సువార్తికునిగా పిలువబడ్డారని అర్థమైంది కాని ఈ పని ఎలా చేయాలో అని మీరు ఆలోచిస్తుండవచ్చు! బహూశా, ఈ పని కొరకు సిద్ధపడాలని మీరు భావిస్తున్నారేమో. మీరు ఖచ్చితంగా సిద్ధపడాలి! 1 పేతురు 3:15లోని ఈ మాటలను ఒకసారి వినండి:

**"నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై, మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని సాత్వికముతోను, భయముతోను , సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండి, మీ హృదయములయందు క్రీస్తుని ప్రభువుగా ప్రతిష్ఠించుడి."**

- ఈ వచనం మనం ఏమి చేయడానికి మనలను పిలుస్తుంది?*(ఇతరులకు చెప్పడానికి నిరంతరం సిద్ధంగా ఉండండి)*
- మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు వారికి సమాధానం చెప్పడం అంటే ఏమిటి? (ఇతరులకు యేసుని గూర్చి చెప్పడం, ఎందుకంటే ఆయనే మన నిరీక్షణ)

మీలో కొంతమంది చాలా భయపడుతూ ఉండవచ్చు లేదా ఇతరులకు సువార్త ప్రకటించడానికి నేను అర్హుడను కాదు అనుకుంటూ ఉండవచ్చు. మనకు మొదట శిక్షణ అవసరం అని ఈ వచనం ఎన్నడూ చెప్పదు. ఈ వచనం, "మీ కలిగివున్న నిరీక్షణను" ఇతరులతో పంచుకొనుమని" చెబుతుంది. ప్రోత్సహించబడండి! మీకు ఎలాంటి శిక్షణా అవసరం లేదు! మీరు కేవలం యేసు క్రీస్తుని గూర్చిన సువార్తను ఇతరులతో పంచుకోవడమే!ఆ పని చేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి.

మీలో ఉన్న నిరీక్షణకు హేతువివ్వడంలో ఉన్న శక్తివంతమైన మార్గాలలో, మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకోవడం ఒకటి. ఎదో ఒక సమయంలో మీరు సువార్తను అంగీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఎందుకు?మీరెందుకు క్రైస్తవునిగా మారలనుకున్నారో మీకు తెలిసి ఉన్నట్లయితే, మీరు "సమాధానమివ్వడానికి" చాలా ఎక్కువగా సిద్ధపడినట్లే! మీరు కలిగివున్న నిరీక్షణను గూర్చి ఆలోచించడానికి కొంతసమయం కేటాయిద్దాము.

## "సమాధానమివ్వడం" ఎలా?

మీరు క్రైస్తవులుగా ఎలా మారారో ఆ కథను పంచుకోవడం మీరు ఇంతకుముందు చేసి ఉండకపోవచ్చు! ఫరవాలేదు. మీ అనుభవాలను గూర్చి మీరు తెలుసుకొనవలసినదేదో మీరు ఇప్పటికే తెలుసుకున్నారు ఎందుకంటే, ఇది మీ అనుభవం, మీకు అవసరమైన శిక్షణ కూడా అదే! ఈ క్రింద ఇవ్వబడిన అభ్యాసం, "మీ కథను/ సాక్ష్యాన్ని సిద్ధపరచుకొనుటకు" సహాయపడుతుంది.

దీనిని మరింత సులభతరం చేయడానికి, మన సాక్ష్యాన్ని పంచుకోవడంలోని మూడు స్థాయిలను గూర్చి ఆలోచన చెద్దాం.

మనం మన జీవితాన్ని గూర్చి 3 స్థాయిల్లో ఆలోచన చెద్దాం:

1. రక్షకుని యొక్క అవసరతను గ్రహించడం
2. పశ్చాత్తాపపడి, యేసుని రక్షకునిగా స్వీకరించడం
3. యేసునకు నమ్మకంగా జీవించడం.

**మీకు రక్షకుడు అవసరం అని గ్రహించుట**

యేసుని వెంబడించడానికి ముందు నేను ఎలా ఉన్నాను?

మీకున్న భయాలు, తప్పుడు నమ్మకాలు, ఇబ్బందులు/ బంధీగా ఉన్న పాపాలు తెలపండి

నాకు రక్షకుడు అవసరం అని నేను ఎలా తెలుసుకున్నాను?

→

**పశ్చాత్తాపపడి, యేసుని నా రక్షకునిగా అంగీకరించడం**

యేసుని గూర్చి నాకు ఎవరు చెప్పారు? లేదా నేను యేసుని ఎలా కలుసుకున్నాను?

యేసుని వెంబడించుటకు నేను నిర్ణయించుకోవడానికి కారణం ఏమిటి?

యేసుని వెంబడించుటకు నేను విడిచిపెట్టవలసినది ఏమిటి?

→

**యేసుక్రీస్తు శిష్యునిగా కొనసాగడం**

నా జీవితం ఎలా మారింది?

నేను ఆత్మీయంగా ఎదగడానికి నాకు ఎవరు సహాయం చేశారు?

ఇప్పుడు ఆత్మీయంగా నేను ఎలా ఎదుగుతున్నాను.

**సహాయకునికి సూచన:** పైన పేర్కోన్న ఉదాహరణను ఉపయోగించేటప్పుడు, మీ వ్యక్తిగత అనుభవాలను, ఉదాహరణగా పంచుకొనండి. తరగతిలో కుడివైపునకు నడవండి. మొదటి బాక్స్‌లో ఉన్న ప్రశ్నలకు సమాధానమివ్వండి. తరువాత గదిలో మధ్యలోనికి వచ్చి, మధ్యలో బాక్స్‌కి సమాధానం చెప్పండి. మరొక అడుగు వేసి, పూర్తిగా ఎడమ వైపుకు వచ్చి, మూడవ బాక్స్‌లో ఉన్న ప్రశ్నలకు సమాధానం చెప్పండి. ఇక్కడ విషయం ఏమిటంటే, యేసు, ఒక వ్యక్తి యొక్క భూత వర్తమాన జీవితాలను ఎలా మార్చాడో వివరించడం. ఈ సాధన మనం 3వ పాఠ్యాంశంలో అనుసరించే ముఖ్య ఆలోచనలకు పునాది వేస్తుంది.

## వ్యక్తిగత కార్యచరణ (10నిముషాలు)

ఇప్పుడు మీ వంతు! ఈ అంశాలను మీ వ్యక్తిగత జీవితానికి అన్వయించుకుంటూ, ఈ విషయాలను గూర్చి ఆలోచించడానికి కొంత సమయం తీసుకొనండి. తరగతిలో ఉన్న ఈ సమయంలో, కొంత సమయాన్ని, ఇతరులతో మీ కథను చెప్పడానికి సిద్ధపడుటకు గాను, మీకు మీరే వ్యక్తిగతముగా ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి.

***సహాయకునికి సూచనలు:*** *విద్యార్థి మ్యాన్యూవల్‌లో ఉన్న అభ్యాసాన్ని ఉపయోగించి, వారు సాక్ష్యాలను సిద్ధపరచుటకు లేదా చదువురాని వారు ఇద్దరిద్దరుగా చర్చించుకొనుటకు వారికి 10-15 నిముషాల సమయాన్ని ఇవ్వండి. ఒకవేళ బృందం వారి సాక్ష్యాలను పంచుకొనుటకు ఇబ్బంది పడుతున్నట్లయితే, ఈ సమయాన్ని కొద్ది సమయం ఆపి, హృదయాల్లో మార్పు కొరకు ప్రార్ధించండి. దేవుడు మనలోని ప్రతి ఒక్కరిని ఎలా రక్షించాడు జ్ఞాపకం చేసుకోవడం మరియు పంచుకోవడం ఎంతో ఆసక్తిగా ఉంటుందని వారికి గుర్తుచేయండి! దేవునికి వందనాలు!!*

సాధన చేయడం సిద్ధపడడానికి ఎల్లప్పుడు ఒక మంచి విధానం! కాబట్టి, మన మొదటి పాఠ్యాంశాన్ని ముగిస్తుండగా, మనం మనం సాక్ష్యాలను ఇతరులతో పంచుకోవడాన్ని చిన్న బృందాలలో సాధన చేస్తాం.

### చిన్న బృంద కార్యచరణ (15-25 నిముషాలు)

3-4 వ్యక్తులున్న చిన్న బృందాలలోనికి వెళ్ళి, పైన చెప్పిన విధానాన్ని అనుసరించి మీ సాక్ష్యాలను వారితో పంచుకొనండి. ఇది ఒక్కొక్క వ్యక్తికి 5-8 నిమిషాల సమయాన్ని తీసుకుంటుంది. ఇది చాలా సులభంగాను మరియు వ్యక్తిగతముగాను ఉండేలా చూడండి.

***సహాయకునికి సూచనలు:*** *వారి సాక్ష్యం, వారి అనుభవాలన్నీ పూర్తిగా వివరించాల్సిన అవసరం లేదు అని విద్యార్థులకు గుర్తుచేయండి. అవసరమైతే, మరింత సమాచారాన్ని వారు ఇవ్వవచ్చు కాని, వారు చాలా క్లుప్తంగా చెప్పి, ఇతరులు కూడా వారి వ్యక్తిగత సాక్ష్యాన్ని చెప్పడం సాధన చేయడానికి సమయం ఇవ్వాలి.*

### పెద్ద బృంద కార్యచరణ

- వ్యక్తుల యొక్క సాక్ష్యాలను వినప్పుడు మీరు ఎలా భావించారు?
- మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకోవడం మీకు ఎలా అనిపించింది? అది కష్టంగా ఉందా, లేదా సులభంగా చెప్పగలుగుతున్నారా?

యేసు ఇప్పుడు మనకు సమృద్ధి జీవం ఇవ్వడానికి, నిరంతరం నిత్యజీవం ఇవ్వడానికి వచ్చిన దానిని గూర్చిన సత్యాన్ని పంచుకోవడానికి మనం పిలువబడ్డాము. మనం వ్యక్తిగతముగా యేసుని కలిసామో చెప్పడం ఇతరులతో ఈ సత్యాన్ని పంచుకోవడానికి ఒక శక్తివంతమైన మార్గం.

*సహాయకునికి సూచన: ఒకవేళ సమయం ఉన్నట్లయితే, తరగతి సమయం ముగిసే వరకూ, విద్యార్థులు ముందుకు వచ్చి,అందరితో వారి వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకొనమని ఆహ్వానించండి. తరగతిలో మిగతా విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉండే సాక్ష్యాలను చెప్పమని మీరు వారిని అడగవచ్చు. అలాంటప్పుడు, ఆ వ్యక్తి చెప్పడానికి ఇష్టపూర్వకంగా ఉన్నాడేమో అడగండి.*

### ముగింపు

యేసుక్రీస్తు యొక్క సువార్త, వ్యక్తుల యొక్క జీవితాలను ఎలా మారుస్తుందో ఆ సత్యాని అంగీకరించడానికి మీ సాక్ష్యం వారిని ఎంతగానో ప్రోత్సహించవచ్చు. ప్రోత్సహించబడండి. దేవుడు తన మంచి ఉద్దేశ్యం కొరకు మీ వ్యక్తిగత సాక్ష్యం ద్వారా మిమల్ని బలపరచాడు. పౌలు పిలిప్పీయులకు చెప్పిన ఈ మాటలు వినండి (2:12-13)

“కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడును విధేయులైయున్న ప్రకారము, నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే కాక మరి యెక్కువగా నేను మీతో లేని యీ కాలమందును, భయముతోనూ, వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి.ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును, కార్యసిద్ధి కలుగజేసుకొనుటకును, తన దయా సంకల్పము నెరవేరుటకై మీరు కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే”

దేవుడు మీకు రక్షణనిచ్చాడు, మీరు విశ్వాసంలో అభివృద్ధి చెందుట ద్వారా దానిని కొనసాగించాలి మరియు దేవుడు ఆయనే మీయందు తన కార్యమును చేస్తాడు! మీ వ్యక్తిగత సాక్ష్యం ఆయనకు చెందినది. మన జీవితంలోని అన్ని విషయాల వలెనే,

మన సాక్ష్యం కూడా ఆయన దయాసంకల్పాన్ని నేరవేర్చుట ద్వారా దేవుని మహిమ పరచుటకు ఉపయోగించవచ్చు. మనం దీనిని సాధన చెద్దాం, అప్పుడు దేవుడు ఎప్పుడు మనలను వాడుకోవడానికైనా అందుబాటులో ఉంటుంది మరియు మనం కూడా మనలో ఉన్న నిరీక్షణను గూర్చి హేతువడిగిన ప్రతి ఒక్కరికి సమాధానమిచ్చుటకు సిద్ధముగా ఉండగలుగుతాము.

## వ్యక్తిగత ప్రతిస్పందన

మీరు కొంత సమయం తీసుకుని, మీరు ఈ వారం ఎవరితో మీ సాక్ష్యాన్ని పంచుకోవాలని అనుకుంటున్నారో ఆలోచించండి. మీరు మీ కుటుంబంతో మరొక సారి, దీనిని సాధన చేయాలి లేదా మీ పొరుగు వారు లేదా మీ మనస్సులోనికి వచ్చిన మరేవరితోనైనా పంచుకోవాలి. ఎవరైతే మంచిదో కొంత సమయం తీసుకుని ఆలోచించండి.

మీరు ఎలా ప్రారంభించవచ్చో ఆలోచించండి.ఇది ఎంత వీలైతే అంత సులభంగా ఉండాలి: ఈ వారం మేము మా సంఘంలో మా వ్యక్తిగత సాక్ష్యాన్ని ఎలా పంచుకోవాలో నేర్చుకున్నాం, ఇప్పుడు దానిని సాధన చేయాలి. నేను నా సాక్ష్యాన్ని మీతో పంచుకోవచ్చా?

## ఒక భాగస్వామితో..

మీరు ఇద్దరిద్దరుగా కలుసుకొని, మీరు ఎవరితో మీ సాక్ష్యాన్ని పంచుకోబోతున్నారో వారి పేర్లు చెప్పండి. దేవుడు, మీరు మీ సాక్ష్యాన్ని ధైర్యంగా పంచుకొనుటకు సహాయం చేయాలని మరియు మీరు ఎవరితోనైతే చెప్పబోతున్నారో ఆ వ్యక్తి యొక్క హృదయాన్ని దేవుడ సిద్ధపరచాలని ఇద్దరు కలిసి ప్రార్థించండి.

# పాఠ్యాంశం 3: సంపూర్ణ సౌవార్తీకరణ

**ముఖ్య ఆలోచనలు**

- సౌవార్తీకరణ ఒక ప్రక్రియ – అది ఇతరుల జీవితాలలో
    - రక్షకుని యొక్క అవసరతను వారు గ్రహించేలా చేస్తుంది.
    - వారు పశ్చాత్తాపపడి, యేసుని తమ రక్షకునిగాను, ప్రభువుగాను అంగీకరించేలా చేస్తుంది
    - యేసు యొక్క శిష్యులుగా నిలిచి ఉండుటకు కారణం అవుతుంది.
- నాలుగు రకాల నేలలు, క్రీస్తు అనుచరులుగా మారుటకు వ్యక్తులకున్న సిద్ధపాటు సూచిస్తుంది.
- సంపూర్ణ సువార్త,కేవలం మారడం మాత్రమే కాదు కాని, శిష్యులుగా నిరంతరం కొనసాగునట్లు చేస్తుంది.

**అవసరమైన పరికరాలు**

- దృశ్య మాలికలు – నాటిక : సువార్తికుడు ( 5 కాపీలు ముద్రించండి)
- విధ్యార్థుల యొక్క స్పందనలను వ్రాయుటకు చార్టు పేపర్ ("వ్యక్తిత్వ అధ్యయన"భాగాన్ని చూడండి)
- బాలు (లేదా బృంద ఆటకు "ఆప్షన్ –ఎ" ఎన్నుకున్నట్లయితే టాస్ వేయడం కోసం ఏదైనా తీసుకొండి)

## పరిచయం

గత పాఠ్యాంశంలో, మన వ్యక్తిగత సాక్ష్యాలను పంచుకొనుటను మనం సాధన చేసాము.

- మీలో ఎవరికైనా, ఎవరికైనా మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకొనే అవకాశం దొరికిందా?
- మీరు మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకొన్నప్పుడు ఏం జరిగింది?

***సహాయకునికి సూచనలు –*** *వారి సాక్ష్యాన్ని పంచుకొన్నప్పుడు, అంతా మంచిగా జరిగిన వారిని ప్రోత్సహించండి. ఎవరికైతే మంచిగా జరగలేదో, వారికి దేవుడు మన బలహీన ప్రయత్నాలను కూడా ఉపయోగించగలడని వారికి గుర్తు చేయండి. అపొస్తలుడైన పౌలు కూడా, ఆయన బలహీనతలోను మరియు భయంతోను పంచుకున్నాడని తెలిపాడు (1 కొరింధి 2:1,3లో)! మీ సాక్ష్యాలు వినవారి కొరకు (లేదా సాక్ష్యాలు చెప్పబడిన వారి కొరకు ), దేవుడు ఈ సాక్ష్యాలను ఉపయోగించుకుని వారిలో గొప్ప ఫలాన్ని తీసుకురావాలని కొంత పమయం తీసుకుని ప్రార్ధించండి.*

ఈ పాఠ్యభాగంలో, మన క్రియల ద్వారా మరియు మన మాటల ద్వారా యేసును గూర్చి పంచుకోవడం, మనం నిరీక్షించే ఫలితాన్ని అనగా నిజమైన విశ్వాసులు మరియు నమ్మకస్థులైన శిష్యులను ఎలా మరియు ఎందుకు తీసుకురాలేదో చూస్తాం. ఈ రోజు మనకు సౌవార్తీకరణ గూర్చి మరింత ఎక్కువగా నేర్చుకొనుటలో సహాయపడుటకు అనుభవజ్ఞుడైన ఒక సువార్తికుడిని మన మధ్యకు ఆహ్వానించాను.

**పెద్ద బృంద కార్యచరణ – నాటిక : సువార్తికుడు**

*సహాయకునికి సూచనలు – ఈ నాటికకు మీకు 5 వాలంటీర్లు కావాలి. తరగతి ప్రారంభం కాకమునుపే, ప్రతి వాలంటీర్ కి నాటిక స్క్రిప్టు కాపీని ఇవ్వండి, దాని వల్ల వారు ముందుగానే చదువుకొని, సాధన చేసే అవకాశం వారికి ఉంటుంది.* ప్రతి వ్యక్తి నాటికలో మంచిగాను, సలభంగాను నటించగలుగునట్లు, ప్రతి వ్యక్తి గదిలో సరైన స్థలంలో ఉండునట్లు జాగ్రత్త పడండి. సువార్తికుడైన జేమ్స్ మరియు రైతు పేతురు, తరువాత ఈ మాడ్యూలులో చాలాసార్లు కలిసి నటిస్తారు.

**సువార్తికుడు జేమ్స్ :** నమస్తే, నా పేరు సువార్తికుడు జేమ్స్ (లేదా పాల్గోన్న వ్యక్తి పేరు), నేను వెళ్ళి చెప్పండి అనే సంఘం నుండి వచ్చాను. దేవునికి పరిచర్య చేయడాన్ని మరియు ఇతరులకు యేసుని గూర్చి చెప్పడాన్ని నేనెంతో ఇష్టపడతాను. మా సంఘంలో ఉన్న ఉత్తమ సువార్తికులలో ఖచ్చితంగా నేను ఒకడినే మరియు చాలా గొప్ప ఉదాహరణలు నేను మీకు చెప్పగలను.!

వాస్తవానికి, కొన్ని వారాల క్రితం, నేను ఒక సువార్త సేవలో ఉన్నప్పుడు, మా ఇంటి పక్కన వ్యక్తి మైఖేల్ అటువైపుగా వెళ్తూ , నేను బోధించడం విన్నాడు.ఎంత మంచి విజయం. మైఖేల్ చాలా ఉత్సాహంతో ఉన్నాడు, అతను ముందుకు వచ్చి, ఆతని జీవితంలో క్రీస్తు యొక్క అవసరతను గుర్తించాడు. ఆ తరువాతి రోజు ఆయన చర్చికి కూడా వచ్చి, తెలుసుకోవలనే ఆసక్తి వలన తను కనీసం నిద్రపోలేక పోయానని చెప్పాడు. ఓ..అతను ఇప్పుడు కూడా వచ్చాడు. (మైఖేల్ నిలబడతాడు/ వస్తాడు)

హలో మైఖేల్! నువ్వు క్రైస్తవుడవైనందుకు నేనెంతో సంతోషిస్తున్నాను.నువ్వు నాతో కూడా ఆదివారం ఆరాధనకు వస్తే బావుంటుందని రాగలవా?

**పక్కింటి మైఖేల్ :** హయ్, జేమ్స్. నిన్ను చూడడం చాలా ఆనందంగా ఉంది. నేను నీతో కూడా చర్చికి రాగలనని నేను అనుకోవడం లేదు.

**సువార్తికుడు జేమ్స్:** ఎందుకు రాలేవు?

**పక్కింటి మైఖేల్ :** నా కుంటుంబానికి నేను క్రైస్తవునిగా మారాలనుకుంటున్నానని తెలిసినప్పుడు, వారు చాలా కోపపడ్డారు, ముఖ్యంగా మా అమ్మ. ఆమె చాలా బాధపడింది. ఆమె నాతో, "ఒకవేళ నేను నా కుటుంబ మతంతోనూ, సాంప్రదాయాలతోనూ కొనసాగకపోతే, నేను నా కుటుంబంలోని ప్రతి ఒక్కరికి దురదుష్టాన్ని తీసుకోస్తానని, తద్వారా అందరు ఇబ్బంది పడాలని చెప్పింది. మా పొరుగువారు నాకు నా కుటుంబం పట్ల గౌరవం లేదని భావిస్తారు మరియు మా సమాజం అంతటిలో మా కుటుంబం అవమానానికి గురవుతుంది.నన్ను క్షమించు జేమ్స్.నా కుటుంబం చెప్పేదే సరైనది. నేను నా కుటుంబాన్ని అవమానపరచలేను, వారిని ఇబ్బందులకు గురి చేయలేను. నేను వెళ్ళాలి.(మైఖేల్ వెళ్ళిపోతాడు)

**సువార్తికుడు జేమ్స్:** నేను దీనిని నమ్మలేక పోతున్నాను. నేను చాలా ఉత్సాహపడ్డాను, కాని కొన్ని రోజులలోనే అతను తన మనస్సు మార్చుకున్నాడు.ఇది చాలా నిరుత్సాహపడే విషయం. కొన్ని రోజుల క్రితం మారుమనస్సు పొందిన మా సహోదరి మరియా బాప్తీస్మం తీసుకుంది మరియు ఇప్పటికి క్రైస్తవురాలుగా కొనసాగుతుంది. కాని ఇప్పుడు, నేను దీనిని గూర్చి ఆలోచిస్తూ ఉంటే, ఈ మధ్య కాలంలో ఆమె చర్చిలో ఉండడం నేను చూడలేదు. నేను వెళ్ళి, ఎమైనా జరగకూడనిది జరిగిందేమో చూడాలి. *(అతను గదిలో మరొ వైపుకి వెళ్ళి, అక్కడ మరియాను పలుకరిస్తాడు)*

హలో మరియా! ఈ మధ్య నిన్ను నేను చర్చిలో చూడలేదు. ఏమైనా జరిగిందా?

**సహోదరి మరియా:** హలో జేమ్స్, ఇప్పుడు నా జీవితం చాలా కఠినంగాను మరియు విరామం లేకుండాను మారింది – నీకు తెలుసు కదా కొన్నిసార్లు అది ఎలా ఉంటుందో. నా కుమారునికి ఆరోగ్యం బాలేదు, మందులు అవసరం మరియు నా భర్త కొత్త మోటార్ సైకిల్ కొన్నాడు, కాబట్టి, అప్పు కట్టడానికి మాకు ఎక్కువ ధనం అవసరం. ఆదివారం కూడా నేను షాపులో పనిచేస్తే మరి ఎక్కువగా ధనం సంపాధించవచ్చు అని ఆలోచించాను, అలానే చేస్తున్నాం.!! ఇప్పుడు మరింత ఎక్కువగా ఆదాయం సమకూర్చుకోవడానికి మా షాపు మరింత పెద్దదిగా చేస్తున్నాం! అది చాలా ఆసక్తికరంగాను, ఉత్సాహంగాను ఉంది కదా? ఇప్పుడు మేమెంత ధనం సంపాదిస్తున్నామో ఆలోచిస్తుంటే నాకు చాలా కుతుహలంగా

ఉంది. మేము ఏమి కొనగలమో ఒకసారి ఆలోచించు! మేము ఒక మోటార్ సైకిల్ కొనగలము మరియు ఒక పెద్ద ఇల్లు కట్టుకోగలము, ఇంకా చాలా కొనగలము. వాస్తవానికి, నువ్వు చర్చి గురించి ప్రస్తావించినందుకు నేను సంతోషిస్తున్నాను! మేము తాజా చికెన్ మరియు గుడ్లు అమ్ముతున్నామని చర్చిలో ఉన్నవారికి చెబితే, అది చాలా పెద్ద వ్యాపార ప్రకటన అవుతుంది. ఆదివారం ఆరాధన తరువాత వారు వచ్చి మా షాపులో అవి కొనుక్కోవచ్చు!వీలైతే చర్చి గేటు బయల ఒక చిన్న దుకాణం ఏర్పాటు చేస్తాము.

**సువార్తికుడు జేమ్స్:** మరియా, మీరు వేరొక ఆదాయ వనరులను కనుగొన్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను! దేవునికి వందనాలు. కాని, నువ్వు ఎల్లప్పుడు ధనం సంపాదించుట కొరకే పని చేస్తూ ఉంటే, మనం మరలా కలిసి ఆరాధించడానికి మరియు బైబిల్ స్టడీ గురించి ఎప్పుడు ఆలోచిస్తావు?

**సహోదరి మరియా:** మంచిది, వ్యాపారాభివృద్ధి కొరకు మేము  కలిగిఉన్న ప్రణాళికలను బట్టి, కొంతకాలం మేము చాలా బిజీగా ఉంటాము. చర్చికి వెళ్ళడం మంచిదే కాని ఇప్పుడు ధనం వల్ల మాత్రమే నేను సంతోషించగలనని చూస్తున్నాను. మంచిది, నేను తిరిగి షాపుకి వెళ్ళాలి! నా తరపున మీ భార్యకు వందనాలు చెప్పండి. గుడ్ బై *(ఆమె అక్కడి నుండి త్వరగా వెళ్ళిపోతుంది)*

**సువార్తికుడు జేమ్స్:** వావ్!! ఎంత అవమానం. మొదట్లో ఆమె చాలా నమ్మకంగా ఉంది, ఎల్లప్పుడు ప్రతి ఆరాధనలో ఉండేది; ఆమె బాప్తీస్మ తరగతికి కూడా హాజరైంది మరియు బాప్తీస్మం తీసుకుంది. ఇప్పుడు ఆమెకు, దేవుని గురించి ఆలోచించే సమయం కూడా లేదు మరియు ఆమె ధ్యాసంతా ధనం మీదనే ఉంది!
నాకు ఈరోజు మంచిగా లేదు. నేను అనుకున్నంత మంచి సువార్తికుడిని కాదనిపిస్తుంది! నా అత్తగారికి సువార్త చెప్పి తనను క్రైస్తవురాలిగా మార్చుటకు ఈ రోజు మంచి రోజు కాదని నాకనిపిస్తుంది.

**అత్తగారు:** (*గది వెనుక నుండి లేదా కిటికి బయటి నుండి పెద్ద స్వరంతో)* నేను దానిని విన్నాను, జేమ్స్!! నువ్వు మరలా నా గురించే మాట్లాడుతున్నావా? నన్ను క్రైస్తవురాలుగా మార్చాలనే ఆలోచన నీకు ఎలా కలుగుతుంది? నువ్వు సువార్త చెప్పి మార్చిన వారిని కనీసం విశ్వాసంలో కొనసాగించలేకపోతున్నావు!! (ఆమె నవ్వుతుంది)

**సువార్తికుడు జేమ్స్: (**మూలుగుతూ) అత్తగారు మీరు ఇక్కడనే ఉన్నారా. బహూశా, సువార్త అంటే నేను అనుకున్నంత సులభం కాదేమో...

**అత్తగారు:** నేను నీకు చెప్పినట్లుగా జేమ్స్, నేను నా కూతురిని నీకిచ్చి వివాహం చేసి, తను క్రైస్తవురాలిగా మారడానికి అనుమతించాను, కాని నన్ను ఒప్పించే ప్రయత్నం మాత్రం చేయకు! మీరు ఇద్దరు క్రైస్తవులుగా ఉండాలనుకుంటే, మీకది మంచిది. నేను అన్ని మతాలను సమానంగా చూస్తానని, మంచి పనులు చేయమని అందరికి చెబుతానని నీకు తెలుసు. కాబట్టి , నన్ను ఒప్పింపజేయాలని ప్రయత్నిస్తూ, నీ సమయాన్ని వృధా చేసుకోవడం మానివెయ్యి.నేను చెప్పినట్లుగా నువ్వు రైతుగా మారాలి. దానితొ నీకు మరింతగా విజయం వస్తుంది. *("ఇతను ఖచ్చితంగా రైతు అవ్వాలి" అని చెబుతు ఆమె వెళ్ళిపోతుంది.)*

**సువార్తికుడు జేమ్స్:** (చాలా దిగులుగా కూర్చుంటాడు). బహూశా ఆమె చెప్పిందే సరైనదేమో. నేను దీనిని సరిగా చేయలేక పోతున్నాను, దీనిలో నాకు మంచి విజయం లభించడం లేదు. *(పైకి చూస్తూ)* దేవా, ప్రజలు రక్షించబడాలని మరియు వారి జీవితాలు నీకు సమర్పించాలని నేను కోరుకుంటున్నానని నీకు తెలుసు. నా ప్రయాసలో విజయం సాధించడానికి నేను ఏమి

చేయాలో నాకు చూపించు!!

**రైతు పేతురు:** *(జేమ్స్‌ని చూసి, వేగంగా నడుస్తూ)* హలో జేమ్స్! ఏది నిన్ను ఇంతలా ఇబ్బందికి గురి చేస్తుంది?

**సువార్తికుడు పేతురు:** పేతురు, నా మంచి స్నేహితుడా! నేను అంత మంచి సువార్తికుడను కాదని నాకు అనిపిస్తుంది. మా ఇంటి ప్రక్కనున్న వ్యక్తి, తన కుటుంబ సభ్యుల ఒత్తిడి కారణంగా, క్రైస్తవునిగా మారకూడదని నిర్ణయించుకున్నాడు. మా చెల్లి, ధనాన్ని సంపాదించడంలో అమితంగా ఆసక్తి కలిగినందువల్ల, చర్చికి కూడా రావట్లేదు, మరియు మా అత్తగారు, నేను యేసుని గూర్చి మాట్లాడినప్పుడల్లా వేళాకోళాం చేస్తుంది మరియు నన్ను రైతుగా మారమంటుంది. బహూశా ఆమె చెప్పిందే సరైనది కావచ్చు.– వీటన్నింటి తరువాత నేను విజయవంతమైన సువార్తికుడను కాదనిపిస్తుంది.

**రైతైన పేతురు** : అది వాస్తవం కాదు జేమ్స్. నీకు గుర్తుందా, నీవు సువార్తికునివి కాక మునుపు, నేను క్రైస్తవునిగా మారడానికి నీవే సహాయం చేశావు. అది విజయం అని నేను నీకు చెప్పాలనుకుంటున్నాను.!!

**సువార్తికుడైన జేమ్స్ :** లేదు, ఖచ్చితంగా నేను జ్ఞాపకం చేసుకోలేకపోతున్నాను. ఇది చాలా కాలం క్రితం జరిగింది. ఏమైందో ఒకసారి జ్ఞాపకం చేయ్యి.

**రైతైన పేతురు:** మంచిది, ఇది వాస్తవానికి మీ తమ్మునితో ప్రారంభం అయ్యింది. ఆతను మొదట క్రైస్తవుడయ్యాడు, అతనిలో జరిగిన మార్పులు, యేసుని వెంబడించడం ఎంత అద్భుతంగా ఉంటుందో అతను మీకు చూపించాడు. అతను నీకు యేసుని గూర్చి తెలిపాడు, దాని తరువాత కొద్దికాలానికే నీవు క్రైస్తవుడవైనావు. నేను నీతో నేనెప్పటికి క్రైస్తవుడను కాను అని చెప్పాను. *(నవ్వుతూ)* కాని నీ జీవితం ఎంతగా మారిందో నేను చూశాను మరియు నిన్ను గమనించాను. నువ్వు నా పొలంలో సహాయం కూడా చేయడం మొదలు పెట్టావు. ఆ సంవత్సరాన్ని నీవు జ్ఞాపకం చేసుకోగలవా? మనం భయంకరమైన కలుపు మరియు చీడపురుగులను పొలాల్లో కలిగిఉన్నాము. నాతో పాటు కలుపు తీయడానికి నువ్వు రోజు వచ్చేవాడివి. మనం మొక్కజొన్న మొక్కల నుండి చీడపురుగులను తీస్తున్నప్పుడు, యేసు నీ హృదయాన్ని ఎలా మార్చాడో నాతో పంచుకున్నావు.

ఆ తరువాతి సంవత్సరం, నా భార్య అనారోగ్యంతో ఉన్నప్పుడు, నీ భార్య ఆమెతో కూడా హస్పిటల్‌కి వెళ్ళింది మరియు మీ సంఘం నుండి కొంతమంది స్నేహితులు మా కొరకు ఆహారం కూడా సిద్ధపరిచారు. మీరు మరియు మీ సంఘంలోని వారు మా పట్ల చూపిన ప్రేమ, కరుణా, నా కుటుంబంలోని ఎవరూ చూపించలేదు. యేసు నిన్ను ఎంతలా మార్చాడో మేము చూడగలిగాము మరియు మీరుకలిగిఉన్నది మేము కలిగి ఉండాలనుకున్నాము. నా భార్య మంచిగా ఉన్నప్పుడు, మీరు మమ్మల్ని భోజనానికి పిలిచారు మరియు యేసుని గూర్చి బైబిల్ ఏం చెబుతుందో మరియు మనం మన పాపాల నుండి ఎలా రక్షించబడగలమో మీరు మాకు వివరించారు. మీరు మా పట్ల చూపిన ప్రేమను బట్టి, యేసు మమ్మల్ని ఒకరినొకరిని ప్రేమించుకొనుటకు పిలిచాడని అర్థం చేసుకున్నాము!

మేము కోరుకున్నది ఇదే అని మేము తెలుసుకున్నాము మరియు క్రైస్తవులుగా మారడానికి మేము తీర్మానించుకున్నాము! యేసు మా జీవితాలపై కూడా ప్రభువుగా ఉండాలని కోరుకుంటున్నాం. వెంటనే, మీరు మమ్మల్ని బైబిల్ స్టడీ గ్రూపుకి ఆహ్వానించారు , అక్కడ మేము చాలా విషయాలు నేర్చుకున్నాం మరియు ఇతరులతో ప్రేమించబడ్డాము. నీవు నీ జీవితాన్ని నాతో పంచుకొనుట కారణంగా, మరియు మరింతగా నేర్చుకొనుటకు మమ్మల్ని పిలిచిన కారణంగా నేను కోపపడడం మానేశాను, నా వివాహజీవితం ఎంతగానో ప్రభావితం చెందింది, అంతేకాదు మరియు నా భార్య, అపవిత్రాత్మల వలన

వ్యాధులు వస్తాయన్న భయం నుండి విడుదల పొందింది మరియు అన్నింటి కంటే ఉత్తమంగా, నేను నా కుటుంబం మొత్తానికి యేసును గూర్చి చెప్పగలిగాను. ఇప్పుడు మేమందరం క్రైస్తవులము.ఒకవేళ నువ్వు యేసుని గూర్చి చెప్పకపోయి ఉంటే ఎలా ఉండేది పరిస్థితి ఒకసారి ఊహించు.

**సువార్తికుడు జేమ్స్** : (నవ్వుతూ) నేను యేసుని గూర్చి చెప్పిన మొట్టమొదటి వ్యక్తివి నీవు! నేను నిజంగా సువార్తికుడను అయ్యిన తరువాత జరిగిందని నేను ఊహిస్తున్నాను.అది ఎంతో అద్భుతమైన అనుభవం! కాని ఇప్పుడు నా ప్రయాస అంతగా పనిచేయడం లేదు. నేను ఎదో తప్పు చేస్తున్నాను, కాని అదెంటి?

**రైతైన పేతురు:** (నవ్వుతూ) మంచిది, నేను ఇప్పుడు నీకు భోధించాల్సిన సమయం వచ్చింది! మీ అత్తగారు క్రైస్తవురాలిగా మారడానికి ఆసక్తి కలిగిలేదు, కాని ఆమె ఒక విషయంలో సరిగా ఉంది: నువ్వు వ్యవసాయం గురించి ఆలోచిస్తే మంచిది!

**సువార్తికుడు జేమ్స్:** నీ ఉద్దేశ్యం, నేను కూడా రైతుని అవ్వాలి అని ఆలోచిస్తున్నావా?

**రైతైన పేతురు :** (నవ్వుతూ), ఖచ్చితంగా కాదు,. నా ఉద్దేశ్యం ఎంటంటే, సువార్తికరణ చాలా వరకూ వ్యవసాయం లాగానే ఉంటుందని బైబిల్ చెబుతుది.సమస్య ఎంటంటే మీ పొలాలు ఇంకా సిద్ధం కాలేదు...*(పేతురు మరియు జేమ్స్ నడుచుకుంటూ వెళ్ళిపోతారు)*

## విత్తువాని ఉపమానం (మత్తయి 13:3-9, 18-23)

పేతురు చెప్పింది వాస్తవం!యేసు కూడా విత్తనాలు విత్తడానికి వెళ్ళిన రైతుని గూర్చిన ఉపమానాన్ని చెప్పాడు. మనమందరం కలిసి చదువుతాం.

మత్తయి 13:3-9, 18-23.

### చిన్న బృంద కార్యచరణ (10-15 నిముషాలు)

3-4 వ్యక్తులున్న బృందాలు, మత్తయి 13:3-9, 18-23 మరలా చదివి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి.:

- విత్తనం దేనిని సూచిస్తుంది? *(సువార్త)*
- విత్తువారు ఎవరు? *(విశ్వాసులు మరియు పరిశుద్ధాత్ముడు, లేదా నాటిక నుండి సువార్తికుడు జేమ్స్)*
- నేల దేనిని సూచిస్తుంది? *(మన హృదయాలను/ మనస్సులను)*
- నాలుగు రకాల నేలలు ఏమిటి? *(త్రోవ, రాతి నేల, ముళ్ళ నేల, సిద్ధపరిచిన నేల)*
- ప్రతి నేలలో పడిన విత్తనానికి ఏమైంది? *(సువార్త తిరస్కరించబడింది; సత్యం వేళ్ళూనుకోలేదు, శుభవార్త అణచి వేయబడింది, యేసు క్రీస్తుని గూర్చిన సువార్త వేళ్ళూనుకుని, ఎదిగి అద్భుతంగా ఫలించింది)*
- ఏ నేల ఫలభరితంగా ఉంది? *(మంచి నేల)*
- ఏ నేల ఫలిభరితంగా ఉంటుందో మీకు ఎలా తెలుస్తుంది?(లూకా 3:8-9, యోహాను 15:5,8 కూడా చూడండి) *(ఇది సమృద్ధి ఫలాన్ని ఇస్తుంది)*

**స్పందనలను చెప్పుట –** ప్రతి ప్రశ్నకు బృందాలు వారి సమాధానాలు చెప్పాలి.

యేసుని వెంబడించడం జీవితాలను మార్చుతుందని బైబిల్ మనకు ఎంతో స్పష్టంగా బోధిస్తుంది! ఒక వ్యక్తి జీవితంలో "ఫలాల ఉత్పత్తి" ప్రారంభయ్యాకనే వారు నిజంగా ప్రభువులోనికి వచ్చినట్లు అని మనం తెలుసుకోగలం.కొద్ది సమయంలో పైన మనం చూసిన నాటికలో ఒక్కొక్క పాత్రను పరిశీలించడం ద్వారా ఎందుకు ఫలాలు ఫలించాయో, ఎందుకు ఫలించలేదో అర్థం చేసుకుందాం.మొదట నాలుగు రకాల నేలలను గుర్తుంచుకొనుటకు ఒక ఆట ఆడదాము.

**పెద్ద బృంద కార్యచరణ – ఆట : నాలుగు రకాల నేలలు.**
***సహాయకునికి సూచనలు:*** *ఈ క్రింద పేర్కొనిన బృంద ఆటలలో నుండి ఒకదానిని ఎన్నుకొనండి. తరువాతి ప్రశ్నలకు కూడా విధ్యార్థులను వారి "నేల" బృందాలలోనే ఉంచుటకు నిర్ణయించుకోవచ్చు*

**ఆప్షన్ ఎ : బాల్ – టాస్ ఎలిమినేషన్**
తరగతి గదిని నాలుగు భాగాలుగా విభజించండి. విధ్యార్థులను ప్రతి భాగానికి సమానంగా విభజించండి.బృందాలకు : గట్టి నేల, రాతి నేల, ముళ్ల నేల, మంచి నేల. ఒక బృందంలోనికి ఒక బాల్‌ని వేయండి.ఒక బృందం పేరు పిలవండి.బాలు కలిగి ఉన్న వ్యక్తి త్వరగా పేరు పిలిచిన బృందంలోనికి విసరాలి. ఉదాహరణకు, మీరు "రాతి నేల" అని పిలిచినట్లయితే, బాలుని కలిగి ఉన్న వ్యక్తి రాతి నేల బృందానికి విసరాలి. ఒకవేళ ఆ వ్యక్తి తప్పు బృందానికి విసరినట్లయితే, ఆ వ్యక్తి బయటకు వచ్చి కూర్చోవాలి. ఒకవేళ ఆ వ్యక్తి సరైన బృందానికి విసరినట్లయితే, ఆ బృందం దానిని పట్టుకోలేక పోయినట్లయితే, ఆ బృందం నుండి ఎవరో ఒకరు బయటకు వచ్చి కూర్చోవాలి.ఒక వ్యక్తి మాత్రమే మిగిలి ఉండే వరకూ ఆటను కొనసాగించండి.

ఆటను మరింత క్లిష్టంగాను మరియు సరదాగాను చేయడానికి పేర్లను చాలా వేగంగా పిలవండి. ఒకవేళ ఆట ఎక్కువ సమయాన్ని తీసుకుంటున్నట్లయితే, ముందుకు వెళ్ళిపొండి. ఇక్కడ విషయం ఏమిటంటే, సరదా మరియు నాలుగు రకాల నేలలను గుర్తుంచుకోవడం.

**ఆప్షన్ – బి : బాడీ – మోషన్ ఎలిమినేషన్**
క్లుప్తంగా ఒక్కో నేలకు ఒక్కో చేతి కదలికను అనగా నాలుగు చేతి కదలికలను బోధించండి.

1. గట్టి త్రోవ : చప్పట్లు (చేతులు రెండు ఒకేసారి జోడించాలి) లేదా నేలను గుద్దండి.
2. రాతి నేల : రెండు పిడికిళ్ళు
3. ముళ్ళ నేల : వేళ్ళను ఒకదానితో ఒకటి కలపాలి (ప్రార్థనలో చేతులు జోడించునట్లు)
4. మంచి నేల : రెండు బోటవనేళ్ళు.

చేతి కదలికలను మరొసారి పున:సమీక్షించండి, అప్పుడు అందరూ సులభంగా చేయగలుగుతారు.ఆట ఆడడానికి అందరు నిలువబడాలి. నేల రకాలను పిలవండి (అన్ని ఒకేసారి లేదా అపక్రమంలో) ప్రతి రకం నేలను పిలిచిన తరువాత, విధ్యార్థులు సరైన విధంగా స్రందించునట్లు సహాయపడాలి. ఒకవేళ ఒక వ్యక్తి తప్పుగా తన చేతి కదలికలు చేసినట్లయితే, ఆమె/అతడు

కూర్చోవాలి. చివరకు ఒక్క విద్యార్థి మిగిలే వరకూ ఆటను కొనసాగించండి. విద్యార్థులు పొరపాట్లు చేయునట్లు మీరు మరింత వేగంగా చెప్పాల్సిన అవసరత ఉంటుంది.

**స్వభావ అద్వయనం : నేలలను గుర్తించడం**

ఉపమానం నుండి, నేల మంచి ఫలాన్ని ఇచ్చినప్పుడు, విత్తువాని యొక్క పని, ముగింపునకు వచ్చిందని మనకు తెలుసు.నాలుగు రకాల నేలలను సూచించే నాటికలోని నాలుగు పాత్రలు ఇప్పుడు మనకు చాలా సుపరిచితం. కాబట్టి ఇప్పుడు ప్రతి పాత్రను గూర్చి ఆలోచిద్దాము మరియు వారిలో సువార్తికుని యొక్క పని ముగింపునకు వచ్చిందొ లేదో గుర్తిద్దాము.

**నాయకునికి సూచనలు** : ప్రతి పాత్రకు వారి స్పందనలను రికార్డు చేయాలి, దీనిని మనం మరలా 8వ పాఠ్యాంశంలో ఉపయోగిస్తాము.

**ఎ. అత్తగారు**

1. ఏ రకం నేల, అత్తగారిని పరిపూర్ణంగా సూచిస్తుంది? *రాతి నేల వలె. విత్తనాన్ని తీసుకోవడానికి ఏమాత్రం సిద్ధంగా లేదు. విత్తనం లోపలికి వెళ్ళలేదు ఎందుకంటే నేల చాలా కఠినంగా ఉంది)*
2. అత్తగారిని సువార్త వినకుండా ఏది దూరం చేస్తుంది?( /అబద్ధాలు నమ్మడం, "అన్ని మతాలు ఒక్కటే)

మరింతగా ఆలోచించడం *( ఆలోచనలు రాయండి మరియు 7వ పాఠ్యాంశం కొరకు దీనిని భద్ర పరచండి.)*

- మీ సమాజంలో మీ సంస్కృతిలో ఏఏ అబద్ధాలు సత్యాన్ని నమ్మకుండా ప్రజలను ఆటంకపరుస్తున్నాయి?
- ప్రజలు సువార్త వినకుండా చేయడానికి శత్రువు పంపే కొన్ని "పక్షులు" ఏమిటి?

**బి. తన నిర్ణయం వల్ల తన కుటుంబం విచారానికి గురైనప్పుడు విడిచిపెట్టిన పక్కింటి మైఖేల్**

1. ఏ రకమైన నేల మైఖేల్‌ని సూచిస్తుంది? *(రాతి నేల –త్వరగా పెరుగుతుంది కాని వేళ్ళు ఉండవు)*
2. అతను క్రైస్తవునిగా ఎందుకు ఉండలేదు? *(అతను చాలా ఉత్సాహాన్ని కనబరచాడు, కాని వ్యతిరేకత యొక్క మొదటి సూచన కనబడగానే వదిలేవేశాడు ఎందుకంటే వేళ్ళు లేవు)*

మరింత లోతుగా ఆలోచన చెద్దాం (ఆలోచనలను రాసి, 7వ పాఠ్యాంశం కొరకు భద్రపరచండి)

- మీ సమాజంలో ఏ రకమైన రాళ్ళు (వ్యతిరేకత/సాంస్కృతిక పద్ధతులు), క్రైస్తవులుగా మారకుండా ఉండడానికి వారిని ఒప్పిస్తాయి?

**సి. ఆదివారం ధనం సంపాదించే పనిలో బిజీగా ఉన్న సహోదరి మరియా**

1. ఏ రకమైన నేల మరియాను సూచిస్తుంది? *(ముళ్ళతోనూ, తుప్పలతోనూ ఉన్న నేల)*
2. ఆమె ఎందకు ఒక బలమైన క్రైస్తవురాలిగా కొనసాగలేకపోయింది? *(జీవితంలోని బాధలు, ధనం యొక్క మోసకనమైన స్వభావం,ఆమె నమ్మకాన్ని తుడిచివేశాయి.ఆమె చాలా చక్కగా ప్రారంభించింది, మొదట్లో చక్కగా ఎదిగింది.తరువాత ఆమె బాధలతో తనమునకలైంది. ఆమె సమస్యలన్నింటికి ధనం ఒక్కటే పరిష్కారం అను నమ్మకం, ఆమె విశ్వాసాన్ని తుడిచి వేసింది.*

మరింత లోతుగా ఆలోచన చేద్దాం *(ఆలోచనలను రాసి, 7వ పాఠ్యంశం కొరకు భద్రపరచాలి)*

- మీ సమాజంలో ఎలాంటి ముళ్ళు & కలుపు మొక్కలు, (చింతలు, సామాజిక ఒత్తిడులు, ఆశలు)ప్రజలను క్రీస్తునుండి దూరం చేస్తాయి)

## డి. రైతైన పేతురు

1. పేతురుని ఎలాంటి నేల సూచిస్తుంది? *(మంచి నేల వలె. అది మంచిగా సిద్ధపరచబడి, మొక్కలు వేయడానికి సిద్ధంగా ఉంది.)*
2. పేతురు ఎందుకు క్రైస్తవునిగా కొనసాగాడు? (*ముళ్ళు, పొదలు తీసివేయబడ్డాయి కనుక మొక్క చక్కగా పెరుగుతుంది. అతనిని బలపరిచేవారు మరియు పట్టించుకొనే వారు ఉన్నారు – శిష్యత్వం)*

మరింత లోతుగా ఆలోచన చేద్దాం *(ఆలోచనలను రికార్డు చేసి 7వ పాఠ్యాంశం కొరకు భద్ర పరచండి)*

- రైతైన పేతురు నిజంగా యేసుని అంగీకరించాడని మీకు ఎలా తెలుసు? *(అతని జీవితం మారింది మరియు అతను ఇతరులకు సువార్త చెప్పాడు; అతను మరి ఎక్కువ ఫలాన్ని ఉత్పత్తి చేశాడు)*

## సంపూర్ణ సౌవార్తీకరణ

నాలుగు పాత్రలలో ఎంతమంది ప్రార్ధించి, యేసుక్రీస్తుని అంగీకరించారు? *(నలుగురిలో ఇద్దరు)*

నలుగురిలో ఇద్దరు యేసుని అంగీకరించుట కొరకు ప్రార్ధించారు, కాని వారిలో పేతురు మాత్రమే యేసుని తన జీవితానికి ప్రభువుగా అంగీకరించాడు. ఇది మనకు తెలుసు ఎందుకంటే అతని జీవితం మారింది మరియు అతను ఇతరులకు యేసుని గూర్చి చెప్పడం ప్రారంభించాడు.

***సహాయకునికి సూచనలు** : దీనిని చార్టు పేపర్ పైనగాని లేదా వైట్ బోర్డు పైన గాని రాయండి.*

| అవసరతను గుర్తించలేదు | అవసరతను గుర్తించారు | పశ్చాత్తాపపడి & యేసుని అంగీకరించారు | నమ్మకంగా విశ్వాసంలో నిలిచిఉన్నారు |
|---|---|---|---|

అత్తగారు

పక్కింటి మైఖేల్

సహోదరి మరియా

రైతైన పేతురు సంపూర్ణం

సువార్త అనేది ఒక ప్రక్రియ.ఎవరైనా ఒక వ్యక్తి యేసు అంగీకరించి, ప్రార్ధించగానే సంపూర్ణం కాదు, కాని వారు తమ జీవితాలను మార్చడానికి యేసుకు అనుమతినిచ్చినప్పుడు మరియు ఆయనను గూర్చి ఇతరులకు చెప్పినప్పుడు, సంపూర్ణం అవుతుంది. దీనిని మనం స్పష్టంగా పేతురులో చూడగలము:

1. పేతురు హృదయం యొక్క నేల సిద్ధంగా ఉంది; అతనికి రక్షకుడు అవసరం అని అతను గ్రహించాడు.
2. సువార్త యొక్క విత్తనం పేతురు హృదయంలో నమ్మకాన్ని మొలకెత్తించింది: అతను పశ్చాత్తాపపడి, యేసుని తన

రక్షకునిగా అంగీకరించాడు.

3. పేతురు యొక్క జీవితం మారింది, అతను విశ్వాసంలో బలంగా ఎదిగాడు మరియు అతను ఇతరులకు చెప్పాడు,అతను యేసులో నమ్మకంగా కొనసాగాడు

---

పరిశుద్ధాత్ముడు, పేతురులో సువార్త పనిని సంపూర్ణ వైపుకు నడిపిస్తుంది!

## ముగింపు

ఈ రోజు మనం ఏం నేర్చుకున్నామో ఒకసారి మరలా ఆలోచన చెద్దాం.

సౌవార్తీకరణ యొక్క నిర్వచనం ఏమిటి? *సౌవార్తీకరణ అంటే యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను మన మాటల ద్వారా మరియు క్రియల ద్వారా* ఇతరులతో పంచుకోవడం.

సౌవార్తీకరణ అనేది ఒక ప్రక్రియ, అది ఇతరులలో

- వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గ్రహించేలా చేస్తుంది
- పశ్చాత్తాప పడి యేసుని ఏకైక రక్షకునిగాను మరియు ప్రభువుగాను అంగీకరించుట
- యేసు శిష్యులుగా నమ్మకంగా కొనసాగడం.

నాలుగు నేలలు, నిజమైన విశ్వాసులుగా  మారడానికి  సిద్ధంగా ఉన్న ప్రజల హృదయాలను సూచిస్తాయి.:

1. గట్టినేల
    - వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను <u>గుర్తించని</u> ప్రజలు
2. రాతి నేల
    - వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గ్రహిస్తారు కాని యేసుని వారి జీవితాలకు ప్రభువుగా అంగీకరించరు
3. ముళ్ళ నేల
    - ప్రజలు వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గుర్తిస్తారు, యేసుని ప్రభువుగా అంగీకరిస్తారు, కాని నమ్మకంగా విశ్వాసంలో కొనసాగరు.
4. మంచి నేల
    - ప్రజలు వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతలను గుర్తిస్తారు, యేసుని ప్రభువుగా అంగీకరిస్తారు మరియు విశ్వాసంలో నమ్మకంగా ఉంటూ, మరింతగా ఫలాలను ఫలిస్తారు.

ప్రతి ఒక్కరు యేసుని వెంబడించుటకు తీర్మానం తీసుకోరు! సౌవార్తీకరణ, సమయాన్ని తీసుకుంటుందని జ్ఞాపకం చేసుకుని మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకొనండి.కొంతమందికి , గ్రహించడం, అంగీకరించడం మరియు నిలిచిఉండడం అనే స్థాయిలు దాటి రావడానికి సమయం పడుతుంది. ఇతరులకు, ఈ ప్రక్రియకు చాలా కొద్ది సమయమే పడుతుంది. సమయంతో సభంధం లేదు, సౌవార్తీకరణ అనేది, పరిశుద్ధాత్మునితో కలిసి మనం పనిచేసే ఒక ప్రక్రియ.పరిశుద్ధాత్ముడు ఎప్పుడు సిద్ధపడిన హృదయాల ను ఎన్నుకుంటాడో అని ఆలోచించే పని మనది కాదు. మన పని ఏమిటంటే, మన మాటల ద్వారా మరియు క్రియల ద్వారా యేసుని గూర్చి నిరంతరం పంచుకోవడమే మన భాధ్యత.

# పాఠ్యాంశం 4 : సౌవార్తీకరణ యొక్క పని

### ముఖ్య ఆలోచనలు

- సౌవార్తీకరణ అనేది వ్యవసాయం వలె నిరంతరం కొనసాగే ప్రక్రియ
- సౌవార్తిక పని కొరకు మన వాడే ముఖ్య "పనిముట్లు" – ప్రార్థన, వాక్యం మరియు క్రియలు
- సౌవార్తిక పని యొక్క పనిముట్లు, వివిధ రకాల ప్రజలకు వారి అవసరాలకు అనుగుణంగా, వివిధ సమయాల్లో ప్రభావవంతముగా పనిచేస్తాయి.
- ఇతరులు రక్షణలోనికి వచ్చే సమయాన్ని దేవుడు నిర్ణయిస్తాడు. మనం కాదు!

అవసరమైన మెటిరీయల్స్

- బాలు (లేదా ఆటను ఒకరినుండి ఒకరికి ఇవ్వడానికి ఏదైనా వస్తువు. క్రింద ఉన్న వివరణ చూడండి)
- దృశ్యమాలిక – నాటిక : సౌవార్తీకరణ యొక్క పరిముట్లు మొదటి భాగం మరియు రెండవ భాగం (వాలంటీర్లకు రెండు కాపీలు)
- ఫ్లిఫ్ చార్టు / మార్కర్లు

## పరిచయం

ఈ పాఠ్యాంశంలో, యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను వినుటకు ప్రజలు వివిధ స్థాయిల్లో ఉంటారని మనం అర్థం చేసుకున్నాము.నాలుగు రకాల నేలలు, వ్యక్తుల యొక్క హృదయపు స్థితిని అర్థం చేసుకొనుటకు సహాయపడతాయి : కొందరు వారికి రక్షకుని అవసరత ఉంది అని ఇంకా గ్రహించని వారు, వారికి రక్షకుని అవసరత ఉంది అని గ్రహించిన వారు, యేసుని రక్షకునిగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్నవారు, మరియు కొంతమంది విశ్వాసంలో ఎదిగి, యేసుని వెంబడించుటలో మరియు క్రొత్తగా శిష్యులను తయారు చేయుటలో నమ్మకంగా ఉన్నవారు.

ఈ పాఠ్యాంశంలో, సౌవార్తీకరణ పని నిరంతర ప్రక్రియ అని, ఆ పనికి అవసరమైన "పనిముట్లను గూర్చి మరియు ప్రజల యొక్క జీవితాలలో పరిశుద్ధాత్ముని యొక్క పని ఆధారంగా విభిన్నమైన వ్యక్తులలో విభిన్నమైన సమయాలలో సువార్త ఎలా సంపూర్ణతకు వస్తుందో చూస్తాం. ఎప్పుడు, ఎలా పరిశుద్ధాత్ముడు ఈ పని చేస్తాడో మనం వివరించలేము కాని మనం ఈ పనిలో మన క్రియల ద్వారా మరియు మన మాటల ద్వారా భాగస్వాములం కావచ్చు.దాని గురించి మనం ప్రార్థిస్తే, రక్షణ కనికరాన్ని మనం పొంది ఉండగా – వారి జీవితాలు కూడా మార్పుచెందుతాయి!

### పెద్ద బృంద కార్యచరణ – ఆట

***సహాయకునికి సూచనలు :*** *తరగతిలో ముందు వలయాకారంలో కూర్చుండడానికి 8–10 మంది వ్యక్తులను ఎంపిక చేయండి. తరగతి గనుక చిన్నదిగా ఉన్నట్లయితే, ఈ ఆటను కొంతమందే కాకుండా తరగతి అంతా కలిసి ఆడడం మంచిది.*

**రౌండ్ & రౌండ్**

వీరందరూ కూడా యేసు క్రీస్తునకు నమ్మకంగా లేని శిష్యులను ఊహించండి. ప్రతి ఒక్కరి హృదయంలో ఏమి ఉందో మనకు తెలియదు. – కేవలం పరిశుద్ధాత్మునికి మాత్రమే తెలుసు.

1. సువార్త పనిలో మనం ప్రార్థన, వాక్యం మరియు క్రియల ద్వారా మనం చేస్తున్న నిరంతర పనికి మరియు పరిశుద్ధాత్ముడు ప్రజల హృదయాలను సిద్ధపరుస్తున్న నిరంతర పనికి సూచనగా మనం ఈ బంతిని *(లేదా సులభంగా ఒకరినుండి*

*మరొకరికి ఇచ్చే వస్తువు)* ఉపయోగిస్తాము

2.మనం బంతిని వలయంలో ఒకరి నుండి ఒకరికి ఇస్తూ, మనం గత పాఠ్యాంశంలో నేర్చుకున్న నాలుగు రకాల నేలలను వరుస క్రమంలో పిలుస్తాము : గట్టి – రాతి నేల – ముళ్ళ నేల – మంచి నేల; గట్టి నేల – రాతి నేల – ముళ్ళ నేల – మంచినేల

3. ప్రతిసారి బంతిని మరోక వ్యక్తి పంపినప్పుడు, మనం తరువాతి రకం నేలను పిలుస్తాము: గట్టి నేల – రాతి నేల – ముళ్ళ నేల – మంచినేల మొ॥నవి.

4.మనం మంచి నేల అని పిలిచినప్పుడల్లా, బంతిని కలిగి ఉన్న వ్యక్తి, లేచి నిలబడి, వలయం నుండి బయటకు వెళ్ళి పోవాలి.అతడు లేదా ఆమె, జీవితాన్ని మార్చే సువార్తీకరణ యొక్క కార్యాన్ని అనుభవించిన వ్యక్తులకు సూచనగా ఉంటారు మరియు వారు యేసు క్రీస్తు శిష్యునిగా నమ్మకంగా ఉంటారు.

4. తరువాత బంతిని పక్కవాళ్ళకు ఇవ్వడం మొదలుపెడతాము.(దానర్థం సువార్త యొక్క పని కొనసాగిస్తాం)బంతిని వలయంలో తిప్పడం కొనసాగిస్తూ, "మంచి నేల" అని పిలిచినప్పుడల్లా, ఆ విధ్యార్థిని ఆట నుండి తొలగిస్తాం. ఇది చివరకు ఒక్క వ్యక్తి మాత్రమే మిగిలే వరకూ కొపసాగుతుంది.

6. ఆ వ్యక్తి, నాలుగు రకాల నేలలను పిలిచేటప్పుడు ఉంటాడు మరియు చివరిగా మంచి నేల అన్నప్పుడు అతను కూడా లేచి నిలువబడతాడు.

ఈ సులభమైన ఆట, సౌవార్తికరణ పనిని గూర్చిన చాలా సత్యాలకు అధ్భుతమైన ఉదాహరణ.

1. **సౌవార్తీకరణ అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ** *(చివరి వ్యక్తి విశ్వాసముంచే వరకూ, ఆ బంతి ఎలా తిరిగిందో ఒకసారి ఆలోచించండి)*
2. **పరిశుద్ధాత్ముని యొక్క సమయాన్ని మనం అంచనా వేయలేము,** *(ఆట ప్రారంభంలో ఎవరు మొదటిగా, రెండవదిగా , చివరిగా విశ్వాసముంచుతారో అంచనా వేయలేము.)* **కాని ప్రార్ధన, వాక్యం చెప్పడం క్రియలు చేయడానికి మన సమర్పణ** *(అంటే వలయంలో బంతి నిరంతరం తిరగడం)* **ఎక్కువ మంది శిష్యులవ్వడానికి అనుమతిస్తుంది.**
3. **కొంతమంది మార్పు కొరకు వారి జీవితాన్ని యేసునకు త్వరగా సమర్పిస్తారు(** *మొదట నమ్మిన వ్యక్తిని పరిగణలోనికి తీసుకొనండి)* **అదేవిధంగా మరి కొంతమంది నమ్మడానికి చాలా సార్లు ప్రయత్నించాల్సి ఉంటుంది.** *(చివరిగా నమ్మిన వ్యక్తిని క్రీస్తు యొక్క రక్షణ జ్ఞానం ఎన్ని సార్లు దాటి వెళ్ళిందో ఒక్కసారి ఆలోచించండి)* **ఈ ప్రక్రియలో సమయం కేవలం దేవునికి మాత్రమే తెలుసు.**

**పెద్ద బృంద కార్యచరణ**

మీలో ఎవరైనా యేసుని గూర్చి ఒక్కసారి వినగానే క్రీస్తు దగ్గరకు వచ్చారా?

- మీలో ఎవరైనా చాలా కాలం తరువాత క్రీస్తు దగ్గరకు వచ్చారా?

***సహాయకునికి సూచనలు:*** *విధ్యార్థులను వారి "త్వరిత" మరియు దీర్ఘకాల అనుభవాలను పంచుకొనమని ఆహ్వానించండి*

మీరు క్రీస్తునందు విశ్వాసముంచే అవకాశం ఇచ్చుటకు, సువార్త సేవ నిరంతరం కొనసాగుతుండడాన్ని బట్టి దేవునికి వందనాలు

యేసు ప్రభువు చెప్పిన విత్తువాని ఉపమానాన్ని జ్ఞాపకం చేసుకొనండి. యెషయా ప్రవక్త కూడా వ్యవసాయాన్ని గూర్చి మాట్లాడాడు.
అందరం కలిసి యెషయా 28:23-29 వరకూ చదువుదాము.
*(మీరైనా చదవండి లేదా విధ్యార్థులనైనా చదవమనండి)*
మన ఆట లాగానే, ఈ లేఖన భాగం సౌవార్తీకరణ గురించి మూడు ప్రాముఖ్యమైన సత్యాలను చూపిస్తుంది. వ్యవసాయం మాదిరిగానే.....

1. సౌవార్తీకరణ పని నిరంతరం కొనసాగే ప్రక్రియ
2. సౌవార్తీకరణ పనికి కొన్ని నిరంతర "పనిముట్లు" అవసరం : ప్రార్థన, వాక్యం మరియు క్రియలు
3. సౌవార్తీకరణ పని వివిధ రకాల వ్యక్తులలో వివిధ సమయాలలో సంపూర్ణమవుతుంది.

**సౌవార్తీకరణ నిరంతర ప్రక్రియ**

యెషయా 28లోని 23-25 వచనాలను మరలా చదువుదాం. <u>పని నిరంతరం ఎలా కొనసాగుతుందో మరియు పని ఒక దాని నుండి తరువాతి దానికి ఎలా సాగుతుందో గమనించండి.</u>

- వ్యవసాయ ప్రక్రియ గురించి ఈ వచనాలలో మనం ఏం చదువుతాము? *(దున్నడం, సమానం చేయడం, సరైన పొలాలలో విత్తనాలు చల్లడం )*

**వ్యవసాయంలో మాదిరిగానే, సౌవార్తీకరణ పని కూడా నిరంతరం కొనసాగే ప్రక్రియ**

3వ పాఠ్యాంశంలోని నాటికలో పాత్రలు క్రైస్తవులవ్వడానికి వివిధ స్థాయిల్లో ఉన్న మాదిరిగానే (అత్తగారు, మైఖేల్, మరియా, పేతురు) మనం కలిసే వ్యక్తులు కూడా వివిధ స్థాయిల్లో ఉంటారు.! మన ప్రయాస అంతా కూడా వారిని నమ్మకమైన శిష్యులుగా అవ్వడానికి మరింత దగ్గరగా చేరుటకు సహాకరిస్తాయి. మన ప్రయాస కూడా నిరంతరం కొనసాగుతూ ఉండాలి.!

**సౌవార్తీకరణలో ప్రధానమైన "పనిముట్టు"**

26-28 వచనాలు చెప్పే మాటలను మరొక సారి వినండి. <u>వ్యవసాయ ప్రక్రియలో వినియోగించిన వివిధ రకాల "పనిముట్లను"గమనించండి.</u>

- ఈ వచనాలలో ఏఏ వ్యవసాయ పనిముట్లను గూర్చి మనం చదువుతాము? *(నాగలి, చక్రం, బండి, రాడ్ కర్ర)* వ్యవసాయానికి వివిధ రకాల పనిముట్లు అవసరం ఉన్నట్లే, మనం కూడా సువార్త పనిలో ప్రార్థన, వాక్యం మరియు క్రియలు అనే "పనిముట్లను" వాడతాము

**పెద్ద బృంద కార్యచరణ - నాటిక : సౌవార్తీకరణ పనిముట్లు మొదటి భాగం**

***సహాయకునికి సూచనలు:*** *సువార్తికుడు జేమ్స్‌ని మరియు రైతు పేతురుని తరగతిలో ముందుకు రమ్మని చెప్పండి. 3వ పాఠ్యాంశంలోని వ్యక్తులనే తీసుకోవచ్చు లేదా కొత్త వ్యక్తులను తీసుకోవచ్చు.*

**సువార్తికుడు జేమ్స్ :** నా స్నేహితుల్లోని ప్రతి ఒక్కరు వివిధ రకాలైన నేల వంటి వారు, కాని నేను వారికి సహాయం చేయడానికి నేనేం చేయాలి?

**రైతు పేతురు:** మంచిది. నువ్వు మంచిగా వ్యవసాయం చేయడానికి అవసరమైన పరికరాలను సమకూర్చుకొనుట ద్వారా పనిని ప్రారంభించడం మంచిది. కొన్ని పనిముట్లు దున్నడానికి, కొన్ని మొక్కలు నాటడానికి, కొన్ని కలుపు తీయడానికి మొ॥నవి. పనిముట్లు పని మంచిగా ముందుకు సాగడానికి మరియు ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిష్కరించడానికి మరియు పంట చక్కగా పెరిగేటట్లు చూడడానికి సహాకరిస్తాయి.

**సువార్తికుడు జేమ్స్:** అయితే, "పనిముట్లు"నాకు సువార్త పనిలో ఎలా సహాకరిస్తాయి అని అనుకుంటున్నావు?నాగలి మా అత్తగారి హృదయాన్ని మార్చలేదు!

**రైతు పేతురు:** *(నవ్వుతూ) లేదు, కాని వేరే పనిముట్లు ఉపయోగపడతాయి.*

<u>**మనకు అవసరమైన పనిముట్లను సేకరించడం**</u>

మనం సువార్త పని కొరకు సిద్ధపడుతుండగా, మనం రైతు గారైన పేతురు యొక్క సలహా తీసుకుని, అవసరమైన పనిముట్లను సేకరించుకుందాం.

- మనం పరిశుద్ధాత్మునితో భాగస్వాములుగా పనిచేయడానికి ఉపయోగపడే సరైన పనిముట్లు ఏమిటి? ( *ప్రార్ధన , వాక్యం మరియు క్రియలు)*

మనం సువార్త పని అంతటిలో ప్రార్ధనలో ఉండాలన్న విషయం జ్ఞాపకం చేసుకొనండి!

మనం ప్రార్ధనలో దేవుని మాట విన్నప్పుడు, మన మాటలను మరియు మన క్రియలను ఆయనే నడిపిస్తాడు.! సువార్త పనిలో మన మాటలను మరియు మన క్రియలను ఏఏ విధాలుగా ఉపయోగించవచ్చో కొంత సమయం తీసుకుని ఆలోచించండి.

**చిన్న బృంద కార్యచరణ**

**సహాయకునికి సూచనలు:** *రెండు బృందాలుగా తరగతిని చేయండి (పురుషులు / స్త్రీలు లేదా పెద్దలు / యవ్వనస్తులు, లేదా సమాన సంఖ్య కలిగిన రెండు బృందాలు). మీరు ఒకవేళ చేయాలి అనుకుంటే దీనిని రెండు బృందాల మధ్య ఒక పోటీగా పెట్టండి : ఎవరు ఎక్కువ "పనిముట్లు" గూర్చి ఆలోచిస్తారు?*

బృందాలలో, సువార్త పని కొరకు మీకు ఏఏ పనిముట్లు అవసరమో 10 నిముషాలు తీసుకుని ఆలోచించండి. ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పండి:

- ప్రార్ధించి మరియు సువార్తను చెప్పడానికి గాను మీరు <u>తెలుసుకొనవలసిన</u> విషయాలను ఏమిటి?
- సువార్త చెప్పడానికి గాను మీరు <u>చెప్పవలసిన</u> కొన్ని విషయాలు ఏమిటి?
- సువార్త చెప్పడానికి మీరు <u>చేయవలసిన</u> కొన్ని పనులు ఏమిటి?

<u>**తిరిగి వచ్చి చెప్పుట**</u>

***సహాయకునికి సూచనలు :*** *ఈ ఆలోచనలను తరువాతి పాఠ్యాంశాలలో ఉపయోగించునట్లుగా ఒక దగ్గర రాయండి. ఈ ఆలోచనలను ఈ క్రింది మూడు అంశాల క్రింద పొందుపరచండి.*

- *"ప్రార్థించ వలసిన విషయాలు"*
- *"చెప్పవలసిన వాక్యాలు"*
- *"చేయవలసిన పనులు"*

**వ్యక్తిగత ప్రతిస్పందన**

మూడు పట్టికలను ఒకసారి చూడండి.

- మీరు యేసుక్రీస్తుని తెలుసుకొనుటకు ఎవరైనా ఈ "పనిముట్ల"లో దేనినైనా ఉపయోగించారా? ఎలా?

***సహాయకునికి సూచనలు:*** *విధ్యార్థులు, వారిని ఇతరులు ప్రార్థన ద్వారా, మాటల ద్వారా మరియు క్రియల ద్వారా ఎలా సువార్తీకరించారో కొన్ని వ్యక్తిగత సాక్ష్యాలను పంచుకొనుమని ఆహ్వానించండి. విధ్యార్థులు వారి వ్యక్తిగత సాక్ష్యాలను ఇద్దరిద్దరుగా లేదా చిన్న బృందాలలో పంచుకొనుటను పరిగణలోనికి తీసుకోవాలి, తరువాత పెద్ద బృందముగా వాటిలో కొన్నింటిని వినాలి.*

మనం మన సమాజంలో సువార్త పనిని చేయుటకు ప్రణాళికలు వేస్తూ సిద్ధపడుతూ ఉండగా, వీటిని తరువాతి పాఠ్యాంశాలలో ఉపయోగించగలుగునట్లు ఒక జాబితాను తయారు చేసి ఉంచాలి.

**సౌవార్తీకరణ, దేవుని సమయానికి అనుగుణంగా జరుగుతుంది.**

చివరిగా, మరలా యెషయా 28:28-29 ని చదువుదాము. పంటను కోయడానికి "సరైన సమయం" ఉందని గ్రహించండి

- పంటను కోయడానికి సమయం వచ్చిందని మనకు ఎలా తెలుస్తుంది? సువార్త పని ఎప్పుడు సంపూర్ణమైందో మనకెలా తెలుస్తుంది? *(రైతు గారైన పేతురుని జ్ఞాపకం చేసుకొనండి ఆయన మంచి పలాలను ఉత్పత్తి చేశాడు - ఇతరులతో పంచుకున్నాడు)*

**దేవుడు పంటను కోయడానికి ఒక నిర్ణయకాలాన్ని నియమించినట్లుగానే, ఇతరులు రక్షణలోనికి రావడానికి కూడా ఒక నిర్ణయ కాలాన్ని నియమించాడు.** ప్రోత్సహించబడండి.! పంటను కోసే కాలాన్ని దేవుడు నిర్ణయిస్తాడు! మీ పని, సౌవార్తీకరణ యొక్క నిరంతర ప్రక్రియలో మీ "పనిముట్ల"ను నిర్విరామంగా ఉంపయోగించడమే!

మరలా పిలిప్పి 2:12-13 చదవండి. పౌలు యొక్క మాటలను బట్టి ప్రోత్సహించబడండి:

> "కాగా నా ప్రియులారా, మీరెల్లప్పుడు విధేయులైయున్న ప్రకారము నా యెదుట ఉన్నప్పుడు మాత్రమే గాక మరి యెక్కువగా నేను మీతో లేని ఈ కాలమందును, భయముతోను, వణకుతోను మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి. ఎందుకనగా మీరు ఇచ్ఛయించుటకును, కార్యసిద్ధి కలుగజేసికొనుటకును, తన దయా సంకల్పము నేరవేరుటకై మీలో కార్యసిద్ధి కలుగజేయువాడు దేవుడే."

మీరు ఇప్పటికే సువార్త పనిని చేస్తున్నారు, మరియు గత కొన్ని సంవత్సరాలుగా, మీరు సాధన చేస్తున్న వివిధ రకాల పనిముట్లను ఉపయోగించుటకు దేవుడు మిమ్మును బలపరచాడు!

***సహాయకునికి సూచనలు:*** *సువార్త పని చేయడానికి మనం ఎలా సిద్ధపడాలో గ్రహించుటకు ప్రోత్సహించబడాలని కొద్ది సమయం ఆగి ప్రార్థన చెద్దాం.*

*పెద్ద బృంద కార్యచరణ – నాటిక : సౌవార్తీకరణ పనిముట్లు రెండవ భాగం*

**సువార్తికుడైన జేమ్స్:** ఈ సౌవార్తీకరణ పనిముట్లు, యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను పంచుకొనుటలో ఎలా ఉపయోగించవచ్చో నాకు అర్ధమయ్యింది మరియు నేను కొన్ని సౌవార్తిక "పనిముట్లు" ఉపయోగిస్తున్నాని తెలుసుకొనుటకు సహాయపడింది. నేను కొన్ని విషయాలను సాధన చేసినట్లయితే నా పనిలో మరింత ప్రగతిని చూడగలనని తెలుసుకున్నాను.

**రైతు గారైన పేతురు:** ఖచ్చితంగా, ఇక్కడ శుభవార్త ఏమిటంటే – వ్యవసాయం లాగానే – నువ్వు నీ పనిముట్లను ఉపయోగించిన కొద్ది, వాటిని ఉపయోగించడం అంత సహజంగా మారుతుంది. నేను సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్నాను, నేను ఎంత ఎక్కువగా చేస్తే, నేను అంత ఉత్తమ రైతుగా మారతాను! ఇది నీకు కూడా వర్తిస్తుందని నేను భావిస్తున్నాను.వ్యవసాయంలో నేను నిరంతరం నేర్చుకుంటాను.కొన్ని సంవత్సరాలు నేను సరైన పనిముట్లను మరియు సరైన పద్ధతులను వినియోగించలేదు, దాని వల్ల నేను మంచి పంటను పొందలేక పోయాను. కాని నేను నిరంతరం ఒక ఉత్తమ రైతుగా మారగలిగే నూతన విధానాలను నేర్చుకున్నాను. ఏమాత్రం నిరుత్సాహపడకు – నీవు కూడా నేర్చుకుంటావు. నీవు ఇప్పటికే పొలానికే వెళ్ళావు. అది చాలా అద్భుతమైన ప్రారంభం.

**సువార్తికుడైన జేమ్స్:** వందనాలు పేతురు. నేను చాలా ప్రోత్సహించబడ్డాను. కాబట్టి తరువాత ఏంటి? నీవు ముందు నా పొలాలు సిద్ధంగా ఉన్నాయి అని చెప్పావు కదా. అలా చెప్పడంలో నీ ఉద్ధేశ్యం ఏమిటి?

**రైతు గారైన పేతురు :** నీ పొలాలంటే, నీవు సువార్తను ప్రకటించిన వ్యక్తులు! వ్యవసాయంలో తరువాతి అడుగు, వారి నేలలను సిద్ధపరచడం..

## ముగింపు

పొలాలన్నీ మన చుట్టూనే ఉన్నాయి. మన సమాజాలు, యేసును ఇంకా తెలుసుకొనని వ్యక్తులతో నిండి ఉన్నాయి. కొందరి హృదయాలు, మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉన్నాయి మరియు కొందరి హృదయాలు ఇంకా కఠినంగాను, చాలా పని చేయవలసినవిగా ఉన్నాయి.

ప్రార్థన, మాటలు మరియు క్రియలు అనేవి ఆయనను తెలుసుకొనుటకు సహాయం చేసే కొన్ని మార్గాలు.

### వ్యక్తిగత ప్రతిస్పందన

కొంత సమయం తీసుకుని, ఈ పనిముట్లలోని ఒకదానినైనా ఈ వారంలో ఉపయోగించగలరేమో ఆలోచించండి? ఒక వ్యక్తి కొరకు ప్రార్ధించడం కావచ్చు లేదా వారికి దేవుని ప్రేమను చూపడం కావచ్చు. ఇది మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని సాధన కావచ్చు

### భాగస్వామితో..

మీరు ఏమి చేయాలో నిర్ణయించుకున్న తరువాత, ఈ పనిని మీరు ముగించునట్లు దేవుడు మీకు సహాయం చేయాలని కొద్ది సమయం తీసుకుని ప్రార్ధించండి.

## పాఠ్యాంశం 5 : సౌవార్తీకరణ, నేలను ఎలా సిద్ధపరుస్తుంది

**ముఖ్య ఆలోచనలు**

- సౌవార్తీకరణ పనిముట్లు (ప్రార్ధన,మాటలు, క్రియలు) ఎల్లప్పుడు ఉపయోగకరంగా ఉంటాయి
- ఇప్పటివరకూ వారి జీవితంలో రక్షకుని అవసరతను గుర్తించని వారు, సిద్ధపరచవలసిన అవసరం ఉన్న నేల వలె ఉంటారు.
- మన ప్రార్ధనలు, మాటలు మరియు క్రియలు, ప్రజల హృదయాలనే "నేలను" శుభ్రం చేయడానికి, తెరువడానికి మరియు పోషణ చేయడానికి ఉపయోగపడతాయి.

**అవసరమైన మెటిరీయల్స్:**

- దృశ్యమాలిక – నాటిక : నేలను సిద్దపరచుట (వాలంటీర్లకు 2 కాపీలు)
- చార్టు పేపర్ లేదా వైట్ బోర్డు *(బోధకుడు చిన్న బృంద సలహాలను మరియు మూడు వేర్వేరు అన్వయ అంశాలకు ప్రశ్నలను రాయవలసి ఉంటుంది)*

**పరిచయం**

4వ పాఠ్యాంశంలో, సౌవార్తీకరణ అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని, మరియు వివిధ రకాల పనిముట్లను వాడడం ఎల్లప్పుడు ఎంతో ప్రభావవంతమైనదని మనం నేర్చుకున్నాం. ఇతరులు రక్షణలోనికి వచ్చే సమయాన్ని మనం కాదు దేవుడే నిర్ణయిస్తాడని గుర్తుచేసుకొండి. మన పాత్ర మరియు మన బాధ్యత, ప్రతి అవకాశంలో సువార్తను చెప్పడం.

సౌవార్తీకరణ యొక్క నిర్వచనాన్ని ఒకసారి పున:సమీక్ష చెద్దాం

> సౌవార్తీకరణ అంటే యేసు క్రీస్తుని గూర్చిన సువార్తను మన మాటల ద్వారా మరియు మన క్రియల ద్వారా ఇతరులకు చెప్పడం.

జ్ఞాపకం చేసుకొనండి: మనమందరం సువార్తికులం! ఆ అత్తగారి వలె, వారికి రక్షకుని యొక్క అవసరతను అర్ధంచేసుకొనని వ్యక్తులను మనం కలుస్తాము. ఈ భాగంలో, మన ప్రార్ధనలు, మన మాటలు మరియు మన క్రియలు, ఇతరులు,వారి జీవితాలలో యేసు క్రీస్తు యొక్క అవసరతను గ్రహించుటకు సహాయం చేస్తాయని మనం చూస్తాము.

- మీలో ఎంతమంది, ఈ వారంలో మీ సౌవార్తీకరణ నైపుణ్యాలను మెరుగు పరచుకొనే ప్రయత్నం చేశారు

**సహాయకునికి సూచనలు:** *పంచుకొనడానికి కొంతమందిని ఎన్నుకొనండి.*

- *మీరు ఏం చేశారు?*
- *దాని వలన కలిగిన ఫలితమేమిటి?*

**నాటిక : నేలను సిద్ధపరచుట**

నిరంతరం కొనసాగే సౌవార్తీకరణ పని అనేది చాలా వరకూ వ్యవసాయం వలె ఉంటుందని రైతు గారైన పేతురు చెప్పారు. అలా చెప్పడంలో ఆయన ఉద్దేశ్యం ఏమిటో చూద్దాం.

సహాయకునికి సూచనలు: *మీరు 3వ పాఠ్యాంశం నుండి ఆ వ్యక్తులనే తీసుకోవచ్చు లేదా ఇద్దరు కొత్త వ్యక్తులను తీసుకొవచ్చు*

**సువార్తికుడు జేమ్స్:** నేలను సిద్ధపరచడం వ్యవసాయంలో ఒక భాగమని నువ్వు చెప్పావు కదా? దానర్థం నేను విత్తనాలు వేయడానికి గుంతలు తవ్వాలా?

**రైతుగారైన పేతురు :** (నవ్వుతూ) అంత త్వరగా కాదు.ఒక మంచి రైతు, తన నేలను చాలా జాగ్రత్తగా సిద్ధపరుస్తాడు. ఆతను, పొలాన్ని శుభ్రం చేస్తాడు,దున్నుతాడు మరియు మట్టికి ఎరువు వేస్తాడు. రైతు, తన పంటకు హాని చేసే రాళ్ళు, కలుపు లేదా చెత్తా చెదారం లాంటి వాటిని <u>తీసివేస్తాడు</u>. అతను దున్నడం ద్వారా దానిని నేలను <u>తెరుస్తాడు.</u> భూమి మొక్కలు వేయడానికి మంచిగా ఉండునట్లు, ఎరువులు వేసి, <u>పోషణనిస్తాడు.</u>

**సువార్తికుడైన జేమ్స్:** తీసివేయడం, తెరువడం మరియు పోషణనివ్వడం. నాకు అర్థమయ్యింది.

- ఒక రైతు నేలను సిద్ధపరిచే మూడు మార్గాలు ఏమిటి? *(శుభ్రం చేయడం, తెరవడం మరియు పోషణనివ్వడం)*

ప్రార్థన, మాటలు మరియు క్రియల ద్వారా చేసే సౌవార్తీకరణ ఆ మూడు పనులనే చేస్తుంది.

- **మన ప్రార్థనలు, పరిశుద్ధాత్ముని ద్వారా ప్రజల యొక్క హృదయాలను శుభ్రం చేస్తాయి.**
- **మన ప్రేమకార్యాలు, యేసుని గూర్చిన సత్యం కొరకు ప్రజల మనస్సులను తెరుస్తాయి.**
- **మన మాటలు దేవుని వాక్య సత్యంతో, ప్రజలకు పోషణను అందిస్తాయి.**

మన సౌవార్తీకరణ పని, ఇతరులు వారి జీవితాలలో యేసు యొక్క అవసరతను అర్థం చేసుకొనుటకు సహాయం చేస్తుంది.

## ప్రార్థన పొలమును శుభ్రం చేస్తుంది

కేవలం పరిశుద్ధాత్ముడు మాత్రమే వ్యక్తుల యొక్క హృదయాలలో ఉన్న అడ్డంకులను తీసివేస్తుంది, అప్పుడు మాత్రమే, వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించగలరు.

తీతుకు 3:3-7ని చదవండి.

- క్రైస్తవునిగా మారడానికి ఉన్న కొన్ని ఆటంకాలు ఏమిటి?
  కొన్ని సాధ్యమయ్యే సమాధానాలు ఇవ్వబడ్డాయి:

  * వారి కుటుంబాన్ని గౌరవించాలని కోరుకోవడం మరియు వారి కుటుంబ మతాన్ని అనుసరించడం

  * అబద్ధ దేవుళ్ళకు భయపడడం – వారు క్రైస్తవులుగా మారితే ఏదైనా చెడు జరుగుతుందనే భయం

  * వారు మంచి వారు కనుక వారికి దేవుని అవసరం లేదనుకోవడం.

- వాటిని ఎవరు తీసివేస్తారు? *(పరిశుద్ధాత్ముడు)*

మీ వ్యక్తిగత జీవితాన్ని గూర్చి ఆలోచించండి:

- మీ జీవితంలో రక్షకుని యొక్క అవసరత ఉందని మీరు గ్రహించునట్లు, మీలో తీసివేయవలసిన అవసరత ఉన్న అవరోధాలు ఏమిటి?
- మీకు రక్షకుడు అవసరం అన్న విషయాన్ని మీరు ఎలా గ్రహించారు? మీకోసం ఎవరైనా ప్రార్థించారనుకుంటారా?

మనం లేఖన భాగంలో పరిశుద్ధాత్ముడు మాత్రమే వారి జీవితంలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించునట్లు వారు హృదయాలను సిద్ధపరుస్తాడని మనం స్పష్టంగా చూశాము. మనం ప్రార్ధన ద్వారా పరిశుద్ధాత్ముని యొక్క పనిలో భాగస్వాములమయ్యామని మనకు తెలుసు.

- ఇప్పటి వరకూ యేసుని ఎరుగని వారి కొరకు మనం ప్రార్ధిస్తున్నామా?
- మనం ప్రత్యేకంగా, యేసు యొక్క అవసరతను వారు గుర్తించునట్లు పరిశుద్ధాత్ముడు కార్యం చేయాలని ప్రార్ధిస్తున్నామా?

**చిన్న బృంద కార్యచరణ :** 3–5 వ్యక్తులున్న బృందాలు

మీ చిన్న బృందాలలో :

- యేసు నందు విశ్వాసముంచని కొంతమంది ప్రత్యేకమైన వ్యక్తులను లేదా వ్యక్తుల గుంపులను ఎన్నుకొనండి మరియు మీరు ఎవరి కొరకు ప్రార్థించాలనుకుంటున్నారు.
- వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను వారు గ్రహించగలుగునట్లు పరిశుద్ధాత్ముడు వారి హృదయాలను సిద్ధపరచాలని వారి కొరకు పేరుపేరున ప్రార్థించండి.!

మన ప్రార్థన, ఇతరుల యొక్క హృదయాలలో, ఉన్న అవరోధాలను తొలగించి, యేసు ప్రభువు కొరకు వారి అవసరతను గ్రహించునట్లు, పరిశుద్ధాత్ముని బలపరుస్తుందని మనం నమ్ముతున్నాం. మీ ప్రార్ధనలు ఎంతో శక్తివంతమైనవి!

***సహాయకునికి సూచనలు:*** *విద్యార్థులను, చిన్న బృందాలలోనే ఉంచి, మీరు పాఠాన్ని కొనసాగించండి.*

## ప్రేమ కార్యాలు క్రీస్తు కొరకు మనసులను తెరుస్తాయి

తీతుకు పత్రిక నుండి మనం చదివిన వాక్య భాగాన్ని జ్ఞాపకం చేసుకొనండి? 4వ వచనం,“మన రక్షకుడైన దేవుని యొక్క దయయు, మానవుల యెడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు” అని చెప్పబడింది., దేవుడు మన యెడల చూపిన ప్రేమకు కొనసాగింపైన మన వ్యక్తిగత ప్రేమ కార్యాలు, ఇతరులను రక్షించడానికి దేవునితో కలిసి పనిచేస్తాయి. ఇది మనం చేసే నీతి కార్యాల మూలంగానా? కాదు. ఇది కేవలం దేవుని యొక్క గొప్ప దయ వలన. మన వ్యక్తిగత మాదిరి మరియు మన ప్రేమ కార్యాలు, దేవుని వలన నేలను తెరుచుటలో పని చేస్తాయి.

### పెద్ద బృంద చర్చ

జేమ్స్ మరియు పేతురులను గూర్చి ఆలోచించండి.

- పేతురు హృదయం యొక్క “నేలను తెరవడానికి” జేమ్స్ ఏం చేశాడు?
    - o *అతను తన జీవితంలో ఒక మాదిరి కనబరిచాడు.*
    - o *పేతురుతో సంభంధాన్ని వృద్ధిపరచుకోవడానికి సమయం తీసుకున్నాడు*

o *అతను, అతని భార్య మరియు అతని సంఘ సభ్యులు, వారి క్రియల ద్వారా ప్రేమను చూపించారు*
o *అతను అతని భార్య పేతురు కొనకు ప్రార్ధించారు.*

మీరు యేసు నందు విశ్వాసముంచక ముందు మీ వ్యక్తిగత జీవితం ఎలా ఉండెదో ఒకసారి ఆలోచించండి. *(కొన్ని సాక్ష్యాలు చెప్పడానికి విద్యార్థులను ఆహ్వానించండి)*

- మీకు ఎవరైనా మాదికి కలిగిన క్రైస్తవులు ఉన్నారా?
- మీరు క్రైస్తవ్యాన్ని అర్ధం చేసుకోగలుగునట్లు మీతో సంభందాన్ని ఏర్పరచుకున్నారా?
- మీరు క్రీస్తు ప్రేమను అర్ధం చేసుకొనగలుగునట్లు, ఎవరైనా వారి క్రియల ద్వారా మీపట్ల ప్రేమను కనబరిచారా?

మనం కూడా అదేవిధముగా చేయాలి! మనం దీనిని చేయగలిగే రెండు మార్గాలు ఇక్కడ ఉన్నాయి:

1. మీ జీవితం ఇతరులకు సజీవ సాక్ష్యంగా ఉండాలని **ప్రార్ధన** చేయాలి.ప్రజలు మన జీవితాలను గమనిస్తున్నారు మరియు మనం దేవుని ప్రేమకు మంచి ఉదాహరణగా ఉండాలి.

**2. మాదిరికరమైన క్రైస్తవ్యం మరియు స్నేహాలను/సంభంధాలను నిర్మించుకోవడం –** ప్రజలకు దగ్గరవ్వడం అనేది వలన క్రైస్తవ్యాన్ని గూర్చి ప్రజలు నమ్మే చాలా అబద్ధాలు తొలగించబడతాయి. మనం ప్రజలను తెలుసుకున్న కొలది, వారు నమ్మే అబద్ధపు నమ్మకాలు ఏమిటో మనకు అర్ధమవుతాయి మరియు యేసుని నమ్మకుండా వారిని ఆపే సాంస్కృతిక ఒత్తిడులు ఏమిటో మనకు తెలుస్తాయి మరియు ఏ ఆలవాట్లనుం లేదా ఏ వ్యసనాలను వారు జయించాల్సిన అవసరత ఉందో అర్ధమవుతుంది. వారి గురించి మీకు అర్ధమయ్యాక, వారి కొరకు ప్రార్ధించడం ప్రారంభించండి.

- క్రైస్తవేతరులతో మనం ఎలా సంభంధాలు/స్నేహాలు అభివృద్ధి చేసుకోగలం?
  కొన్ని సాధ్యమయ్యే సమాధానాలు ఇవ్వబడ్డాయి:
  o ప్రజలతో సమయం గడపడం
  o ప్రేమను వెల్లడిచేయడం. ప్రజలు ఎక్కడుంటే అక్కడకు వెళ్ళాలి.
  o సమాజంతో కలిసి పనిచేయడం
  o యదార్ధంగా ప్రజల పట్ల శ్రద్ధ కలిగి ఉండడం.

మాదిరికరమైన క్రైస్తవ్యం మరియు సంభంధాలు నిర్మించుకోవడం ఇతరులకు వారు ప్రేమించుటకు అర్హులని, నమ్మకాన్ని వృద్ధి చేసేవారని మరియు యేసుని గూర్చిన సత్యాన్ని ప్రకటించుటకు అవకాశాలను సృష్టిస్తారు. మీరు ఇతరులకు దగ్గరవ్వడం వలన, ప్రజల పట్ల శ్రద్ధ చూపించే వ్యక్తిగా మరియు ఇతరుల యొక్క క్షేమం కొరకు శ్రద్ధ కలిగిన వ్యక్తిగా సమాజంలో మంచి గౌరవాన్ని పొందుతారు. ఇది దేవునికి మహిమను ఇస్తుంది!

**చిన్న బృంద కార్యచరణ**

మీ చిన్న బృందాలలో:

- మీరు ప్రార్ధించే 1-2 వ్యక్తుల పేర్లను జ్ఞాపకం చేసుకొనండి.
- మీరు మాదిరికరమైన క్రైస్తవ్యాన్ని ఎలా చూపగలరు మరియు వారితో సంభంధాలను ఎలా పెంపొందించుకోగలరు? కొన్ని ఆలోచనలను పంచుకొనండి!
- ఈ అవిశ్వాసితో నీ భాగస్వామి సంభంధాలు పెంచుకోవాలనే ఆలోచనను ముందుకు తీసుకుని వెళ్ళుటకు ధైర్యాన్ని

మరియు అవకాశాలను ఇవ్వాలని ఇద్దరిద్దరుగా ప్రార్థించండి.

***సహాయకునికి సూచనలు :*** *విద్యార్థులు చిన్న బృందాలలో కూర్చుని ఉండగానే మీరు పాఠాన్ని కొనసాగించండి.*

## దేవుని వాక్యం నేలకు బలాన్నిస్తుంది

నేలను సిద్ధపరచుటకు మరొక మార్గం, సత్యవాక్యాలను భోధించడం. మీరు ప్రార్థిస్తూ ఉండగా, ఆ పరిస్థితులలో సత్యాన్ని మాట్లాడుటకు అవకాశాలను గుర్తించగలుగుతారు. సత్యాన్ని చెప్పడం అంటే, వారి నేలను బలపరచి, దాన్ని సువార్త విత్తనాలు తీసుకొనునట్లు సిద్ధపరచడమే.

ఒకవ్యక్తి సత్యాన్ని వినడానికి సిద్ధంగా ఉన్నాడనడానికి కొన్ని సూచనలు ఏమిటి:

- ఒక వ్యక్తి తన వ్యక్తిగత జీవితం, సమస్యలు మరియు విజయాలను గూర్చి చెప్పడానికి ఇష్టపడుతున్నప్పుడు.
- ఒక వ్యక్తి మీ సలహా కొరకు / మీ సాయం కొరకు అడిగినప్పుడు
- మీరు నమ్మే విషయంలో ఒక వ్యక్తి ఆసక్తి కనబరుస్తున్నప్పుడు.
- నువ్వెందుకు భిన్నంగా ఉన్నావు అనే ప్రశ్నలు ఒక వ్యక్తి మిమ్మల్ని అడగడం ప్రారంభించినప్పుడు.

ఈ విషయాలు జరిగినప్పుడు, ఈ అవకాశాన్ని తీసుకుని, సత్యం చెప్పుట ద్వారా వారిని బలపరచండి!

సత్యం మాట్లాడుటకు అవకాశాలను సృష్టించుకొనుటకు మూడు విధానాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి:

### 1. ప్రశ్నలు అడగడం

- వ్యవసాయం చాలా కష్టమైన పని (లేదా వేరే ఏదైనా ఇతర పని) అని ఎందుకు అనుకుంటున్నావు?
- "మంచి లేదా చెడు"లను మనం ఎలా తెలుసుకోగలము?
- మనం భయంతో బ్రతకాల్సిన అవసరం లేదని మీకు తెలుసా?
- మీరు దేని గురించి నమ్ముతారు....?

### 2. సంభాషణ ద్వారా పంచుకోవడం

- మన చూట్టు ఉన్న దేవుని సృష్టిని, అందాన్ని మరియు మంచిని పొగడండి
- మీ సంభాషణలలో లేఖనాలను మరియు బైబిల్ సత్యాన్ని మాట్లాడండి.
- దేవుడు మీ జీవితంలో/మీ వివాహ బంధంలో/ మీ కుంటుంబంలో ఎలా పని చేస్తున్నాడో పంచుకొనండి

### 3. వారితో/వారి కొరకు ప్రార్థన చేసే అవకాశం ఇవ్వండి

- ఒకవేళ ఇతరులు వారి ఇబ్బందులను పంచుకొన్నప్పుడు, ప్రార్థన చేస్తానని వారికి అవకాశం ఇవ్వండి, వారు ఎలా స్పందిస్తారో చూడండి.

## చిన్న బృంద కార్యచరణ

మీ చిన్న బృందాలలో:

- మీరు ప్రార్థించిన వ్యక్తులను మరొకసారి పరిగణలోనికి తీసుకొనండి.
- ఈ వ్యక్తి నువ్వు నమ్మే విషయంలో ఆసక్తిని కనబరుస్తున్నాడా? ఈ వ్యక్తి ప్రశ్నలు అడుగుతూ లేదా క్రైస్తవ్యం పట్ల ఆసక్తిని కనబరుస్తున్నట్లయితే, మీ బృందముతో పంచుకొనండి.

- యేసు నందు మీ విశ్వాసాన్ని గూర్చి వీరు ఆలోచించునట్లు చేయడానికి, ఈ వ్యక్తిని మీరు ఎలాంటి ప్రశ్నలు అడగగలరు?
- ఈ వ్యక్తితో ప్రతిరోజు సంభాషణలో సత్యాన్ని పంచుకోవడానికి ఎంతగా సహజసిద్ధమైన అవకాశాలు మీకు ఉంటాయి?
- సాధన ! మీరు ప్రార్థించే వ్యక్తికి మీకు మధ్య జరిగే సంభాషణను మీ ఇద్దరితో కలిసి సాధన చేయండి. సరదాగా ఉంటుంది. ఇతర బృంద సభ్యులు మీకు సహాయపడే సలహాలతో మిమ్మల్ని ప్రోత్సాహపరచనివ్వండి.

**ఆప్షనల్:** *సమయం అనుమతించినట్లయితే, బృందం మొత్తానికి వారి సంభాషణను గూర్చి వివరించగానికి వేర్వేరు బృందాల నుండి జంటలను పిలవండి.*

మన ప్రార్థనలు, క్రీస్తుని పోలిన జీవితం మరియు సత్యాన్ని గూర్చిన మాటలు, ఒక అవిశ్వాసి, తన జీవితంలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించుటకు సహాయపడతాయని మనం చూశాము.

## ముగింపు

ఒకానొక సమయంలో మనమందరం పాపంలో తప్పిపోయామని జ్ఞాపకం చేసుకొనండి. కాని 1 పేతురు 2:9–10లోని మాటలను బట్టి మిమ్మల్ని మీరు ప్రోత్సహించుకొనండి:

"అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును. దేవుని సొత్తైన ప్రజలునై యున్నారు; ఒకప్పుడు ప్రజగా ఉండక, ఇప్పుడు దేవుని ప్రజయైతిరి; ఒకప్పుడు కనికరింపబడక, యిప్పుడు కనికరింపబడినవారైతిరి"

మనం సువార్త పని చేస్తాము కనుక ఈ దృవీకరణ, దేవుని ఇంకా నమ్మని వారికి సత్యంగా ఉంటుంది. ఈ రోజు మనం ప్రార్థించిన వారి పేర్లు దీనిలో పెడితే, ఈ వచనం ఎలా ఉంటుంది?

లేఖన భాగంలో "మీరు" అనే పదం తీసివేసి, ఒక పేరు లేదా మనం ప్రార్థించిన కొంతమంది వ్యక్తుల పేర్లు పెట్టి మరలా చదవండి

ఉదాహరణకు:

"అయితే <u>మన పొరుగువారు</u> చీకటిలో నుండి ఆశ్చర్యమైన తన వెలుగులోనికి <u>మన పొరుగువారిని</u> పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును. దేవుని సొత్తైన ప్రజలునై యున్నారు; <u>మన పొరుగువారు</u> ఒకప్పుడు ప్రజగా ఉండక, ఇప్పుడు <u>మన పొరుగువారు</u> దేవుని ప్రజయైతిరి; <u>మన పొరుగువారు</u> ఒకప్పుడు కనికరింపబడక, యిప్పుడు కనికరింపబడినవారైతిరి"

సువార్త పనిలో పరిశుద్ధాత్మునితో కలిసి చేసే మన ప్రయాసచే, ఈ లేఖనం వాస్తవంగా చేయబడితే ఎంత అద్భుతంగా ఉంటుంది! ఆమెన్ – అట్లు కలుగునుగాక!

## చిన్న బృంద అన్వయం

వ్యక్తిగతముగా ఈ పాఠ్యాంశం గూర్చి ఆలోచించండి: ఈ వారం మీరు అన్వయించుకోగలిగే ఒక్క విషయం ఏమిటి?మీరు ఏం చేయాలని నిర్ణయించుకున్నారో మీ బృందముతో పంచుకొని, ఈ పనిని పూర్తి చేయుటకు దేవుని సహాయం కొరకు కలిసి ప్రార్థించండి.

# పాఠ్యాంశం 6 : సిద్ధంగా ఉన్న నేలను గుర్తించడం

**ముఖ్య ఆలోచనలు**

- కొంతమంది వ్యక్తులు, యేసుని అంగీకరించుటకు సిద్ధంగా ఉండరు ఎందుకంటే వారి హృదయాలు సిద్ధంగా లేవు.
- ఒకవేళ ఎవరైనా సిద్ధంగా లేకపోయినట్లయితే, మనం ప్రార్ధించాలి, యేసుని వెంబడించుటలో మాదిరిని కనుపరచాలి, ప్రశ్నలు అడగాలి, మరియు వారు వారి పాపాన్ని మరియు రక్షకుని యొక్క అవసరతను అర్ధం చేసుకొనుటకు వారితో సంభంధాన్ని పెంపొందించుకోవాలి
- ఇతరులతో పంచుకోవడానికి ముందు, మనం జాగ్రత్తగా వారు చెప్పేది వినాలి, ఓపికతో ఉండాలి, సరైన పదాల కొరకు మరియు పంచుకొనుటకు ఆహ్వానం కొరకు దేవునిని అడగాలి.

**అవసరమైన మెటీరీయల్స్:**

- చార్టు పేపర్ లేదా వైట్ బోర్డు (*బోధకుడు , మూడు వేర్వేరు అన్వయ అంశాల కొరకు చిన్న బృంద సూచనలను మరియు ప్రశ్నలను రాయవలసిన అవసరత ఉంటుంది ( క్రింద చూడండి)*

**<u>పరిచయం</u>**

ఇతరులు, యేసుని యధార్ధంగా అంగీకరించడానికి, వారికి రక్షకుని అవసరతను గుర్తించడం చాలా ప్రాముఖ్యం.ఒకవేళ ప్రజల, వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించకపోయినట్లయితే, యేసుని గూర్చిన ఆలోచన ఆసక్తికరమని అనుకుంటారు కాని వారు ఆయనను యదార్ధంగా తమ రక్షకునిగా అంగీకరించలేరు.మనం జేమ్స్ పక్కింటి వ్యక్తి, మైఖేల్ యొక్క ఉదాహరణను చూశాము.అతను యేసుని గూర్చి విన్నాడు, కాని ప్రార్ధన ద్వారా, వాక్యం ద్వారా మరియు క్రియల ద్వారా ఎవరు ఆయనను సువార్తీకరించలేదు.సౌవార్తీకరణలో మన పని చాలా ప్రాముఖ్యం.

అయితే, ప్రజల యొక్క హృదయమనే నేల ఎప్పుడు సిద్ధంగా ఉందో మనకేలా తెలుస్తుంది? సిద్ధపరచబడిని నేలను మనం ఎలా గుర్తించగలము? దీనిని అర్ధం చేసుకొనుటకు, బైబిల్ నుండి రెండు ఉదాహరణలను పరిశీలన చెద్దాము.

**<u>సిద్ధపరచబడని నేల</u>**

యేసు యొక్క సువార్తను అంగీకరించడానికి **<u>సిద్ధంగా లేని</u>** ఒక స్త్రీని గూర్చి మొదట మనం చదువుకుందాం

యోహాను 4:1-26 ని చదవండి.

- 15వ వచనంలో స్త్రీ ఏమి అడిగింది? *(జీవజలాలు కావాలని అడిగింది)*

ఈ స్థితిలో, చాలా మంది సువార్తికులు, వాళ్ళ అయ్యిపొంయింది అనుకుంటారు! ఆవ్యక్తి, జీవజలాలు అడిగాడని సంబరపడిపోతారు. కాని, సౌవార్తీకరణ ఈ విధంగానే ముగుస్తుందా? ఆ తరువాత యేసు ఏం చేశాడో మనం పరిశీలన చెద్దాం....

- 16వ వచనంలో యేసు ఏమని సమాధానమిచ్చాడు? (*వెళ్ళి, నీ భర్తను తీసుకుని రా)*
- ఆయన దీనిని ఎలా అడిగాడు?యేసు ఆ స్త్రీని అక్కడే, అప్పుడే ఎందుకు విశ్వాసముంచడానికి ఆహ్వానించలేదు?

సమరియ స్త్రీ, పాపుల ప్రార్ధన చేయడానికి నిజంగా సిద్ధంగా లేదని యేసు గ్రహించాడు., ఎందుకంటే ఆమె తన పాపపు స్థితి గురించి అవగాహన లోనికి ఇంకా రాలేదు. "జీవజలాల" కొరకు ఆమె కోరిక ఆమెకున్న శారీరక అవసరతను గురించి,

క్షమాపణ మరియు ప్రభువుగా దేవునిని అంగీకరించడానికి సంభంధించిన ఆత్మీయ అవసరతను గూర్చినది కాదు. ఆమె, యేసుని తన స్వంత రక్షకునిగా అంగీకరించ ముందు ఆమె తన పాపాన్ని గూర్చి ఆలోచించవలసిన అవసరత ఉంది.

ఈ ఉదాహరణలో, ఆ స్త్రీ, యేసుని ఇప్పుడే కలిసింది, కాని ఆమె తన జీవితంలో రక్షకుని యొక్క అవసరతను ఇంకా గుర్తించలేదు. ఆమె తన జీవితంలో క్షమాపణ కొరకు మరియు యేసుని తన ప్రభువుగా అంగీకరించడం అవసరం అని ఆమె అర్థం చేసుకొనుటకు ఆమె హృదయం అనే నేల ఇంకా సిద్ధపరచబడవలసిన అవసరత ఉంది.

***సహాయకునికి సూచనలు :*** *ఈ ప్రశ్నలు అడిగిన తరువాత, వ్యక్తులను ఒకటి లేదా రెండు అనుభవాలను పంచుకొనుమని అడగండి.*

- యేసుని అంగీకరించుటకు ఇష్టపడుతున్నట్లు అనిపించినప్పటికి, నిజంగా యేసు యొక్క అవసరత తమకున్నదని గ్రహించని వ్యక్తులను ఏప్పుడైనా మీరు కలిసారా?
- యేసును నమ్మడం, పరలోకానికి వెళ్ళడానికి ఒక మార్గం భావించినప్పటికి, వారి జీవితంలో పాపంలోనే కొనసాగే వ్యక్తులను మీరు ఎప్పుడైనా కలిసారా?
- ఈ వ్యక్తులు నిజంగా యేసును అంగీకరించారని నీవు నమ్ముతున్నావా? ఎందుకు లేదా ఎందుకు కాదు.?

**వ్యక్తిగత ప్రతి స్పందన:**

క్రీస్తుని వెంబడించుటలో మీ వ్యక్తిగత అనుభవాలను గూర్చి ఒకసారి ఆలోచించండి:

- యేసుని మీరు రక్షకునిగా అంగీకరించుటకు మీరు సిద్దపడుటకు ముందు, మిమ్మల్ని గూర్చి మరియు యేసును గూర్చి మీరు ఏం అర్థం చేసుకొన్నారు?

2వ పాఠ్యాంశంలోని నాటిక లోని నాలుగు పాత్రలను గూర్చి ఆలోచించండి:

- <u>మైఖేల్</u> యొక్క పాత్ర, ఈ కథలోని సమరయ స్త్రీ వలె ఉందని మీరు అనుకుంటారా? ఎందుకు/ఎందుకు కాదు?

గత పాఠ్యాంశంలో మీరు ప్రార్థించిన వ్యక్తులను జ్ఞాపకం చేసుకొనండి:

- మొదట వారి పేర్లను మరలా పిలువండి.
- మీరు యేసుక్రీస్తుని గూర్చిన సువార్తను వారితో పంచుకొన్నప్పుడు, మీరు యేసుని గూర్చిన సందేశాన్ని వారితో పంచుకొనక ముందు వారు అర్థం చేసుకొనవలసిన అవసరత ఉన్న కొన్ని అంశాలు ఏమిటి? *(ఈ ప్రశ్నకు చర్చను ప్రోత్సహించండి)*
    - o వారికి రక్షకుడు అవసరం
    - o వారు పాపులు
    - o ఇతర దేవుళ్ళు మన పాపపు స్థితిని క్షమించగలిగినంత శక్తిమంతులు కారు.

## చిన్న బృంద కార్యచరణ (3-5 వ్యక్తులున్న బృందాలు)

***సహాయకునికి సూచనలు :*** *మొదటి భాగాన్ని మీరు వివరించిన తరువాత, ఆ మూడు ప్రశ్నలను బృందాలు చర్చించుకొననివ్వండి. వారు సరిపడినంత సమయం తీసుకున్న తరువాత, వారికి ఒకటి లేదా రెండు నాటికలు సృష్టించమని చెప్పండి.*

మొదటగా, సమరయ స్త్రీ మీ పక్కింటి వ్యక్తి అని ఊహించండి! సౌవార్తీకరణ యొక్క ప్రాథమిక పనిముట్లు –ప్రార్థన, ప్రేమ కార్యాలు మరియు సత్య వాక్యాలను ఒకసారి జ్ఞాపకం చేసుకునండి. క్రీస్తు కొరకు ఈ స్త్రీని ప్రార్దనాపూర్వకంగా మరియు ప్రేమపూర్వకంగా ఎలా చేరుకోగలరు?

మీరు ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకుంటే, మనం 4వ పాఠ్యాంశంలో చేసిన పనిముట్ల జాబితాను చూసి అవి ఏమైనా ఇక్కడ ఉపయోగపడతాయేమో చూడడం సహాయకరంగా ఉంటుంది. <u>ఆమె తన పాపాన్ని గుర్తించలేదు మరియు తనకు రక్షకుడు అవసరం అని గ్రహించలేదు అన్న విషయాన్ని జ్ఞాపకం చేసుకొనండి.</u>

- మీరు ఎలా ఆమె కొరకు ప్రార్దిస్తారు?
- ఆమెతో సంభందాన్ని అభివృద్ధి పరచుకొనుటకు మరియు మాదిరికరమైన క్రైస్తవ్యాన్ని చూపుటకు మీరు ఏం చేస్తారు?
- మీరు దేని కొరకు వింటారు? మీరు ఏం అడుగుతారు? మీరు ఏం చెబుతారు?

రెండవదిగా, ఇప్పుడు మీ దగ్గర ఒక ప్రణాళిక ఉంది, దానిని కార్యచరణలో పెట్టండి. మీ సమాజంలో నిజంగా ఈ స్త్రీని కలిసినట్లు ఊహించుకొనండి. మీ ప్రణాళికను, ఆచరణలో పెట్టడానికి ఆమెను కొన్నిసార్లు కలిసినట్లు ఊహించండి.

**వారి స్పందనలను చెప్పుట :** వారి సంభాషణలను, తరగతి అంతటికి చూపమని కొంతమంది ఆహ్వానించండి. ఇంకా ఎక్కువ నాటికలు తరువాత చెద్దాం.

ఇప్పుడు, మనం కథను చదివినట్లయితే, యేసుతో ఆ కొద్ది సమయంలో ఆమె సిద్ధమయ్యిందని మనం చూస్తాం. యేసు ఎంతో జ్ఞానంతో సౌవార్తీకరణ ప్రక్రియ ద్వారా ఆమెను నడిపించాడు. ఆమెను రక్షించే వ్యక్తి యొక్క అవసరతను ఆమె చూడగలుగునట్లు సహాయపడునట్లు ఆయన ఆమెను ప్రశ్నలను అడిగాడు. ఆ బావి దగ్గర, యేసు చేసింది, అక్కడి సంస్కృతికి ఆశ్చర్యం కలిగించినప్పటికి, ఆమెకు పరిచర్య చేయుట ద్వారా తన పట్ల ఆయన ప్రేమను వెల్లడిపరిచాడు. ఆ తరువాత ఆయన సత్యవాక్యమును ఆమెకు భోధించాడు.

ఆ కథ చివరికి ఎలా ముగిసిందో చూద్దాము – యోహాను 4:39ని చదవండి

- ఏం జరిగింది? *(ఆ స్త్రీ <u>సాక్ష్యం</u> ద్వారా ఆ పట్టణంలోని చాలా మంది సమరయులు యేసునందు విశ్వాసముంచారు)*
- సువార్తికునిగా మారింది ఎవరు? *(ఆ స్త్రీ)*
- ఆమె యేసుని గూర్చి ఇతరులకు ఎలా చెప్పింది? *(ఆమె తన వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకొంది)*

ఇది నిజంగా చాలా అద్భుతం! సమరయ స్త్రీ యేసునందు విశ్వాసముంచింది, వెంటనే ఆమె సౌవార్తీకరణ పనిని ప్రారంభించింది: ఆమె ఇతరులకు తన సాక్ష్యాన్ని పంచుకుంది మరియు వారు విశ్వాసముంచారు! ఆమె ఫలాలను ఉత్పత్తి చేసింది.

- తరువాత ఏం జరుగబోతుందని మీరు అనుకుంటున్నారు?

## సిద్ధపరచబడిన నేల

సిద్ధపరచబడి, యేసుక్రీస్తుని రక్షకునిగా నిజంగా అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న హృదయాలను (నేలలను)చదువుదాము.

1. అపొ.కార్యములు 10:30-48 ని చదవండి : భక్తిపరుడును, శతాధిపతియునైన కొర్నేలి, అతని కుటుంబం క్రీస్తుని అంగీకరించారు.
2. అపొ.కార్యములు 8:26-40 : ఇథియోపియా నపుంసకుని మారుమనస్సు.

**పెద్ద బృంద కార్యచరణ**

- అపొస్తలులు శతాధిపతి దగ్గరకు ఎందుకు వెళ్ళారు? *(దేవుడు పంపాడు)*
- వారు సువార్త సందేశాన్ని "వినుటకు" వారిని ఎవరు సిద్దపరిచారు? *(దేవుడు, పరిశుద్ధాత్ముని ద్వారా వారి హృదయాలను సిద్ధపరిచాడు)*
- ఇతరు విశ్వాసులు వారి కొరకు ప్రార్థించారని, మాదిరికరమైన క్రైస్తవజీవితాన్ని కలిగివున్నారని, వారి పట్ల ప్రేమను చూపారని, యేసుని గూర్చిన సత్యాన్ని వారికి చెప్పి ఉంటారని మీరు అనుకుంటారా? *(చర్చించుటకు అనుమతించండి)*
- అపొస్తలులు సువార్తను చెప్పడానికి ముందు ప్రశ్నలు ఏమైనా అడిగారా లేక వెంటనే సువార్తను చెప్పారా? ( *వారు "నా కొరకు మనుష్యులను ఎందుకు పంపారు?" మరియు "నీవు చదివే దానిని నీవు అర్థం చేసుకోగలుగుతున్నావా?" అని అడిగారు)*
- ఈ ప్రశ్నలను అపొస్తలులు అడగవలసిన ప్రాముఖ్యత ఏమిటి? ( *ఈ వ్యక్తుల హృదయాలు సిద్ధపరచబడకపోతే, యేసుని గూర్చిన సత్యాన్ని అంగీకరించలేరని వారికి తెలుసు.)*

గమనించండి: ఈ ఇద్దరి వ్యక్తులలో, నేలను సిద్ధపరచడం సంపూర్ణమయ్యింది.! శతాధిపతి మరియు నంపుసకుల అధిపతి, వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించారు మరియు వారు సువార్తను పంచుకొనుటకు అపొస్తలులను ఆహ్వానించారు, వారు వచ్చి సువార్తను పంచుకొన్నారు! విత్తనం నాటబడింది, సువార్త అంగీకరించబడింది, మరియు యేసు నందు వారి విశ్వాసం వృద్ధి చెందడం ప్రారంభమయ్యింది.

ప్రజలు, యేసుని తమ రక్షకునిగా అంగీకరించడానికి ఆహ్వానించడానికి ముందు, మనం కొన్ని విషయాలను మన మనస్సులో ఉంచుకోవాలి.

**1. ప్రజలు చెప్పేది వినాలి :** వారు పాపులు అనే విషయం వారు అర్థం చేసుకున్నారా? వారికి ఒక రక్షకుడు అవసరం అన్న విషయం వారు అర్థం చేసుకున్నారా? వారి పాపాలకు వచ్చే శిక్షకు వారు పాత్రులు అనే విషయం వారు అర్థం చేసుకున్నారా?వారి స్థితిని మార్చుకొనుటకు వారికి వారుగా ఏమి చేసుకొనలేరని, వారు అర్థం చేసుకున్నారా? ఈ ప్రశ్నలకు అవును అనేది సమాధానం అయితే, వారు సువార్తకు సిద్ధంగా ఉన్నారని అర్థం. ఇది సహజంగా జరిగేది కాదు, ఇది పరిశు ద్ధాత్ముని శక్తి ద్వారా, సువార్త పని ద్వారా జరిగే కార్యం. (ఆయన శక్తి మనలో ఉంది). మీరు ఎవరితోనైనా పంచుకున్నప్పుడు, వారు సువార్తను వినడానికి సిద్ధపడే స్థానానికి వారిని తీసుకురావాలని, దేవుడు వారి జీవితాలలో పనిచేయాలని ప్రార్థించండి.

2. **ఓపికతో ఉండండి, ప్రార్థించండి మరియు పంచుకొనే అహ్వానం కొరకు అడగండి –** ఆత్మ మిమ్మును నడిపించునట్లు ప్రార్ధనలో సమయాన్ని గడపండి. ఆ వ్యక్తి సిద్ధంగా ఉన్నట్లయితే, వాళ్ళు పంచుకొనుమని లేదా చెప్పమని ఆహ్వానిస్తారు. కొన్ని సంధర్భాలలో, సువార్త చెప్పడానికి మీరే వారిని అడగవలసి ఉంటుంది.

**చిన్న బృంద కార్యచరణ :**

మీరున్న చిన్న బృందాలలో, మీరు ప్రార్థించే ఒక పక్కింటి వ్యక్తిని ఎన్నుకొనండి. ఈ ప్రశ్నలను వారితో చర్చించండి:

- మీరు ఎప్పుడు ప్రార్ధన చేస్తారు? మీరు ఏమని ప్రార్ధన చేస్తారు?

- వారికి ప్రేమను చూపించడానికి మీరు ఏం చేస్తారు?
- మీరు సత్యాన్ని ఎలా మాట్లాడుతారు?

**పెద్ద బృంద కార్యచరణ**

మీ సంఘం వారు సౌవార్తీకరణ పని చేస్తున్నారని ఊహించండి.: వారి కొరకు ప్రార్థించడం, వారి పట్ల ప్రేమను చూపడం, యేసుక్రీస్తుని గూర్చిన సత్యాన్ని మాట్లాడడం. వారు యేసుని గూర్చి తెలుసుకొనుటకు ఆసక్తి కలిగి ఉన్నారని ఊహిద్దాము:

- మీలో వారు ఏ విభిన్నతను గుర్తిస్తారు?
- ఏవిధమైన సమస్యలు, ఇబ్బందులు వారు మీతో పంచుకుంటారు?
- ఏవిధమైన ప్రశ్నలు వారు అడుగుతారు?

వారు ఎలా స్పందిస్తారో దానిని గూర్చి ఆలోచించండి:

- మీ క్రైస్తవ జీవిత విధానానికి మీరు ఏ కారణాలను చెబుతారు?
- మీరు లేఖనాల నుండి మరియు మీ వ్యక్తిగత అనుభవాల నుండి ఏ విధమైన ప్రోత్సాహాన్ని మీరు వారికి ఇస్తారు?
- వారు, రక్షకుని కొరకు వారి అవసరతను వారు నిజంగా గుర్తించారో లేదో అర్థం చేసుకొనుటకు మీరు వారిని ఏవిధమైన ప్రశ్నలు అడుగుతారు? (అపొస్తలులు, ఆ శతాధిపతిని, మరియు ఆ నపుంసకుల అధిపతిని వారు నేర్చుకున్నది, విన్నది లేదా వారు చదువుతున్నది వారు అర్థం చేసుకున్నారా అని అడిగిన సంగతిని గూర్చి ఆలోచించండి)

**చిన్న బృంద కార్యచరణ**

ఇప్పుడు, మీ పక్కింటి వ్యక్తి యొక్క నాటికను కలుపండి. ఈ మూడు భాగాలు దానిలో ఉండేలాగా మీరు జాగ్రత్త పడండి:

1. వారు మీలో ఒక విభిన్నతను గుర్తించారు అని చెబితే, ఆ విభిన్నతకు మీరు కారణాలు చెప్పాలి?
2. వారు కలిగి ఉన్న వ్యక్తిగత ఇబ్బందిని మీతో పంచుకున్నారు; మీరు వారికి బైబిల్ పరమైన ప్రోత్సాహాన్ని ఇవ్వండి లేదా వారు నమ్మేవి తప్పని ప్రేమతో సవాలు చేయండి.
3. యేసుని అంగీకరించడాన్ని గూర్చి వారు మిమ్మల్ని ప్రశ్న అడిగారు; వారు నిజంగా, రక్షకుని యొక్క అవసరతను అవసరతను అర్థం చేసుకున్నారో లేదో వారు అర్థం చేసుకోనునట్లు వారిని ప్రశ్నలు అడగండి.

**నేర్చుకున్న విషయాలను చెప్పుట –** *వారి సంభాషణను తరగతి అంతటికి చూపించమని కొంతమందిని ఆహ్వానించండి.*

- వీటిలో ఏది కష్టమైన భాగమని మీరు అనుకుంటారు?
- దేనిని గూర్చి గోప్యతను కలిగి ఉండాలని మీరు భావిస్తారు?

కష్టమైన భాగాలను ఎలా చేయాలో అందరూ కలిసి చర్చించండి.

దేవుడు మన ప్రయాసములన్నింటిని ఉపయోగించుకుంటాడని గుర్తుంచుకొనండి.మనం సౌవార్తీకరణను సాధన చేసిన కొలది, అది అంత సహజంగా మారుతుంది.

## ముగింపు

ప్రజలు, వారి జీవితాలలో రక్షకుని యొక్క అవసరతను గూర్చి స్పష్టంగా అర్థం చేసుకొనకపోయినప్పుడు, వారు యేసు సిద్ధంగా లేరని అర్థం! మన సౌవార్తీకరణ పని, ఇతరులు తమ వ్యక్తిగత జీవితాలలో సువార్త సత్యం యొక్క అవసరతను అర్థం చేసుకొనుటకు సిద్ధపరుస్తుంది.

ప్రశ్నలను అడగడం, వినడం, ప్రోత్సహాన్ని, సత్యాన్ని మాట్లాడడం మరియు మన వ్యక్తిగత సాక్ష్యాలను సాధన చేయడం, పరిశుద్ధాత్మునితో కలిసి, ఇతరుల హృదయాలను యేసుని అంగీకరించునట్లు సిద్ధపరుచుటకు పనిచేస్తుంది.ప్రార్థన, ఇతరులు మరింతగా వినడానికి ఎప్పుడు సిద్ధంగా ఉన్నారో అర్థం చేసుకోనునట్లు చేస్తుంది. మనం ప్రార్థనలో ఉన్నట్లయితే, ఆత్మ మనం సరైన పనులు చేయడానికి మరియు సరైన సమయంలో సరైన విషయాలు మాట్లాడుటకు మనలను సిద్ధపరుస్తుంది.ఆయన శుభ్రం చేసే పనిని, హృదయాలను తెరిచే పనిని, మరియు పోషణను మన ద్వారా చేస్తాడు.

### చిన్న బృంద చర్చ

- మీరు ఎవరి కొరకు ప్రార్థన చేస్తున్నారో, వారి పట్ల ప్రేమ చూపుటకు లేదా సత్యాన్ని తెలుపుటకు ఈ వారం ఏం చేస్తారు?
- ఇద్దరిద్దరుగా లేదా చిన్న బృందాలుగా గాని మీరు సువార్తను ప్రకటించే వ్యక్తుల కొరకు ప్రార్థించండి.

## పాఠ్యాంశం 7 : సౌవార్తీకరణ విత్తనాలను నాటి & జీవాన్ని తీసుకొస్తుంది

**ముఖ్య ఆలోచనలు**

- ఎవరైనా ఒక వ్యక్తి యేసుని రక్షకునిగా అంగీకరించినప్పుడు, అది ఒక విత్తనం జీవంలోనికి వచ్చినట్లు అర్థం!
- యేసుని రక్షకునిగా అంగీకరించడమంటే అర్థం, వారి జీవితం మొత్తాన్ని యేసు యొక్క అధికారానికి ఇవ్వడం.
- ఒక వ్యక్తిని, యేసు ప్రభువుని రక్షకునిగా అంగీకరించుటకు ఆహ్వానించడం, సౌవార్తీకరణలో ఒక భాగం.
- కేవలం దేవుడు మాత్రమే నూతన జీవితాన్ని తీసుకురాగలడు!

**అవసరమైన మెటిరీయల్స్**

- దృశ్యమాలిక – నాటిక : విత్తనాలు వేయుట (నాటుట)
- వైట్‌బోర్డు/ఫ్లిఫ్ చార్టు/పోస్టర్ పేపర్
- మార్కర్లు

**పరిచయం**

గత పాఠ్యాంశంలో, సిద్ధపరచబడిన నేలను ఎలా గుర్తించాలో మనం పరిశీలన చేశాము. అది విత్తనాలు నాటే తరువాతి పనికి మనలను సిద్ధపరచుటకు చాలా ప్రాముఖ్యం.విత్తువాని ఉపమానంలో, విత్తనం సువార్తకు సాదృశ్యంగా ఉంది అని జ్ఞాపకం చేసుకొనండి. ఈ సువార్త, యేసు ఎవరో, మరియు ఆయన మన కొరకు ఏం చేశాడో అన్న దాన్ని గూర్చిన వార్త. మీకు ఇప్పటికే సువార్త సందేశం తెలుసు. ఈరోజు, ఆ సువార్తను బిగ్గరగా చెప్పడం సాధన చేద్దాం.

**విత్తనాలు నాటడం**

**పెద్దబృంద కార్యచరణ –** నాటిక : విత్తనాలు నాటడం

*సహాయకునికి సూచనలు : 3వ పాఠ్యాంశంలో ఉన్న వ్యక్తులను మీరు ఉపయోగించుకోవచ్చు లేదా ఇద్దరు కొత్త వ్యక్తులను ఎన్నుకొనండి.*

**సువార్తికుడైన జేమ్స్:** ఇప్పుడు నేను నేలను సిద్ధపరచుట గురించి, నేల ఎప్పుడు సారవంతముగా ఉంటుందో గ్రహించుటను గూర్చి కొంతవరకు నాకు అర్ధమయ్యింది. మరి విత్తనాలను నాటడానికి వెళ్ళవచ్చా?

**రైతు గారైన పేతురు : :** అవును! విత్తనాలు నాటడం అనేది, రైతుకి నిరీక్షణనిచ్చే సమయం! విత్తనాన్ని నాటటం అంటే, భూమిని తవ్వి దానిలో విత్తనాన్ని పెట్టి, మట్టితో కప్పివేయాలి అని మనకు తెలుసు. విత్తనం, నేలతో సంపూర్ణంగా సంభంధాన్ని కలిగి ఉండాలి. తరువాత, నేలను తడిపినప్పుడు, భూమిలో ఉన్న తేమ మరియు పోషకాలు, నిర్జీవంగా ఉన్న విత్తనాన్ని జీవం లోనికి తీసుకోస్తాయి. దీనిని మొలకెత్తడం అంటాము.

**సువార్తికుడైన జేమ్స్:** అది ఒక అద్భుతం!

**రైతు గారైన పేతురు :** ఇది నిజంగా అద్భుతమే! మనం మొలకెత్తడాన్ని చూడలేము ఎందుకంటే, ఇదంతా భూమిలోపల జరుగుతుంది, కాని ఒక చిన్న మొలక భూమిని చీల్చుకుంటూ, బయటకు వస్తుంది, అప్పుడు మనం ఆ అద్భుతానికి రుజువుని చూస్తాము.: మొక్క ఎదుగుతుంది! ఇది జీవంతో ఉంది!

ఒక వ్యక్తితో మనం సువార్తను పంచుకున్నప్పుడు, మనం విత్తనాలు చల్లినట్లు అర్థం. ఇది చాలా ఉత్తేజితమైంది. మనం సువార్తను స్పష్టంగాను, ఖచ్చితంగాను చెప్పడం చాలా ప్రాముఖ్యం. మీరు దీనిని ఇంతకు ముందు ఎప్పుడు దీనిని చేయకపోయినట్లయితే, ఈరోజు ఎలా చేయాలో నేర్చుకుని సాధన చేసే అవకాశాన్ని పొందండి.

## సువార్తను పంచుకోవడం సాధనం చేయాలి:

సువార్తను పంచుకోవడం, ఇతరుల హృదయాలను సిద్ధపరచమని దేవుని అడుగుతూ ప్రార్ధన చేయడంతో ప్రారంభం అవుతుంది మరియు ఆయన మన ద్వారా మాట్లాడతాడు.

***సహాయకునికి సూచనలు:*** *ఇక్కడ కొద్ది సమయం ప్రార్ధన కొరకు ఆగండి. దేవుడు, ఇతరులు యేసుని గూర్చిన విని, అంగీకరించునట్లు, వారి హృదయాలను సిద్ధపరచాలని మరియు సువార్త యొక్క సత్యాన్ని ధైర్యంగాను మరియు ఖచ్చితంగాను చెప్పగలుగుటకు సరైన మాటలను మనకు ఇచ్చునట్లు ప్రార్ధించండి లేదా ఎవరినైనా ప్రార్ధించమని అడగండి.*

ఇప్పుడు, ఇతరులతో మాట్లాడవలసిన మూడు ప్రాముఖ్యమైన విషయాలను గూర్చి మాట్లాడుకుందాం.

***సహాయకునికి సూచనలు:*** *ఈ అంశాలను మనం సృష్టి ప్రారంభం, పతనం మరియు 3చెడిపోయిన సంభందాలతో – దేవుడు: మనిషి, మనిషి:మనిషి, దేవుడు : సృష్టి గూర్చిన విషయాలను మనం మాడ్యూల్ 1లో చూశాము. ఈ భాగంలోని బైబిల్ కథతో మీరు సుపరిచితులుగా లేరని అనుకుంటున్నట్లయితే, లేదా మొత్తం కథను మర్చిపోయినట్లయితే, అప్పుడు కొంత సమయం తీసుకుని పున:సమీక్షించండి. మీరు మాడ్యూల్ 1లోని మొదటి రెండు దృశ్యమాలికలను ఉపయోగించవచ్చు: సృష్టి మరియు పతనం లేదా వాటికి సంభంధించిన కాపీలు మీ దగ్గర ఏమి లేకపోయినట్లయితే, మీరు వాటిని బోర్డుపైన గీయండి. అవి దేనిని సూచిస్తున్నాయో వారిలో ఎంతమంది జ్ఞాపకం చేసుకోగలరో చూడండి.*

**1. మన పాడైన/చెడిపోయిన ప్రారంభం:** మనం దీనిని పంచుకుంటున్నప్పుడు, యేసు లేకుండా మనం నిత్యత్వంలో పాపం కారణంగా దేవుని నుండి ఎడబాటుని అనుభవిస్తాం అనే విషయాన్ని ప్రజలు అర్ధం చేసుకొనుటకు మనం సహాయం చేయాలి. మనం పాపపు స్థితిలో, అపరాధ భావనలో, సిగ్గులో, భయంలో మరియు మంచి కార్యాలతో, మతపరమైన పద్ధతులతో చెడు పనులను బాలన్స్ చేసే భావనలో మనం విడువబడినాము.

ఇక్కడ కొద్ది సమయం వేచి ఉండి, దీనిని మనం మన స్వంత మాటలలో ఎలా వివరించాలో సాధన చేద్దాం.

- మన సమాజాల్లో,సాధారణంగా ఏఏ విషయాలలో కృంగిపోయి ఉంటారు?
- ప్రజలు, పాపం అంటే సరైన విధానంలో అర్ధం చేసుకుంటారా? వారు అర్ధం చేసుకొనకపోతే, వారు అర్ధం చేసుకొనగలుగునట్లు మనం ఎలా సహాయం చేయగలము?
- ఈ పాపాలు, ప్రజల జీవితాలు ప్రభావితం చేసే కొన్ని ప్రత్యేకమైన మార్గాలు ఏమిటి?ఉదాహరణకు, వారు ఆత్మలను శాంతిపజేయడానికి ధనాన్ని లేదా వస్తువులను వాడుతున్నారా? వారి కుటుంబాలు విడిపోయాయా?
- మన సమాజంలోని, వ్యక్తులకు, సువార్త సందేశాన్ని స్పష్టంగా ఎలా వివరించగలము? (2–3 వాక్యాలలో) (ఒకటి రెండు ఉదాహరణలను చెప్పమని అడగండి లేదా ఒక ఉదాహరణను వివరించండి)

### చిన్న బృంద కార్యచరణ

చిన్న బృందాలలో, మా స్వంత మాటలలో మన పాడైన ప్రారంభం యొక్క ఆలోచనను పంచుకోవడం సాధన చేయడం (2–3 వాక్యాలలో)– ఏదైనా ఒక అననుకూల ఫలితాన్ని మరియు పతనమైన స్థితి యొక్క పేర్లు చెప్పండి. బృందంలోని ప్రతి ఒక్కరు

ప్రయత్నించాలి, అప్పుడు మీ స్వంత సమాజాలలో ఇతరులతో పంచుకొవడానికి మీరు మరింత ఉత్తమంగా సిద్ధపడగలరు.

**చర్చించిన విషయాలు చెప్పుట** *(మన సమాజాలలోని పతనం మరియు ప్రతికూల ప్రభావాలను గూర్చి పంచుకొనమని 1-2 వాలంటీర్లను అడగండి)*

**2. విమోచన ప్రణాళిక :** శుభవార్త!! మన పతన స్థితి నుండి మనలను రక్షించడానికి దేవుడు రక్షణ ప్రణాళికను దేవుడు ఏర్పాటు చేశాడు. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు సిలువ మరణం ద్వారా మన చెడ్డపనులన్నింటికి అంతిమ అర్పణగా దేవుడు తన కుమారుడిని తానే పంపాడు. పాపాన్ని మరియు మన పతనాన్ని ఓడించడానికి ఆయన మరణాన్ని గెలిచి తిరిగి లేచాడు.

ఇది యేసు క్రీస్తు యొక్క శుభవార్త. మనకొక ఎంపిక చేసుకొనే అవకాశం ఉంది: మనం మన పాపం నుండి, పాప పర్యవసానం నుండి మనం రక్షించబడుటకు, మనం ఖచ్చితంగా యేసు ప్రభువు యొక్క అధికారం క్రిందకు రావాలి. మనం మన జీవితమంతా ఆయనకు సమర్పించుకోవాలి మరియు చెల్లించాల్సిన వెల అధికమైనప్పటికిని ఆయన మార్గాలను వెంబడించుట.

దీనిని మనం సులభంగా ఎలా వివరించాలి?

- మన సమాజంలోని వ్యక్తులు, యేసు ఎవరో అర్థం చేసుకోగలరా? యేసుని వారికి స్పష్టంగా ఎలా వివరించగలము?
  - పాపం లేకుండా జీవించిన, మన పాపాలకు వెల చెల్లించడానికి చనిపోయిన దేవుని కుమారుడు.
- యేసుని వెంబడించుట వలన వచ్చే కొన్ని ఆశీర్వాదాలు ఏమిటి?
  - మన పాపాలకు క్షమాపణ
  - షరతులు లేని దేవుని ప్రేమ
  - ఈ భూమిపై దేవుని యొక్క సన్నిధి మరియు నడిపింపు.
  - దేవునితో నిత్యము జీవించే అవకాశం

- మనం చెల్లించవలసిన మూల్యం ఏమిటి?
  - మన జీవితమంతటితో దేవునికి విధేయత చూపాలి.
  - ఆత్మలను వెంబడించడం, మాంత్రికుల దగ్గరకు వెళ్ళడం విడిచిపెట్టాలి.
  - మన కుటుంబ సభ్యులు లేదా ఇతరులు ఏకీభవించక పోయినా మనం ఆయనను వెంబడించుటకు ఇష్టపడాలి.

***సహాయకునికి సూచనలు:*** *రక్షణ ప్రణాళికను మరియు యేసు మన రక్షకుడనే శుభవార్తను 2-3 మాటలలో చెప్పడం వివరించాలి.*

## చిన్న బృంద కార్యచరణ

చిన్న బృందాలలో, యేసుక్రీస్తు మన రక్షకుడనే సువార్త యొక్క రక్షణ ప్రణాళికను మీ స్వంత మాటలలో సాధన పంచుకోవడం సాధన చేయాలి. (2-3 వాక్యాలలో) - సులభంగా యేసుని గూర్చి, యేసుని వెంబడించుట ద్వారా వచ్చే ప్రయోజనాలను మరియు చెల్లించవలసిన మూల్యాన్ని పంచుకొనండి. బృందంలోని ప్రతి వ్యక్తి ఖచ్చితంగా ప్రయత్నించాలి, అప్పుడు మీరు మీ సమాజాలలో ఇతరులకు సువార్తను పంచుకొనుటకు సిద్ధపడగలరు.

**చర్చించిన విషయాలను చెప్పుట** *(1-2 వాలంటీర్లు 2-3 మాటల్లో రక్షణ ప్రణాళికను పంచుకోవాలి)*

**3. మీ సాక్ష్యం:** 2వ పాఠ్యాంశంలో మన సాధన చేసినట్లుగా, మీరు రక్షించబడిన మీ వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవాలి. మన సాక్ష్యం ఎంతో ప్రాముఖ్యమైనది ఎందుకంటే, ఇది దేవుడు మనలను పడిపోయిన స్థితిలో విడిచిపెట్టడు, కాని మన జీవితాలు మరియు మన క్రియలు చాలా విభిన్నం ఎందుకంటే, మనం క్రీస్తులో నూతన జీవితాన్ని కలిగి ఉన్నాము.మన విశ్వాసం వలన ఎదురయ్యే అవరోధాల గురించి మనం ఖచ్చితంగా వివరించాలి. యేసుని అంగీకరించడం అనేది పరలోకానికి మార్గం మాత్రమే కాదు కాని ఇది జీవిత మార్పు చెందిన అనుభవం.

ఈ రోజు మన ప్రయోజనార్ధం, మీ సాక్ష్యమును క్లుప్తముగా మూడు వాక్యములలో పంచుకొనండి:

- యేసుని నేను కలవక ముందు, <u>(యేసుని నమ్మక ముందు మీ జీవితం యొక్క ఒక సత్యాన్ని వివరించండి)</u>
- యేసుని నేను అంగీకరించిన దగ్గర నుండి, <u>(మీ జీవితంలో మార్పు చెందిన విషయాన్ని వివరించండి)</u>
- నేను వీటిని విడిచిపెట్టాను, <u>(మీరు ఎదుర్కొన్న ఒక్క అటంకాన్ని లేదా మీరు విడిచిపెట్టాలనుకున్న మీ వ్యక్తిగత విషయాన్ని వివరించండి)</u>

***సహాయకునికి సూచన*లు**: వీటిని వైట్ బోర్డుపైనగాని లేదా పోస్టర్‌పైనగాని రాయండి. ఈ క్రింది వాక్యాలను వారు ఎలా నింపగలరో కొన్న ఉదాహరణలను రాయమని వారిని అడగండి.

**ఒక భాగస్వామితో..**

మీ భాగస్వామితో, ప్రతి వాక్యానికి మీరు ఏం చెబుతారో చర్చించండి, తరువాత ఒకరితో ఒకరు చెప్పుకుంటూ దానిని సాధన చేయండి.ప్రతి ఒక్కరు రెండుసార్లు దీనిని సాధన చేయండి.

అద్భుతం! స్పష్టమైన పదాలతో మన సాక్ష్యాన్ని పంచుకోవడం సాధన చేసిన కొలది, అది అంత సహజంగా మారుతుంది.

**చిన్న బృంద కార్యచరణ (2-3 వ్యక్తులు)**

ఇప్పుడు, వీటినన్నిటిని ఒకటిగా కలుపుదాము. మనం సువార్తను చెప్పాలి అనుకున్నప్పుడు, మనం మూడు విషయాలు చెప్పాలి అనుకోవాలి. – విరువబడిన స్థితి మరియు దాని ఫలితాలు, పర్యవసానాలు, దేవుని యొక్క రక్షణ ప్రణాళిక, మరియు మన సాక్ష్యం. చిన్న బృందాలలో, ఈ మూడు అంశాలకు అనుగుణంగా సువార్తను చెప్పడం మనం సాధన చేయాలి(ప్రతి దానికి 2-3 వాక్యాలు), అప్పుడు, మీ సమాజంలో ఉన్న ఇతరులకు సువార్త పంచుకొనుటలో ఉత్తమంగా సిద్ధపడగలుగుతారు.

1. మన పతన స్థితి *(2-3 వాక్యాలు)*
2. దేవుని రక్షణ ప్రణాళిక *(2-3 వాక్యాలు)*
3. మీ వ్యక్తిగత సాక్ష్యం *(3 వాక్యాలు)*

***సహాయకునికి సూచనలు:*** *గదిలో ఎక్కడో ఒక దగ్గర ఈ మూడు అంశాలు అందరికి కనబడేలా ఉంచండి. ఈ పనిని పూర్తి చేయడానికి విధ్యార్థులు వారి స్వంత మాటలను వాడమని ప్రోత్సహించండి.*

**చర్చించిన విషయాలు చెప్పుట –** ఒకరు లేదా ఇద్దరు విద్యార్థులను ముందుకు వచ్చి తరగతి అంతటికి, వారి సులభమైన సువార్త వివరణ పంచుకొనమని ఆహ్వానించండి.(1-3 అడుగులు)

అద్భుతం! సువార్తను వివరించడం సాధన చేయడం చాలా ప్రాముఖ్యం, ఎందుకంటే అలా చేస్తే అవకాశం వచ్చినప్పుడు సువార్తను పంచుకొనుటకు మనం సిద్ధంగా ఉంటాము. అయితే మీకు అవకాశం వచ్చినప్పుడు, మనం ఈ రోజు చేసిన దానికంటే ఎక్కువగా మీరు చేయాలి. కాని, ఈ ఉదాహరణ/ అభ్యాసం మీరు సువార్త సందేశంలో ప్రధాన ప్రాముఖ్యమైన అంశాలపై దృష్టిని కేంద్రికరించుటకు సహాయపడుతుంది.

## అంగీకరించుటకు ఆహ్వానం

ఇదే విధముగా, ఎవరైనా వారి జీవితాన్ని సంపూర్ణంగా యేసుకి ఇవ్వడానికి సిద్ధంగా లేకపోయినట్లయితే, వారు క్రీస్తులో జీవంలోనికి రాలేరు. యోహాను 12:24 లోని మాటలను ఒకసారి విందాము:

"గోధుమ గింజ భూమిలో పడి చావకుండిన యెడల అది ఒంటిగానే ఉండును; అది చచ్చిన యెడల విస్తారముగా ఫలించును"

బైబిల్ చాలా స్పష్టంగా ఉంది. యేసుకి మనలను సమర్పించుకొనుటకు మన పాత జీవితం విషయంలో చావాలి లేదా మనం ఆయనను అంగీకరించుటకు సిద్ధంగా లేకుండా ఉండాలి. ఎందుకంటే ఇది అంత ప్రాముఖ్యమై విషయం, ఒక అవిశ్వాసి, యేసుకు తన జీవితాన్ని సమర్పించుకొవడంలో ఏం ఉంటుందో అర్ధం చేసుకోవాలి:

1. **యేసు రక్షకుడని ఒప్పుకోవడం** – మిమ్మల్ని ఆయన ఒక్కడు మాత్రమే రక్షించగలడు
2. **యేసు క్రీస్తుని ప్రభువుగా అంగీకరించండి** – మీ జీవితంలోని సమస్తముపైన ఆయన అధికారమునకు సమర్పించుకొనండి, మీ పట్ల ఆయన చిత్తానికి విధేయత చూపండి, నమ్మండి.
3. **పశ్చాత్తాపపడండి** – ఆయనను సంతోషపెట్టనిది ఏదైనా దాని నుండి తొలగిపోవడానికి ఇష్టపడండి. ఆయన సహవాసంలో మీరు ఎదుగుతూ ఉండగా ఆయన తన చిత్తాన్ని మీకు బయలు పరుస్తాడు.

ఈ మూడు అంశాలను నాతో చెప్పండి : రక్షకుడు, ప్రభువు, పశ్చాత్తాపం

***సహాయకునికి సూచనలు:*** *దీనిని పలుమార్లు చేయండి. తరగతిని రెండుగా విభజించి, ఒక ప్రక్కవారు దీనిని చెబితే, రెండవ పక్క వారు పలుమార్లు చెప్పాలి. లేదా మొదట మెల్లగా చెప్పి, తరువాత కాస్త బిగ్గరగా, తరువాత ఇంకాస్త బిగ్గరగా, చివరకు మరింత బిగ్గరగా చెప్పండి.*

*ఎవ్వరైనా యేసు ప్రభువుని అంగీకరించాలి అనుకుంటే, వారు ఈ మూడు పనులు చేయవలసిన అవసరత ఉంది.*

## పెద్ద బృంద కార్యచరణ

ఇప్పుడు, మీ చిన్న బృందాలలో, మీరు ప్రార్ధించిన వ్యక్తి, యేసుని అంగీకరించుటకు తనకు సహాయం చేయమని అడిగాడని ఊహించండి. వారిని అడుగుతూ సాధన చేయండి:

- **గ్రహించుట** – నీకు ఒక రక్షకుని అవసర ఉంది అని, ఆ రక్షకుడు యేసు నీ పాపముల నుండి రక్షించగలిగిన ఒకే వ్యక్తి అని నీవు నమ్ముతున్నావా
- **పశ్చాత్తాపపడి & అంగీకరించడం** – యేసు మీ జీవితంలోని ప్రతి విషయంలో ప్రభువుగా ఉండడానికి ఇష్టపడుతున్నారా? మీరు మీ జీవితమంతటిని దేవునికి సమర్పించి, ఆయనకు విధేయులై జీవించుటకు ఇష్టపడుతున్నారా? మీరు పశ్చాత్తాపపడ్డారా? వేటి వేటిని మీరు విడిచిపెట్టాలో తెలుసుకున్నారా?

- **నిలిచివుండుట –** దేవుడు మీ జీవితాన్ని మార్చుటకు ఇష్టపడుతున్నారా?యేసులో మీ నూతన విశ్వాసాన్ని ఇతరులతో పంచుకోవడానికి సిద్ధంగా ఉన్నారా?

చాలా మంచిది! మీరు ఇతరులను యేసుని అంగీకరించుటకు ఆహ్వానించడానికి సిద్ధంగా ఉన్నారు. మనం హృదయమందు విశ్వసించి, నోటితో ఒప్పుకోవాలని బైబిల్ మనకు గుర్తు చేస్తుంది(రోమా 10:10,13). ఎవరైనా యేసుని అంగీకరించడానికి సిద్ధంగా ఉన్న వ్యక్తితో కలిసి ప్రార్ధన చేయడానికి మీరు సిద్ధంగా ఉందునట్లు, సాధన చేయడానికి ఇక్కడొక మాదిరి ప్రార్ధన ఇవ్వడమైంది.

"యేసు ప్రభువా, మీరు ఇచ్చిన నిత్యజీవ బహూమానాన్ని బట్టి నీకు వందనాలు. నేను పాపినని, నా పాపాన్ని తీసివేసుకోవడానికి నాకునేనుగా ఏమి చేయనేనని నాకు తెలుసు. నీవు నన్ను ఎంతగానో ప్రేమించి, నా పాపాలను క్షమించి, నీతో నిత్యజీవం కలిగి ఉంటాననే నిరీక్షణనిచ్చుటకు, నా కొరకు చనిపోయి, సమాధి నుండి తిరిగిలేచావని నేను నమ్ముతున్నాను. నా పాప క్షమాపణ కొరకు మరియు నా రక్షణ కొరకు నీ ఒక్కడి యందే నమ్మకముంచుతున్నాను.నా జీవితం మొత్తం నీకు సమర్పించి, నా జీవితాన్ని సంపూర్ణంగా నీకు ఇచ్చి, నా జీవితం పైన పూర్తి అధికారాన్ని మీరు తీసుకొనుమని అడుగుతున్నాను. నన్ను క్షమించి,నన్ను నీ కుమారునిగా/కుమార్తెగా చేసుకున్నందుకు నీకు వందనాలు! ఆమెన్.

**చిన్న బృంద కార్యచరణ**

చివరకు, నూతనంగా యేసుని అంగీకరించిన విశ్వాసితో కలిసి ప్రార్థించుట సాధన చేయండి. ఈ రోజు మనం నేర్చుకున్న అంశాలన్ని ప్రార్ధనలో ఉండేలా చూసుకొనండి : మన పతనస్థితి, కృంగిన స్థితి, యేసు మరణం మరియు పునరుత్థానం, పశ్చాత్తాపం, క్షమాపణ మరియు నిత్యజీవం!

మనం రక్షించబడినప్పుడు దేవదూతలు ఆనందించిన సంగతి తెలిసిన వారిమిగా, నూతన విశ్వాసి విషయమై దేవదూతలో కలిసి మనం ఆనందించగలము. (లూకా 15:10)

**పెద్ద బృంద కార్యచరణ**

దేవుడు మీ ద్వారా మీ సమాజంలో చేస్తున్న కార్యాలను బట్టి కీర్తనలతో దేవునిని ఘనపరచి, స్తుతించండి.

**వ్యక్తిగత అన్వయం – ఒక భాగస్వామితో పంచుకొనండి**

మీరు సువార్త సందేశాన్ని మరియు మీ వ్యక్తిగత సాక్ష్యాన్ని పంచుకొనుటను సాధన చేయడానికి, ఒకరు లేదా ఇద్దరితో కలిసి ఒక ప్రణాళికను సిద్ధ పరచండి.ఇలా సాధన చేయడం, ఇతరులతో సువార్తను పంచుకోవడం మరింత సహాజంగా మారుతుంది, తరువాత ఇతరులతో పంచుకోవడానికి సహాయపడుతుంది. మీరు ఎవరితో సాధన చేయాలో ఇప్పుడే నిర్ణయించుకొనండి. మొదటగా సాధన చేసే సమయాన్ని మీరు నిర్ణయించుకొనండి, అప్పుడు మీరు మీ ప్రణాళికతో ముందుకు వెళ్ళగలుగుతారు.

మీ ప్రణాళికను మీ భాగస్వామితో పంచుకొని, ఇద్దరు కలిసి ప్రార్ధన చేయండి.

**కేవలం దేవుడు మాత్రమే నూతన జీవితాన్ని సృష్టించగలడు.**

1 కొరింధి 3:5-9 ను చదవండి.

నమ్మిన వారికి దేవుని నుండి నూతన జీవితం వస్తుంది అని బైబిల్ చాలా స్పష్టంగా చెబుతుంది.కేవలం ఆయన మాత్రమే ఒక వ్యక్తి నూతన జీవితాన్ని అనుభవించునట్లు చేయగలడు. కాని, మన ప్రయాస పరిశుద్ధాత్మునితో కలిసి అవిశ్వాసుల జీవితాలలో నూతన జీవితాన్ని తీసుకొస్తుంది అని బైబిల్ స్పష్టంగా చెబుతుంది! మనం "క్రీస్తుతో జతపనివారమని" బైబిల్ చెబుతుంది.పలు కొరింథీయులకు చెబుతున్న ఈ మాటలు ఒకసారి వినండి.

***సహాయకునికి సూచనలు***: మీరు 1 కొరింథి 3:5-9 లేఖన భాగాన్ని, పౌలు, అపొల్లో పేర్లు ఉన్న చోట విద్యార్థుల పేర్లు పెట్టి మరలా చదివించవచ్చు.ఉదాహరణకు, జోసెఫైన్ ఎవరు? స్టీవెన్ ఎవరు? పరిచారకులే కదా?

నిరంతర సువార్త పని కొరకు మన పిలుపునకు మనం విధేయులముగా ఉండునట్లు, దేవుడు సహాయం చేయాలని బృందమంతా కలిసి ప్రార్దన చెద్దాము మరియు మనం ఈ పనిలో భాగస్వాములం అవడానికి, తన మహా కృపచేత మనల్ని దేవుడు రక్షించాడని మనం ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

## ముగింపు

యేసు క్రీస్తును గూర్చిన సువార్త పంచుకొనుట చేత మనం విత్తనాలు నాటినప్పుడు, నిజంగా నూతనజీవాన్ని తీసుకొని వచ్చే,ఒక పనిలో మనం భాగస్తులమవుతున్నాం. మనం, సువార్త సందేశాన్ని మరియు యేసుని వెంబడించుటకు మనం చెల్లించవలసిన మూల్యాన్ని స్పష్టంగా అర్థం చేసుకుని, వివరించడం చాలా ప్రాముఖ్యం.

ఒక విత్తనం, మనం కనబడకుండా జీవంలోనికి వచ్చినట్లు, పరిశుద్ధాత్ముడు కూడా నూతన విశ్వాసి హృదయంలో సత్యాన్ని జీవంలోనికి తీసుకుని వస్తాడు. విత్తనాలు మొలకత్తడం కొరకు వేచి చూసే రైతు వలె, మన పని కూడా నిరంతర సౌవార్తీకరణ పని ద్వారా ప్రజల యొక్క హృదయాలనే భూమిని సాగుచేయాలి.

కేవలం దేవుడ మాత్రమే నూతన జీవాన్ని ఇస్తాడు! క్రీస్తుతో జత పనివారమిగా ఉండడం ఎంత గొప్ప ఘనత!

# పాఠ్యాంశం 8 : యేసునకు సమస్తాన్ని ఇవ్వడం

**ముఖ్య ఆలోచనలు**

- క్రైస్తవుడవ్వడం అంటే, మన జీవితంలోని ప్రతి విషయాన్ని సంపూర్ణంగా సమర్పించడం.
- యేసు యొక్క సువార్తను అంగీకరించుటకు మనం కొన్ని ఆటంకాలు ఎదుర్కొవాలి.
- యేసును వెంబడించాలంటే, ఇతర విషయాలను నమ్మడం కాకుండా, ఆయనను సంపూర్ణంగా నమ్మాలి.

**అవసరమై మెటిరీయల్స్**

- వైట్‌బోర్డు / ఫ్లిఫ్‌చార్టు / పోస్టర్ పేపర్
- మార్కర్లు

**పరిచయం**

ఇతరులను యేసుని తమ స్వంత రక్షకునిగా అంగీకరించుటకు ఆహ్వానించినప్పుడు, క్రైస్తవునిగా మారడం అంటే ఏమిటో మనం స్పష్టంగా వివరించాలి.సమరియ స్త్రీ వలె చాలామంది జీవజలాలు కావాలని కోరుకుంటారు, కాని వారు వారి జీవితాలను మార్చుకోవడానికి ఏమాత్రం ఇష్టపడరు.ఇది మారడం కాదు. యేసుని రక్షకునిగా స్వీకరించడం అంటే, ఆయన ప్రేమైక అధికారం క్రిందకు మన సంపూర్ణ జీవితాన్ని తీసుకురావడం!

ఒక విత్తనం మంచినేలతోను మరియు నీటితోను కలిస్తే ఏమవుతుందో ఒకసారి జ్ఞాపకం చేసుకొనండి. నిర్జీవంగా ఉన్న విత్తనం జీవం లోనికి వస్తుంది! కొన్నిసార్లు యేసు యొక్క సువార్త మొలకెత్తదు; కొంతమంది సువార్త యొక్క కొంత భాగం మాత్రమే అంగీకరిస్తారు, అంతా కాదు.

**యేసు యొక్క ప్రభుత్వానికి సమస్తాన్ని అప్పగించడం**

**పెద్ద బృంద కార్యచరణ**

ఆసియా లోని ఒక మిషనరీని గూర్చిన కథను విందాము

**ఒక యవ్వనస్తుడైన కంబోడియా జాతీయుడు**

ఒకానొకప్పుడు కంబోడియాలో ఒక మిషనరీ ఉండేవాడు. ఆయన ఒక యవ్వనస్తునితో సువార్తను పంచుకొన్నాడు మరియు ఆ యవ్వనస్తుడు తాను పాపినన్న సంగతి మరియు పాపానికి నరకమే శిక్ష అన్న విషయాన్ని బట్టి చాలా అందోళన చెందాడు అయినప్పటికి, క్రైస్తవునిగా మారడానికి తన జీవిత విధానాన్ని విడిచిపెట్టాలని ఆలోచించినప్పుడు, ఆ త్యాగం చేయలేకపోయాడు. ప్రతివారం అతను మిషనరీ దగ్గరకు వచ్చి, నేను క్రైస్తవుడిని అవ్వాలనుకుంటున్నాను అని చెప్పేవాడు. మిషనరీ – నువ్వు నీ కలలను, నీ కోరికలను విడిచిపెట్టి క్రీస్తు కొరకు మాత్రమే జీవిస్తావా? అని అడిగేవాడు. నువ్వు నీ కుటుంబ బలిపీఠం మీద బలులు అర్పించకుండా, దేవునినే ఆరాధిస్తావా?దేవుని గూర్చి నేర్చుకొనుటకు నీ సమయాన్ని వెచ్చిస్తావా? ప్రతిసారి ఆ వ్యక్తి భాదతోనే తిరిగి వెళ్ళాడు, ఎందుకంటే అలా చేయడానికి ఇష్టపడలేదు.అయినప్పటికి, తన పాపాలకు శిక్ష అనుభవించడం గురించి మరియు నరకానికి వెళ్ళడం గురించి భయపడేవాడు, కాబట్టి ప్రతివారం అతను మరలా వచ్చి, “క్రైస్తవునిగా మారడానికి వేరే మార్గం ఏదైనా ఉందా?” అని అడిగేవాడు. ఆ మిషనరీ, “లేదు, నువ్వు మారితే సంపూర్ణంగా క్రైస్తవునిగా మారాలి లేదా నీ పాపపు జీవితంతోనే వెళ్ళి జీవించు, ఎన్నటికి క్రైస్తవునిగా మారకు” అని చెప్పేవాడు.

- ఆ యవ్వనస్తుడు ఎందుకు దు:ఖంతో ఉన్నాడు?
- ఆ యవ్వనస్తుడు, క్రైస్తవుడవునట్లు, మిషనరీ అతనితో కలిసి ఎందుకు ప్రార్ధించలేదు?

- అతను క్రైస్తవుడవునట్లు, అతనితో కలిసి మిషనరీ ప్రార్ధించకుండా ఉండడం సబబే అని అంటారా?

చివరికి, ఆ యవ్వనస్తుడు, మరొక మిషనరీ దగ్గరకు వెళ్ళి, అతనితో తాను క్రైస్తవుడిని కావాలని బలంగా కోరుకుంటున్నానని చెప్పాడు. రెండవ మిషనరీ చాలా ఆనందపడ్డాడు – ఈ వ్యక్తి క్రైస్తవుడవ్వాలి అనుకుంటున్నాడు!

- కథలో తరువాత ఏం జరిగి ఉంటుందని మీరు అనుకుంటారు?
- పర్యవసానం ఏమిటని మీరు అనుకుంటారు?

రెండవ మిషనరీ, తాను క్రైస్తవునిగా మారడానికి తాను చేయవలసిందల్లా, పాప పరిహార ప్రార్ధన చేయవలసిన అవసరం ఉందని అతనితో చెప్పాడు. ఆ యవ్వనస్తుడు చాలా సంతోషించాడు – మరొక మార్గం ఉంది! చిన్న ప్రార్ధన చేస్తే చాలు! ఇది చాలా సులభం! మొదటి మిషనరీ ఎందుకంత ఖచ్చితంగాను ఉన్నాడో మరియు దానిని ఎందుకంత కష్టంగా మార్చాడో ఊహించలేకపోయాడు.అతను ఆ ప్రార్ధన చేసి, తన పాపపు జీవితానికి తిరిగి వెళ్ళాడు మరియు తాను నరకానికి వెళ్ళవలసిన పని లేదని ఆలోచిస్తూ సంతోషిస్తున్నాడు.ఆ ఇద్దరు మిషనరీలలో ఏ ఒక్కరు అతనిని మరలా కలవలేదు.

- ప్రార్ధన చేసినప్పుడు ఆ వ్యక్తి రక్షించబడ్డాడా? (సూచన: అతని జీవితంలో ఏదైనా మారిందా?)
  - లేదు – అతను తన జీవితమంతా యేసునకు ఇవ్వలేదు.అతను తన పెదాలతో ఆ మాటలు చెప్పి ఉండవచ్చు, కాని దేవుడు మన హృదయాలను చూస్తాడు మరియు మనం ప్రార్ధన చేసేటప్పుడు అర్ధవంతముగా చేయాలి. అయినప్పటికి, యవ్వనస్తుడు తాను రక్షించబడ్డానని అనుకున్నాడు మరియు ఇంక మరలా సువార్త సందేశాన్ని వినలేదు. అతను ఒక తప్పుడు విషయాన్ని నమ్మాడు.

## యేసుని అంగీకరించుటకు ఆటంకాలు

కంబోడియాకు చెందిన ఆ యవ్వనస్తుని కథలాంటి కథనే బైబిల్‌లో ఒకటి ఉంది.

మార్కు 10:17-22లో ఉన్న ధనవంతుడును, అధికారియైన యవ్వనస్తుని కథను ఒకసారి చదువుదాం.

***సహాయకునికి సూచనలు:*** 2 వాలంటీర్లతో మార్కు సువార్తలోని ధనవంతుడును, యవ్వనస్తుడైన అధికారి కథను చదివించండి.ఒక వ్యక్తితో యేసు పలికిన మాటలను చదివించండి, మరియు మరొక వ్యక్తితో యవ్వన అధికారి పలికిన మాటలను చదివించండి.మీరు కథ చెప్పే వ్యక్తిగా మిగిలిన భాగం చదవండి.(అంటే వ్యక్తులు పలికిన మాటలు కానివి.)బైబిల్‌ని లేఖనంగా ఉపయోగించండి. తరువాత ఈ క్రింది ప్రశ్నలను చిన్న బృందాలలో చర్చ కొరకు బోర్డుపైన రాయండి.

## చిన్న బృంద చర్చ

- వ్యక్తి మొదట వచ్చినప్పుడు ఏమి అడిగాడు? *(నిత్యజీవానికి వారసుడనవుటకు నేనేమి చేయాలి?)*
- ఆ వ్యక్తి మంచివాడా లేదా చెడ్డవాడా? మీరు అలా ఎందుకు అనుకుంటున్నారు? *(చెడ్డవాడే, యేసు దేవుడు తప్ప ఎవరు మంచివారు కాదని అన్నారు, కాని ఈ వ్యక్తి తాను మంచివాడను అనుకుంటున్నాడు.)*
- తనకున్నదంతా అమ్మి  పేదవారికి ఇవ్వమని యేసు ఎందుకు చెప్పారు అని మీరు అనుకుంటున్నారు? *(ఇది అవరోధం అని ఆయనకు తెలుసు మరియు ఆయన యేసుని వెంబడించుటకు సమస్తాన్ని ఇచ్చుటకు సిద్ధంగా లేదని  ఆయనకు తెలుసు)*
- ఈ వ్యక్తి క్రైస్తవుడవుటకు యేసు ఎందుకు ఇంత క్లిష్టమైందిగా చేశాడు? *(అతను తాను చెల్లించవలసిన మూల్యాన్ని లెక్కించాలని కోరుకున్నాడు)*

- క్రైస్తవునిగా మారకుండా యేసు అతనిని ఎందుకు వదిలివేశాడు? *(అతను సిద్ధంగా ఉన్నాడని యేసు చూడలేదు)*

## చర్చించిన విషయాలు చెప్పుట

***సహాయకునికి సూచనలు:*** *అన్ని రకాల సమాధానాలను అనుమతించండి. పాఠ్యాంశం, ఈ అంశాలను స్పష్టం చేసేటట్లు చూసుకొనండి.మీరు తరగతి మొత్తాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నప్పుడు విద్యార్థులను చిన్న బృందాలలోనే ఉండనివ్వండి.*

ఇది చెప్పుకోదగిన కథ ఎందుకంటే, ఆ వ్యక్తి క్రైస్తవుడవ్వడానికి వచ్చాడు. ఆ వ్యక్తి తాను ఎంతో నమ్మకంగా 10 ఆజ్ఞలు పాటిస్తున్నానని చెప్పాడు.అయినప్పటికి, తాను యేసు దగ్గరకు వచ్చినప్పుడు, తన అనుచరునిగా మారడానికి ఏం చేయాలో యేసు వెంటనే చెప్పలేదు.అ వ్యక్తి ఇంకా సమస్య కలిగి ఉన్నాడని యేసుకు తెలుసు: అంతకు ముందు వలెనే ఇప్పుడును జీవించాలను అతను అనుకున్నాడు. అతను దేవుని కంటే అధికంగా ధనాన్ని ప్రేమించాడు మరియు సమస్తాన్ని యేసు యొక్క ప్రభుత్వానికి సమర్పించుకోవడానికి సిద్ధంగా లేడు.వాస్తవానికి ఈ వ్యక్తి ఆజ్ఞలు అన్ని పాటించలేదు ఎందుకంటే, అతనికి ధనమే దేవుడు, కనుక "నేను తప్పా మరొక దేవుడు మీకు ఉండకూడదు" అన్న ఆజ్ఞకు అవిధేయుడయ్యాడు. యేసు అతనిని తన ధనం విడిచిపెట్టమని సవాలు చేశాడు కాని ఆ వ్యక్తి ఇష్టతచూపలేదు మరియు యేసు అనుచరునిగా మారకుండానే అతను వెళ్ళిపోయాడు.

ధనం చెడ్డది అని యేసు ఇక్కడ బోధిస్తున్నాడు, ఎందుకంటే ధనం పాపం కలిగినది కాదు. యేసు, అవ్యక్తి ధనవంతునిగా ఉ డడం తనకు ఇష్టం లేదని చెప్పడం లేదు – యేసు ఎప్పుడు మనిషికున్న ధనాన్ని బట్టి తీర్పు తీర్చలేదు. ఇక్కడ ధనం కాదు సమస్య! ఆ వ్యక్తి యేసు కొరకు తనకున్న సమస్తాన్ని విడిచి పెట్టడానికి ఇష్టపడ లేదు. యేసు, అవ్యక్తి తనకున్న సమస్తాన్ని విడిచి, యేసు యొక్క అధికారం వైపునకు పూర్తిగా తిరుగాలనుకుంటున్నాడన్న విషయాన్ని ఎంతో స్పష్టంగా చెప్పాడు, ప్రాముఖ్యంగా అతను అధికంగా ఇష్టపడే ధనాన్ని విడిచిపెట్టమని చెప్పాడు. యేసు, ఆ ధనవంతుడైన యవ్వన అధికారిని, తన జీవితంలో అత్యంత ప్రాముఖ్యమైన విషయాలపై (మన జీవితంలో కూడా) దేవుని యొక్క అధికారాన్ని ఒప్పుకొనమని కోరుకున్నాడు. అతని ధనం, తన రక్షణకు ఒక అవరోధం!

యేసుని నమ్ముటకు మనకందరికి అవరోధాలు ఉంటాయి. మనం నమ్మిన తరువాత కూడా, దుష్టుడు మనం పూర్తిగా యేసుని నమ్మి, మన జీవితంలోని అన్ని విషయాలను ఆయనకు సమర్పించకుండా అడ్డుకుంటాడు.

- మీ సమాజంలో, మీరు సంస్కృతిలో సర్వసాధారణంగా ఏఏ అవరోధాలు ఉంటాయి అని మీరు అనుకుంటున్నారు?(కుటుంబ మత పద్ధతులు, రాజకీయ సంభందాలు, దైవీకం కాని సంబంధాలు మరియు అలవాట్లు మొ॥నవి)

## చిన్న బృంద చర్చ

- మీరు మొదట క్రైస్తవునిగా మారినప్పుడు, మీరు జయించిన అవరోధాలు ఏమిటి?
- ఏ విషయాలు, మీరు విడిచిపెట్టడానికి లేదా మార్చుకోవడానికి కష్టం అనిపించింది? ఎందుకు?
- ఇప్పటికి మీరు ఎదుర్కొంటున్న అవరోధాలు ఏమిటి?

ఇప్పుడు మీరు ఎదుర్కొనే కొన్ని వ్యక్తిగత అవరోధాలను చర్చించారు, మన సమాజంలో కాని, మన సంస్కృతిలోని సాదారణ అవరోధాల జాబితాకు ఇంకా ఏమైనా జత చేయాలా?(పైన జాబితాకు ఏ సూచనలైనా జతచేయండి)

***సహాయకునికి సూచనలు:*** *వీటిని పాఠ్యాంశంలో తరువాత చూడగలుగునట్లు వైట్‌బోర్డుపై గాని లేదా చార్టు పేపర్‌పై రాయండి.*

## చిన్న బృంద కార్యచరణ (4 వ్యక్తులు)

1. ప్రతి బృందం, మన జాబితా నుండి ఒక అవరోధాన్ని ఎన్నుకోవాలి.
2. మీరు ఒకరు లేదా ఇద్దరు,మీ సమాజంలో ఈ అవరోధంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తిగా ఊహించుకొనండి. మరియు క్రైస్తవునిగా ఎలా మారాలో అడుగుతున్నారు అనుకొనండి. మిగిలిన ఇద్దరు క్రైస్తవులు
3. ఒక వ్యక్తి యేసుని అతను/ఆమె రక్షకునిగా అంగీకరించుటకు ఏం చేయాలో చర్చించినప్పుడు మీరు ఏం చెప్పాలో నాటిక వేసి చూపండి

***చర్చించిన విషయాలను చెప్పండి*** – *తరగతికి వారి నాటికలను ప్రదర్శించమని కొన్ని బృందాలను ఆహ్వానించండి*

సువార్తను ప్రకటించినప్పుడు, ప్రజలు, చర్చించే ప్రయత్నం చేసి, "నేను ..........చేస్తూ క్రైస్తవునిగా ఉండగలనా?" లేదా"నేను ........లో జీవిస్తే దేవుడు పట్టించుకుంటాడు అని నేను అనుకోవడం లేదు" లాంటి ప్రశ్నలు అడుగుతారు. యేసు తనకు తానే , క్రైస్తవుడవ్వడానికి వెల చెల్లించాలను ఎంతో స్పష్టంగా చెప్పాడు.ఇది మనలో ఒక్కొక్కరికి విభి&ంగా ఉంటుంది.

మీ బృందాలలో, మనం మన జీవితాలలో సంపూర్ణంగా ఆయనకు సమర్పించుకోవాలని ప్రార్ధించండి. యేసు యొక్క అధికారానికి మనల్ని మనం సంపూర్ణంగా సమర్పించుకోకుండా ఆటంకపరిచే అవరోధాలను గూర్చి పరిశుద్ధాత్ముడు మన హృదయాలను పూర్ణముగా ఒప్పింపజేయాలని ప్రార్ధించండి. మన సమాజాలలోని అవిశ్వాసులను ఒప్పించే పనిలో కూడా పరిశుద్ధాత్ముడు ఉండాలని ప్రార్ధించండి.

## సమస్తము లేదా ఏమిలేదు

పెద్ద బృంద చర్చ

లూకా 14:25-33

- శిష్యునిగా ఉండడం యొక్క మూల్యాన్ని గూర్చి ఈ వచనాలు ఏం బోధిస్తున్నాయి?
- క్రైస్తవునిగా ఉండడం యొక్క మూల్యాన్ని గూర్చి ఆలోచించుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి ఈ వచనాలు ఏమి బోధిస్తున్నాయి?
- ఈ వచనాల ప్రకారం, ఒక వ్యక్తి క్రైస్తవుడు కాకమునుపే శిష్యుడుగా ఉండడం యొక్క మూల్యాన్ని అర్ధం చేసుకోవడం ఎంత ప్రాముఖ్యత కలిగి ఉంది?
- ఒక వ్యక్తి క్రైస్తవుడు కాకమునుపే మనం వారు చెల్లించవలసిన వెలను గూర్చి స్పష్టంగా చెప్పాలా? ఎందుకు? ఎందుకు కాదు?

ఒక వ్యక్తి క్రైస్తవుడవ్వడానికి ఏమి అవసరమో అన్న దానిని గూర్చి యేసు సంప్రదింపులు జరపాలని ఇష్టపడడం లేదు. ఇక్కడ ఖచ్చితంగా మార్పు జరగవలసిన అవసరత ఉంది – ఇతర విషయాలలో మన నమ్మకాన్ని ఉంచడం నుండి సంపూర్ణంగా యేసుయందు నమ్మకముంచడానికి మారాలి. నిజమైన క్రైస్తవునిగా ఉండడానికి, మన జీవితాలను దేవునికి సంపూర్ణంగా సమర్పించడం అనే విషయాన్ని పూర్తిగా నమ్మడం ఉత్తమమైన మరియు ఏకైక మార్గం – దేవునితో సరైన సంబంధంలో ఉండడం. ఆయన యందు నమ్మకముంచిన వారికి క్షమాపణ మరియు నిత్యజీవం వాగ్ధానం చేయబడినాయి!

మార్చుకోవడం అంటే ఏదైనా <u>పొందుకోవడం</u> కొరకు దేనినైనా <u>వదిలివేయడం</u> అని జ్ఞాపకం చేసుకొనండి.అవరోధాల జాబితాను మరొకసారి చూడండి. యేసునందు విశ్వాసముంచి ఆయన మార్గాలను వెంబడించడానికి, యేసు యొక్క అధికారం క్రిందకు రావడానికిగాను వీటిలో కొన్నింటిని మీలో కొందరు <u>విడిచిపెట్టారు.</u>

### వ్యక్తిగత ప్రతిస్పందన

- ఈ అవరోధాలను/పద్ధతులను/నమ్మకాలను విడిచిపెట్టడం వలన మీరు ఏం పొందుకున్నారు?

***సహాయకునికి సూచనలు:*** *ఈ ప్రశ్నను గూర్చి ఆలోచించడానికి వారికి కొంత సమయాన్ని ఇవ్వండి. తరువాత ప్రతి అంశాన్ని గూర్చి అడగండి మరియు యేసుని వెంబడించడం, ఈ అవరోధాల బంధకాలనుండి వారికి స్వేచ్ఛను ఎలా ఇచ్చాయో తెలిసే ఉదాహరణలు చెప్పమనండి.*

యేసులో మన అవసరతలు అన్ని తీర్చబడతాయి అనే వాగ్దానం యేసు మనకు ఇస్తున్నాడు. మీ జీవితాలలో ఉన్న అవరోధాలను విడిచిపెట్టడం కష్టమే కాని దేవునితో సరైన సంబంధాన్ని ఏర్పరచుకొనే మార్గంలో అడ్డుగా ఉన్న అవరోధాలను విడిచిపెట్టినప్పుడు, మనం ప్రేమ, సంతోషం, సమాధానం మరియు నిత్యజీవాన్ని పొందుకుంటాము. ఈ గొప్ప నిరీక్షణను మన క్రైస్తవేతర స్నేహితులకు మరియు ఇరుగుపొరుగు వారికి తెలియపరుచుదాం.

***ఐచ్ఛిక కార్యచరణ :*** *మన జీవితాలలో ఉన్న అవరోధాలపై జయమిచ్చిన ఆయన రక్షణ శక్తిని బట్టి దేవునికి కృతజ్ఞత మరియు ప్రార్థనలు చేయండి.*

### నిరంతరం కొనసాగే సౌవార్తీకరణ

సువార్త విత్తనం పంచుకొనబడినప్పుడు మరియు చెల్లించవలసిన వెల స్పష్టంగా వివరించినప్పుడు, ఒక అవిశ్వాసికి యేసుని అంగీకరించాలా, వద్దా అని ఎంపిక చేసుకొనే అవకాశం ఉంటుంది. కొంతమంది వెంటనే యేసుని అంగీకనించడానికి సిద్ధంగా ఉంటారు ఎందుకంటే పరిశుద్ధాత్ముడు వారి హృదయాలలో పనిచేస్తాడు మరియు ఇతర విశ్వాసులు కూడా సౌవార్తీకరణ పనిని కొనసాగిస్తూ ఉంటారు. కొంతమంది వ్యక్తులు యేసుని అంగీకరించకుండానే వెళ్ళిపోతారు. ఇది జరిగినప్పుడు మనం ఏం చేస్తాము?

### మనం సౌవార్తీకరణ పనిని చేయడం కొనసాగిస్తాము

విత్తనాన్ని గూర్చి మరొకసారి ఆలోచించండి. విత్తనాన్ని నాటినప్పటికి మొలకలు రాకపోయినట్లయితే, రైతు నిరుత్సాహపడి, వెళ్లిపోతాడా?  లేదు! ఆతను నేలలో ఉన్న విత్తనాల పట్ల జాగ్రత్త చూపుతూనే ఉంటాడు.

మనం కూడా అలానే చేస్తాం! సువార్త ఎవరితోనైనా పంచుకున్నప్పటికిని, వారు యేసుని అంగీకరించక పోయినట్లయితే, మనం సౌవార్తీకరణ పనిని ప్రార్థన, వాక్యం మరియు క్రియల ద్వారా కొనసాగిస్తాము. మనం పరిశుద్ధాత్ముని పని మరియు మారిన మన వ్యక్తిగత జీవితాల ద్వారా ఇతరులు యేసుని వెంబడించుటలో ఉన్న సమృద్ధి జీవం (యోహాను 10:10), సంతోషం (యోహాను 15:11) మరియు సమాధానం (యోహాను 14:27) చూడాలని ప్రార్థన చేయాలి.

### ముగింపు

యేసుని వెంబడించడానికి, మన జీవితాలలోని ప్రతివిషయంపై ఆయన సంపూర్ణ అధికారాన్ని అంగీకరించడం అవసరం. ఆయనను వెంబడించడం కొంత వెల చెల్లించుట ద్వారా వస్తుంది అని యేసు స్పష్టంగా చెప్పారు.

**జ్ఞాపకం చేసుకొండి:** ఒక వ్యక్తిని ఒప్పింపజేసి, యేసు యొక్క అధికారాన్ని అంగీకరించునట్లు ఒప్పింపజేసే పని పరిశు ద్ధాత్మునిది. పరిశుద్ధాత్ముడు పనిలో ఉండగా మన పని, విత్తనం జీవంలోనికి రావాలని ప్రార్థించడం. ఇతర సౌవార్తీకరణ

పనిముట్లను నిరంతరం వాడడం (సంభంధాలను వృద్ధి చేసుకోవడం, మాదిరకరమైన క్రైస్తవ జీవితం, సత్యాన్ని చెప్పడం మొ॥నవి) ఈ సమయంలో చాలా ప్రాముఖ్యం.మన ప్రార్థన, వాక్యం మరియు క్రియల ద్వారా, యేసుని వెంబడించడం మనం చెల్లించే వెలకు యెగ్యమైనదని వివరించడానికి మనం ప్రతిరోజు అవకాశాలు కలిగివున్నాము!

ఒకసారి సువార్త విత్తనం నాటబడిన తరువాత, యేసుని గూర్చిన ఆ సువార్త విత్తనం జీవంలోనికి వస్తుందని నిరీక్షణ కలిగి ఎదురుచూస్తాం మరియు నిరీక్షణతో పని చేస్తాం.

**ఆప్షన్:** కీర్తన 33:20-22 నుండి మనం ఆయన యందు నిరీక్షణ ఉంచినప్పుడు మన యెడల ఆయన చూపే నమ్మకత్వాన్ని గుర్తు చేసుకుని దీనిని ముగిద్ధాం.

"మనము యెహోవా పరిశుద్ధ నామమందు నమ్మికయుంచియున్నాము. ఆయనను బట్టి మన హృదయము సంతోషించుచున్నది. మన ప్రాణము యెహోవా కొరకు కనిపెట్టుకొనుచున్నది, ఆయనే మనకు సహాయమును, మనకు కేడెమునై యున్నాడు. యెహోవా, మేము నీ కొరకు కనిపెట్టుచున్నాము. నీ కృప మామీద నుండును గాక."

## పాఠ్యాంశం 9 : సౌవార్తీకరణ పంట కొరకు శ్రద్ధ కలిగి ఉంటుంది

**ముఖ్య ఆలోచనలు**

- విశ్వాసులు నమ్మకమైన శిష్యులుగా నిలిచి ఉండడానికి, వారు ఖచ్చితంగా సంరక్షించబడాలి.
- నూతన విశ్వాసులు అపాయాల నుండి సంరక్షించబడవలసిన అవసరం ఉంది. మనం వారి సంరక్షణలో ప్రార్ధన ద్వారా, ప్రేమ కార్యాల ద్వారా మరియు సత్య వాక్యాల ద్వారా భాగస్వాములమవుతాము.

**అవసరమైన మెటిరీయల్స్**

- దృశ్యమాలిక – నాటిక : వెలుపటి (బాహ్య) అపాయాల నుండి సంరక్షణ
- వైట్ బోర్డు / ఫ్లిప్‌చార్టు / పోస్టర్ పేపర్

### పరిచయం

పెద్ద బృంద కార్యచరణ : నాటిక : వెలుపటి అపాయాల నుండి సంరక్షణ

***సహాయకునికి సూచనలు:*** *3వ పాఠ్యాంశంలోని వ్యక్తులనే మీరు వాడుకోవచ్చు లేదా 2 క్రొత్త వ్యక్తులను తీసుకోవచ్చు*

**సువార్తికుడు జేమ్స్:** అయితే మొక్క ఎదగడం ప్రారంభమయితే, పని అయిపోయినట్లేనా?
**రైతు గారైన పేతురు:** (నవ్వుతు) కాదు! రైతు యొక్క పని ఎప్పటికి అయిపోదు! కొత్తగా మొలకెత్తిన మొక్క బయటి అపాయములకు చాలా సున్నితంగా ఉంటుంది. మనం దీనిని సంరక్షించాలి! ఒక మొక్కను క్రొత్తగా జన్మించిన శిశువులా ఊహించండి! దీనికి నిరంతరం పోషకాలు ఇవ్వాలి మరియు నీటిని అందించాలి,అది మంచి బలంగా ఎదుగునట్లు ఎండ తగిలేలా చూడాలి. దీని పట్ల జాగ్రత్త తీసుకొనకపోయినట్లయితే, అది బలహీనంగా ఉండి, ఎలాంటి దిగుబడిని ఇవ్వదు, లేదా సాధ్యమైతే చనిపోతుంది. దీనిని వ్యవసాయంలో కోత సమయం వరకూ చేసే, "పంట సంరక్షణ" అంటారు

**సువార్తికుడు జేమ్స్:** అవును! మీ పంట నుండి చీడపురుగులను మరియు కలుపును మనం కలిసి తీసినట్లుగా అన్నమాట!

**రైతు గారైన పేతురు:** ఖచ్చితంగా! చీడపురుగులు మరియు ఇతర తెగుళ్ళు మొక్కను పాడు చేస్తాయి లేదా వాటిని ఫలించకుండా చేస్తాయి. తీసివేసిన కలుపుమొక్కలు తరచుగా మరలా వచ్చి, చిన్న మొక్కలను పాడుచేస్తాయి. మొక్కను చీడపురుగుల నుండి రక్షించి, కలుపు మొక్కలను తీసివేయుట చేత మొక్కను సంరక్షించినట్లయితే, మొక్క చక్కగా పెరిగి, మంచిగా ఫలిస్తుంది! మీరు సమృద్ధి పంటను ఆనందించవచ్చు.

**సువార్తికుడైన జేమ్స్:**(నవ్వుతూ)మనం దాని కొరకే కదా నిరీక్షిస్తున్నాం.

- మనం రైతుగారైన పేతురు మరియు సువార్తికుడైన జేమ్స్ యొక్క సంభాషణ నుండి మనం ఏమి నేర్చుకోగలము?
- క్రొత్త మొక్కకు వచ్చే తెగుళ్ళు ఏమిటి? *(కలుపు, చీడపురుగులు మరియు తెగుళ్ళు మొ॥నవి)*

ఒక రైతు, తన క్రొత్త మొక్కల పట్ల జాగ్రత్త చూపకపోతే, అది అతని పిచ్చితనం. అదేవిధంగా, సంభంధాలను వృద్ధి చేసుకొనుటలో, ప్రార్ధనలో మరియు సువార్తను చెప్పుటలో సమయాన్ని వెచ్చించి, తరువాత ఆ నూతన విశ్వాసిని పోషణలేక ఎండిపోవడానికి, కలుపుచేత పెరగక లేదా చీడపురుగుల చేత తినివేయబడడానికి వదిలేస్తే అది కూడా పిచ్చితనమే అవుతుంది. నూతన విశ్వాసులు క్రొత్త మొక్కల వలె చాలా సున్నితంగా ఉంటారు.

3వ పాఠ్యాంశంలో మనం “సంపూర్ణ సువార్త”ను గూర్చి నేర్చుకున్నాము జ్ఞాపకం చేసుకొనండి! సంపూర్ణ సౌవార్తీకరణ, నమ్మకమైన శిష్యులను ఇస్తుంది. సౌవార్తీకరణలో మన పాత్ర, క్రీస్తు శరీరం నుంచి సాధ్యమైనంత సహాయము మరియు ప్రేమ తో నూతన విశ్వాసులను చుట్టి ఉండి వారికి కావలసిన సంరక్షణ మరియు పోషణ ఇవ్వడం, అప్పుడు వారు నమ్మకమైన శిష్యులుగా ఉంటారు.

**బయటి అపాయాలు : కలుపు మరియు చీడపురుగులు**

## పెద్ద బృంద చర్చ

1 పేతురు 5:8-9

- ఈ వెలుపటి అపాయాలకు మూలం ఎవరు? *(సాతాను - దేవుని శత్రువు)*
- సాతాను నూతన విశ్వాసులపై మరియు మనపై ఎందుకు దాడి చేయాలి అనుకుంటాడు? *(వానికి నూతనంగా విశ్వాసులు అవ్వడం ఇష్టం ఉండదు. వాడు దేవుని ప్రజలను దొంగిలించి, చంపి,నాశనం చేయాలి అనుకుంటాడు)*

మన శత్రువైన సాతాను మనలను విశ్వాసం నుండి పీకివేయడానికి గర్జించు సింహం వలె తిరుగుతున్నాడు అని బైబిల్ ఎంతో స్పష్టంగా చెబుతుంది. వాడు అన్ని రకాల కలుపు, చీడపురుగులు మరియు తెగుళ్ళతో నూతన విశ్వాసులపై దాడి చేసి వారిని భయాందోళనలకు గురిచేస్తాడని మనకు తెలుసు.

తరగతిగా మనం వీటిని పరిగణలోనికి తీసుకోవాలి:

- కలుపు మొక్కలు, చీడపురుగులు లేదా తెగుళ్ళ లాంటి అపాయాలు, మనం సమాజంలోని నూతన విశ్వాసులకు మరియు మన వ్యక్తిగత అనుభవంలో భాగంగా కలిగివున్నాయి? (మొదటి నాటికను గూర్చి ఆలోచించండి: అత్తగారు, పక్కింటి మైఖేల్, సహోదరి మరియ). ఇవన్ని కూడా శత్రువు నుండి వస్తాయి.

***సహాయకునికి సూచనలు:*** *వారి స్పందనలను చార్టు పేపర్ మీద లేదా వైట్ బోర్డుపైన రాయండి.బహూవా కొన్ని ఉదాహరణలు* కలపాలి : సాంస్కృతిక మరియు కుటుంబ ఒత్తిడుల లాంటి వ్యతిరేకతలు, స్నేహితుల నుండి ఒత్తిడి;పాత అలవాట్లైన మద్యం, జూదం, బద్ధకం లాంటివి, ఇతర దేవుళ్ళకు ప్రార్ధనలు చేయడం, మంచివి కాని స్థలాలకు వెళ్ళడం, రహస్య పాపాలు,ఆలోచనలు, కోపం, దురాశ, అనైతిక ప్రవర్తన, ఈ జీవన సంభంధమైన చింతలు, ధనం కొరకు దురాశ, అనారోగ్యకరమైన సంభంధాలు మొ॥నవి.

వీటిలోని కొన్ని అపాయాలు, ఒక నూతన విశ్వాసిని విశ్వాసంలో ఎలా నమ్మకంగా ఉండకుండా చేస్తాయో కొన్ని ఉదాహరణలు చెప్పండి? *(ప్రశ్న కష్టంగా ఉన్నట్లయితే, ఒకటి లేదా రెండు ఉదాహరణలు ఇచ్చి, తరువాత విద్యార్థులు వారి సమాజాలలో నుండి కొన్ని ఉదాహరణలతో రమ్మని వారికి సమయాన్ని ఇవ్వండి.)*

***ఉదాహరణ:*** *ఒక నూతన విశ్వాసి, గతంలో ప్రతి శుక్రవారం మద్యం సేవించడానికి మరియు జూదం ఆడడానికి తన స్నేహితులను కలిసే అలవాటు కలిగి, ఇప్పుడు కూడా అలానే చేయాలనే శోధనకు గురవుతూ ఉడడం.అతను తమతో ఎందుకు కలవడం లేదో అర్థం చేసుకోవడం తన స్నేహితులకు కష్టం అవుతుంది.*

**ఉదాహరణ:**పాత సాంప్రదాయాలు మరియు తప్పుడు నమ్మకాలు క్రొత్తవాటితో మార్చబడాలి.అదృష్టం కొరకు మరియు మంచి పంట దిగుబడి కొరకు దేవుళ్ళకు మరియు పూర్వీకులకు బలులు అర్పించడం, దైవీక నమ్మకాలతో మార్చాలి.

మన విశ్వాసానికి వచ్చే అపాయాలతో మనమందరం ఇబ్బందిపడతాము. శత్రువుతోనూ, మరియు ఈ అపాయాలతోను ఎలా వ్యవహరించాలో బైబిల్ మనకు బోధిస్తుంది.

ఎఫెసీ 6:10–18 వరకు చదవండి.

మనం ఎదుర్కొనే అపాయాలన్నీ "దురాత్మ శక్తుల" నుండి వస్తాయని ఈ వాక్యం చెబుతుంది. ఇది మొత్తం శత్రువు పని! పౌలు ఎఫెసీ సంఘంతో, "సర్వాంగ కవచాన్ని" ధరించుకోవాలని చెబుతున్నాడు.

## పెద్ద బృంద కార్యచరణ

***సహాయకునికి సూచనలు:*** *విద్యార్థులంతా లేచి నిలువబడి, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించుకొని, ప్రతి ఒక్కటి, ఈ అపాయాల నుండి రక్షించుటకు ఎలా ఉపయోగించాలో చర్చించండి. ఇది చేయడానికి కొన్ని ఆలోచనలు:*

- *రక్షణయను శిరస్త్రాణము – (శిరస్త్రాణము పెట్టుకొనుటను మీ చేతులతో చూపుతూ వివరించండి) మన పాపాల కొరకు మరణించిన మన రక్షకుడైన యేసు ద్వారా వచ్చిన రక్షణ, శత్రువు యొక్క అబద్ధాల నుండి మన మనస్సులను కాపాడుతుంది.*
- *నీతియను పైమరువు– (పైమరువుని ధరించుకొనుటను మీ చేతులను ఉపయోగించి వివరించండి) యేసు మన నీతి మరియు ఆయన నీతి మన పాపము యొక్క సిగ్గు ఉండి, అపరాధ భావన నుండి మన హృదయాన్ని రక్షిస్తుంది.*
- *సత్యమను దట్టి – (దట్టిని ధరించండి) యేసే సత్యం, ఆయన వాక్యం సత్యం మరియు ఆయన ఆత్మ సత్యాన్ని బయలుపరుస్తుంది. సత్యం మనలను స్వతంత్రులనుగా చేస్తుంది మరియు సిగ్గునుండి మనలను కాపాడుతుంది.*
- *సమాధాన సువార్తవలననైన సిద్ధమనస్సను జోడు – (షూ వేసుకొనండి) సమాధానమును తీసుకొని వచ్చు యేసు క్రీస్తు యొక్క సువార్తను పంచుకొవడానికి సిద్ధమనసు కలిగి ఉండాలి మరియు మనం నడవవలసిన మార్గంలో నడుపుతుంది.*
- *విశ్వాసమను డాలు – (విశ్వాసమను డాలు తీసుకొనండి) దేవుని పట్ల మన విశ్వాసం మరియు మన జీవితాలలో ఆయన మంచితనాన్ని గూర్చిన సాక్ష్యాలు, మనలను శత్రువు యొక్క దాడినుండి రక్షిస్తాయి.*
- *వాక్యమను ఆత్మ ఖడ్గము – (ఖడ్గమును పట్టుకొనుటను వివరించండి) ఖడ్గము దేవుని వాక్యం. ఇది దేవుని యొక్క సత్యానికి మూలం మరియు యేసు వలె మనం కూడా శత్రువు నుండి రక్షించుకోవచ్చు మరియు ఎదురు దాడి చేయవచ్చు .*

మనం ఏం నేర్చుకున్నామంటే, దేవుడిచ్చు సర్వాంగ కవచమును ఉపయోగించుట ద్వారా, నూతన విశ్వాసులను రక్షించి, శ్రద్ధ తీసుకొనవచ్చు అని నేర్చుకున్నాం.

- దేవుడిచ్చు సర్వాంగ కవచంలో సౌవార్తీకరణ యొక్క అన్ని పనిముట్లు : ప్రార్థన, వాక్యం మరియు క్రియలు ఉండుట గమనించారా?

శత్రువు నుండి వచ్చే అపాయాల నుండి నూతన విశ్వాసులను కాపాడి, సంరక్షించడం మన బాధ్యత! మనం సౌవార్తీకరణ పనిని పూర్తిచేశాము మరియు ఇప్పుడు నూతన విశ్వాసులను శిష్యతంలో బలవంతులుగాను మరియు పరిపక్వత చెందిన వారినిగాను చేస్తున్నాము. అప్పుడు వారు, శత్రువు యొక్క అపాయాలకు మరియు దాడులకు ఎదురునిలుస్తారు.

## ప్రార్థన విశ్వాసులను రక్షిస్తుంది

### పెద్ద బృంద కార్యచరణ

- "దేవుడిచ్చు సర్వాంగ కవచాన్ని "ధరించుకొన్న తరువాత, ఎఫెసీలోని విశ్వాసులను ఏమి చేయమని పౌలు చెప్పాడు? *(ప్రార్థన)*

ప్రార్థన నూతన విశ్వాసులను రక్షిస్తుంది, ఎందుకంటే, పరిశుద్ధాత్ముని యొక్క పనిని ఉత్తేజపరుస్తుంది. అయితే మనం ఎలా ప్రార్థన చేయాలి? నూతన విశ్వాసుల కొరకు మనం ఎలా ప్రార్థించాలో కొలస్సి 1:9-12 వచనాలు ఒక చక్కటి ఉదాహరణ ఇస్తుంది.

కొలస్సి 1:9-12 వచన భాగాన్ని చదవండి.

***సహాయకునికి సూచనలు:*** *కొలస్సి 1:9-12 ని ఒకసారి చదవమని ఎవరైనా ఒక విధ్యార్థిని అడగండి. తరువాత అతనిని రెండవసారి చదవమని చెప్పి, విధ్యార్థులను, మనం వేటివేటి కొరకు ప్రార్థించాలో చెప్పమని అడగండి. వారి స్పందనలను బోర్డుపైన రాయండి. ఈ క్రింది వాటిలో ఏవైనా రాకపోతే, మీరు బోర్డుపైన జతచేయండి.*

- మనం నూతన విశ్వాసుల కొరకు ఏమని ప్రార్థించాలని ఈ లేఖనభాగం చెబుతుంది
    - o...దేవుని యొక్క చిత్తాన్ని గూర్చిన జ్ఞానంతో నింపబడాలి.
    - o...అవగాహన మరియు వివేకం
    - o...దేవునికి ఇష్టమైన విధముగా జీవించడం
    - o...మంచిపనులలో వృద్ధి చెందాలి
    - o...దేవుని గూర్చిన జ్ఞానమందు అభివృద్ధి చెందాలి.
    - o...సహనం మరియు దీర్ఘశాంతముతో బలపరచబడాలి
    - o...ఆయన ప్రజలైనందుకు మరియు ఆయన కుటుంబానికి చెందినందుకు కృతజ్ఞతలు చెల్లించాలి.

నూతన విశ్వాసులతో సహవాసం కలిగి ఉండడం వలన వారి అవసరతలను గుర్తించడంలో సహాయపడుతుంది. సౌవార్తీకరణ పనిలో నూతన విశ్వాసులతో సంభంధాలు వృద్ధి చేసుకోవడం, వారి వ్యక్తిగత అవసరాల కొరకు నిర్ధిష్టంగా ప్రార్థించడం చాలా అవసరం.

### చిన్న బృంద కార్యచరణ

- సంఘంగా మనము ఎప్పుడు ప్రార్థించాలి?
    - o మనం నూతన విశ్వాసుల కొరకు ప్రార్థిస్తున్నామా?
    - o నూతన విశ్వాసులు మన సంఘంలో చేరి, మనతో కలిసి ప్రార్థించాలని వారిని ఆహ్వానిస్తున్నామా?
- కొలస్సీ పత్రిక నుండి మనం నేర్చుకున్న అంశాలలో వేటి కొరకు ప్రార్థిస్తున్నాము, వేటి కొరకు ప్రార్థించుట లేదు?
- నూతన విశ్వాసుల కొరకు మనం మరింత ప్రభావవంతముగా ప్రార్థించగలము?

**చర్చించిన విషయాలను చెప్పుట –**చిన్న బృందాలు వారు కనుగొన్న విషయాలను మరియు సలహాలను తరగతి అంతటితో చెప్పాలి.

తరగతి అంతా కలిసి, కొలస్సీ పత్రికలో నేర్చుకున్న మాదిరిగా (బోర్డుపైన రాసిన విధంగా) ప్రార్థించడం సాధన చెద్దాం.

## వాక్యం విశ్వాసులను రక్షిస్తుంది

దేవుని వాక్యము, "ఆత్మ ఖడ్గమని" పిలువబడుతుంది. సాతానుని శోధనల నుండి తనని తాను రక్షించుకోవడానికి, యేసు కూడా లేఖనాలను అంటే దేవుని వాక్యమును ఉపయోగించాడు.(మత్తయి 4)నూతన విశ్వాసులు, ఆత్మీయ పోరాటంలో తమని తాము సంరక్షించుకోవడానికి దేవుని వాక్యమును తెలుసుకోవడం చాలా అవసరం.

యోహాను 8:31–32 చదవండి

"కాబట్టి యేసు. తనను నమ్మిన యూదులతో మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును"

దేని నుండి స్వతంత్రులమవుతాము?నూతన విశ్వాసులను భయపెట్టే అన్ని రకాల – పాపాలు, అవరోధాలు మరియు శోధనల నుండి! అయితే సత్యాన్ని గూర్చిన జ్ఞానం మనం ఎలా తెలుసుకోగలము? దేవుని వాక్యాన్ని చదవడం ద్వారా.

## చిన్న బృంద చర్చ

- సంఘముగా మనం దేవుని వాక్యాన్ని ఎలా నేర్చుకుంటాం?
- దేవుని వాక్యాన్ని మనతో పాటు వినడానికి, చదవడానికి మరియు అధ్యయనం చేయడానికి నూతన విశ్వాసులను ఆహ్వానిస్తున్నామా?దేవుని వాక్యాన్ని నేర్చుకోవడానికి వారు ఏ కార్యాలు చేయాలి?

చర్చించిన విషయాలను చెప్పుట – *తరగతి అంతటికి వారు చర్చించిన విషయాలను పంచుకొనుమని చిన్న బృందాలను ఆహ్వానించండి.*

దేవుని వాక్యాన్ని చదవడం మరియు అధ్యయనం చేయడంతో పాటుగా, <u>మనం వ్యక్తిగత మాటలు కూడా చాలా ప్రాముఖ్యం</u>

ఎఫెసీ 4:29 మరియు హెబ్రీ 10:24–25 వచన భాగాలను చదవండి.

- నూతన విశ్వాసులను ప్రోత్సహించడానికి దేవుని వాక్యాన్ని మనం ఎలా ఉపయోగించవచ్చు?
- ఇతరులలో విశ్వాసాన్ని అభివృద్ధి పరచడానికి మనం మన వ్యక్తిగత మాటలను ఎలా ఉపయోగించాలి?

## పెద్ద బృంద కార్యచరణ

- నూతన విశ్వాసులకు ప్రోత్సాహకరంగా ఉండే ఏ విషయాలు మీరు వారికి చెబుతారు?

***సహాయకునికి సూచనలు:*** ఇది ఎలా ఉంటుందంటే, "మన దేవుడు చాలా శక్తివంతుడు; ఆయనకు మించి శక్తి గలది ఏది లేదు." లేదా "మనం దేని గురించి చింత పడవలసిన పని లేదు.దానికి బదులుగా ప్రార్దన చేద్దాము" అని చెప్పినట్లు ఉంటుంది. నూతన విశ్వాసిని ప్రోత్సహించడానికి ఒక్కొక్కరిని రెండు రెండు మాటలతో రమ్మని ప్రోత్సహించండి. ప్రతి ఒక్కరు 2 ఆలోచనలను కలిగి ఉన్నప్పుడు, వారు ఆలోచించిన రెండు ఆలోచనలను ఇద్దరితో పంచుకొనుమని చెప్పండి లేదా బంతిని ఒకరి నుండి ఒకరికి వేస్తూ, బంతిని వేసిన వ్యక్తిని, బంతిని పట్టుకున్న వ్యక్తితో ఒక ప్రోత్సహించే మాట పంచుకొనుమని చెప్పండి.

- రెండు ప్రోత్సహించే మాటలను గూర్చి ఆలోచించినప్పుడు మీకు ఏమనిపించింది?
- ఎవరైనా ఒకరి నుండి ప్రోత్సహించే మాటను వినడం మీకు ఎలా అనిపించింది?

## ప్రేమ కార్యాలు విశ్వాసులను రక్షిస్తాయి

చివరికి, సౌవార్తీకరణలో మన లక్ష్యం, యేసు క్రీస్తు యొక్క సువార్తను చూపుతూ & చెబుతు,విశ్వాసంలో నిలకడగా, నమ్మకంగా నిలిచి ఉండే విధంగా నూతన విశ్వాసులను చేయడం.

- అయితే, ఒక విశ్వాసి, తాను ఫలించే విధంగా విశ్వాసంలో ఎలా అభివృద్ధి చెందుతారు?

యోహాను 15లో మనం ఆయన మీదనే ఆధారపడాలి అని యేసు గుర్తు చేస్తున్నాడు.

"ద్రాక్షవల్లిని నేను, తీగలు మీరు.ఎవడు నాయందు నిలిచియుండునో, నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహూగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరు మీరేమియు చేయలేరు"

యేసు యొక్క రక్షణ శక్తికి మించి మనమేమియు చేయలేము! అయితే,నమ్మకమైన శిష్యులుగా మనం ఎలా ఎదుగుతాము? యేసు, యోహాను 15వ అధ్యాయం, 4&10 వచనాలలో దీనిని సమాధానం ఇస్తున్నాడు.

"నా యందు నిలిచియుండుడి, మీ యందు నేనును నిలిచియుందును.తీగె ద్రాక్షవల్లిలో నిలిచియుంటేనే కాని తనంతటతానే యేలాగు ఫలింపదో, అలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు"

"నేను తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడలనా ప్రేమయందు నిలిచియుందురు"

ఈ రెండు వచనాలలో "నిలిచియుండుడి" లేదా "నాయందు ఉండుడి" అనే మాటలను ఎన్నిసార్లు అన్నాడో మరలా విని లెక్కించండి.

6సార్లు! మనం ఆయన ఆజ్ఞలను గైకొనుట ద్వారా ఆయన యందు నిలిచివుండగలమని యేసు అన్నారు! తరువాత ఆయన ఆజ్ఞ ఏమిటో చెప్పాడు. (12, 17 వచనాలలో):

"నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము **మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే** నా ఆజ్ఞ"...**మీరు ఒకనినొకడు ప్రేమింపలెనని** యీ సంగతులు మీకు ఆజ్ఞాపించుచున్నాను"

నూతన విశ్వాసులను అవరోధాల నుండి కాపాడుటకు మరియు నమ్మకమైన శిష్యులను ఉండుటకు వారికి సహాయం చేసుటకు మనం ఏం చేయాలి? మనం వారిని ప్రేమించాలి.ఇతరులను ప్రేమించుటకు వారిని ఆహ్వానించాలి!

ఆయనయందు మన నిలిచి ఉండకపోతే ఏమవుతుందో 6వ వచనంలో యేసు,హెచ్చరించడానికి జాగ్రత్తతీసుకున్నాడు:

"ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలే బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును"

### చిన్న బృంద కార్యచరణ

- ప్రత్యేకంగా నూతన విశ్వాసుల కొరకు మీ సంఘం చేసే ప్రేమకార్యాలు ఏమిటి?
- మీతో పాటు ప్రేమ కార్యాలు చేయడానికి, నూతన విశ్వాసులను మీరు ఆహ్వానించారా?

## చర్చించిన విషయాలను చెప్పుట

జాబితా చేయడానికి ఇక్కడ మీకు ఏమి లేకపోయినట్లయితే, నూతన విశ్వాసుల కొరకు కొన్ని ప్రేమకార్యాలు ప్రారంభించడానికి ఇది సమయం. ప్రేమకార్యాలు మీ వ్యక్తిగత ఆత్మీయ ఎదుగుదలకు, సంఘం యొక్క ఎదుగుదలకు మరియు మీ సమాజంలోని నూతన విశ్వాసుల ఎదుగుదలకు మంచిది.

మనల్ని మనం రక్షించుకొనుటకును మరియు నూతన విశ్వాసుల విశ్వాసం వాడబారిపోకుండా ఇతరులన పట్ల దేవుని ప్రేమను ఖచ్చితంగా చూపాలి.

చిన్న బృందాలలో:

- నూతన విశ్వాసులను ప్రోత్సహించడానికి మీరు/మీ సంఘం చేయడానికి మూడు ప్రేమకార్యాలను గుర్తించండి.
- నూతన విశ్వాసుల ఆత్మీయతలో ఎదగడానికి, బవిష్యత్ ప్రేమకార్యాలలో ఉద్దేశ్యపూర్వకంగా ఎలా భాగస్వాములను చేయవచ్చో ఆలోచించండి?

## ముగింపు

నూతన విశ్వాసులు  దేవునితో సంభంధంలో ఎదగడానికి మరియు యేసు శిష్యులుగా నమ్మకంగా నిలిచివుండడానికి వారి పట్ల శ్రద్ధ చూపడం చాలా ప్రాముఖ్యం. ఒక క్రొత్తగా నాటిన మొక్కను దానికదే పెరగడానికి వదిలెస్తే, బయటి అపాయాల వలస అది చనిపోతాయి. అదేవిధముగా, నిరంతర సౌవార్తీకరణ పని మరియు, ప్రార్ధన, వాక్యం మరియు క్రియత ద్వారా శిష్యత్వం లేకుండా ఒక నూతన విశ్వాసి కూడా, విశ్వాసంలోనూ మరియు యేసుక్రీస్తుని గూర్చిన జ్ఞానంలోను వృద్ధి చెందడం చాలా క్లిష్టమైన పని. అన్నింటికి మించి, మనం మన అభివృద్ధి కొరకు మరియు మన జీవితాల కొరకు యేసుపై మనం సంపూర్ణంగా ఆధారపడాలి. ఆయనకు వేరుగా ఉండి మనమేమియు చేయలేము (యోహాను 15:5)

మనం ఒకరికొకరం ప్రార్ధనలోనూ, వాక్యంలోను మరియు ప్రేమకార్యాలలోనే ప్రోత్సహించుకుంటూ, ఒకరినొకరం కట్టుకుందాం, అప్పుడు యేసు యందు మనం నిలకడగా నిలిచివుండి, ఎక్కువ ఫలాలను ఇస్తాము. యోహాను 15:11లో యేసు ఇస్తున్న వాగ్ధానాన్ని జ్ఞాపకం చేసుకొనండి.

"మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను"

# పాఠ్యాంశం 10 : సౌవార్తీకరణ పంటను కోస్తుంది

### ముఖ్య ఆలోచనలు

- ఒక నిజమైన విశ్వాసి ఫలాలను ఇస్తాడు
- మన సమాజం, కోత కొరకు సిద్ధంగా ఉంది
- మనం సౌవార్తీకరణ పని చేసినప్పుడు, మనం కోత వేడుకలో పాలుపొందుతాం.
- ప్రతి వ్యక్తి వ్యక్తిగత సువార్త ప్రణాళికను తయారు చేసుకోవాలి

### అవసరమైన మెటిరీయల్స్

- విధ్యార్ధి మార్గదర్శకం (ఉపాధ్యాయుని మార్గదర్శకం చివర్లో కనుగొంటారు) –అవరోధాలు & పనిముట్ల బృంద చార్టులు – ఒక్కొక్క చార్టుకి ఒక కాపీ చేసి ఒక్కొక్క బృందానికి ఒకటి ఇవ్వండి.
- వ్యక్తిగత సువార్త ప్రణాళిక కొరకు పేపర్ మరియు పెన్సిల్స్
- 4వ పాఠ్యాంశం నుండి "సౌవార్తీకరణ పనిముట్ల" జాబితా
- ఫ్లిప్ చార్టు మరియు మార్కర్లు

## పరిచయం

ఇప్పుడు మనం సౌవార్తీకరణ శిక్షణను ముగించుకున్నాము. మన నేర్చుకున్న జ్ఞానాన్ని ఆచరణలో పెట్టడానికి ఇదే సమయం. ఈ పాఠ్యాంశం, మనం మన సమాజాలలోనికి "వెళ్ళి, శిష్యులను తయారు చేయుటకు"మనల్ని సిద్ధపరచుటపై దృష్టిని కేంద్రికరిస్తుంది.

### ఫలాలు సమయాన్ని తీసుకుంటాయి

బైబిల్‌లో, కొంతమంది వ్యక్తులు, క్రైస్తవులుగా మారడానికి వెంటనే నిర్ణయం తీసుకున్నారని మనం చూశాము. కాని, ఒక వ్యక్తి ఈ నిర్ణయం తీసుకోవడానికి తక్కువ సమయాన్ని తీసుకున్నట్లయితే, మరికొంత మంది చాలా ఎక్కువ సమయాన్ని తీసుకుంటారని మనం గుర్తుంచుకోవాలి. ఒక ఉదాహరణగా మీ సమాజంలో పెరిగిన వాస్తవ ఫలాన్ని గూర్చి ఆలోచించండి.

- స్థానికంగా ఉత్పతి అయిన వాటి పేర్లు రాయండి.
- విత్తనాలు నాటిన దగ్గర నుండి, పంటకోసేటంత వరకు ఎంత సమయం పట్టింది? *( సమాధానాలు నెలల నుండి సంవత్సరాల వరకు ఉంటాయి.)*

కొన్ని మొక్కలు, ఫలించడానికి చాలా సమయం తీసుకుంటాయి, కొన్ని చాలా తక్కువ సమయాన్ని తీసుకుంటాయి మరియు కొంతమంది అసలు ఎప్పుడు ఫలించరు. మన ప్రయాసంతా, విశ్వాసులు యేసుక్రీస్తులో నమ్మకంగా ఉంటారని మనం ఆశించే ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు అని మనం గుర్తుంచుకోవడం చాలా ప్రాముఖ్యం, కానీ చేసిన పనంతా ఉపయోగం లేనిది అని భావించకూడదు. యేసు మనకు ఇచ్చే ఆజ్ఞలు అన్ని మన వ్యక్తిగత ప్రయోజనం కొరకు ఉద్ధేశంచబడినవి.

### పొలాలు కోతకొచ్చాయి!

సౌవార్తీకరణ అనేది నిరంతర ప్రక్రియ అని, అది మనందరం కలిసి ఆనందించే విషయం అని యేసు చెబుతున్నాడు. 6వ పాఠ్యాశం నుండి సమరయ స్త్రీ యొక్క కథను జ్ఞాపకం చేసుకొనండి.

యోహాను 4:34–38 వరకు చదవండి.

- ఎవరు కలిసి వేడుక చేసుకుంటున్నారు? *( విత్తనాలు చల్లిన వ్యక్తి మరియు పంట కొసిన వ్యక్తి)*
- సౌవార్తీకరణ పని గురించి ఇది ఏమి చెబుతుంది?
  - o మనమందరం సువార్త పని చేసినప్పుడు, మనమందరం పంట కోతను ఆనందిస్తాము. మన ప్రయాస నేలను సిద్ధపరిచినా, విత్తనాలు నాటిన, లేదా పంటను కోసినా మనమందరం సౌవార్తీకరణ పనిని చేస్తూ దేవుని ఆజ్ఞకు విధేయత చూపాము కనుక మనమంతా ప్రయోజనం పొందుతాము.
  - o మన ప్రార్ధనలు, మాటలు మరియు క్రియలు, నిరంతరం క్రియాశీలకంగా ఉండాలి.*( విత్తనాలు చల్లే వ్యక్తి మరియు కోసే వ్యక్తి ఒకే సమయంలో పనిచేసినట్లు)*
  - o *సువార్త పని, నూతన విశ్వాసులను ఉత్పత్తి చేసినప్పుడు, మనమందరం ఎలా ప్రయోజనం పొందుతాము?(ఎక్కువ క్రైస్తవులు కలిగి ఉండడం వలన మన సమాజం ఎలా ప్రయోజనం పొందుతుందో కొన్ని విషయాలను గూర్చి ఆలోచించమని బృందాన్ని ప్రోత్సహించండి)*
  - o సౌవార్తీకరణ పని, నూతన విశ్వాసులను ఇచ్చిన ఇవ్వకపోయినా, మనం చేసే పని ఎలా ప్రయోజనకరమవుతుంది? (చర్చ *కొరకు అనుమతించండి. ఇక్కడ కొన్ని స్పందనలు ఉన్నాయి: మన విశ్వాసాన్ని బలపరుస్తుంది, మన మధ్యలో సంభంధాలను అభివృద్ధి పరుస్తుంది, మన సంతోషాన్ని అధికం చేస్తుంది, మన వ్యక్తిగత జీవితాలలో శోధనల్లో పడకుండా మనలకు కాపాడుతుంది, మొ॥నవి)*

కొంతమందికి సువార్త పని, ఫలాలను ఇవ్వడానికి సంవత్సరాలు సంవత్సరాలు తీసుకుంటుంది, కాని కొంతమందికి, ఎంతో త్వరగా ఫలాన్ని ఇస్తుంది. ఇది వివరించేది మనం కాదు, ఇది పరిశుద్ధాత్ముని పని! మన పని, నిరంతరం పనిని కొనసాగించడం, మరియు మన జీవితాలలో దేవుని దీవెలనచే ప్రయోజనం పొందుతాము!

**చిన్న బృంద కార్యచరణ**

యేసు, "....మీ కన్నులనెత్తి, పైరులను చూడండి! అవి కోతకు వచ్చివున్నాయి"

- మీ సమాజంలో "పొలాలు" ఎక్కడ ఉన్నాయి? *(మీ సమాజంలో ఇంకా చేరుకొనని వ్యక్తులను మరియు ప్రాంతాలను గూర్చిన కొన్ని ఆలోచనలను పంచుకొనండి. వాటిని వైట్ బోర్డు మీద లేదా చార్టు పేపర్)*

మనం ఇప్పుడే సువార్త పనిని ప్రారంభించాలి, ప్రార్ధనతో ప్రారంభించాలి. చిన్న బృందాలలో, మీ సమాజంలో "పొలాలను" పంట కొరకు దేవుడు సిద్ధపరచాలని ప్రార్ధించండి.

***సహాయకునికి సూచనలు:*** *తరగతిని చిన్న బృందాలుగా విభజించండి మరియు వారికి పైన పేర్కోన్న ప్రాంతాన్ని గాని లేదా వ్యక్తులను వారికి అప్పగించండి. 5-10 నిముషాలు బృందాలలో ప్రార్ధించండి.*

**వెళ్ళుటకు సిద్ధపరచుట**

ఈ రోజు తరగతిని విడిచి వెళ్ళడానికి ముందు, మీ సమాజాలలో, సువార్త పని ప్రారంభించడానికి మంచిగా సిద్ధపడిన వారై వెళ్ళాలని మేము కోరుకుంటున్నాము.

**చిన్న బృంద కార్యచరణ (3 బృందాలు)**

***సహాయకునికి సూచనలు:*** *మూడు బృందాలను చేయండి. ముందుగానే సిద్ధపరిచిన విద్యార్ధి మార్గదర్శకాలు, అవరోదాలు*

*మరియు పనిముట్లు చార్టులను క్రింద ఇవ్వబడిన విధంగా వారికి ఇవ్వండి. ప్రతి బృందం కేవలం ఒక చార్టుపై మాత్రమే పని చేయాలి.*

**<u>అభ్యాసం:</u>** ఎడమ వైపు వరుసలో, మన సమాజంలో మనం కనుగొన్న అవరోధాలను ప్రతి అంశం క్రింద రాయండి. మీరు సాధ్యమైన ప్రతి అవరోధాన్ని రాయవలసిన అవసరం లేదు, కాని అందరికి సంభంధించినవిగా అనిపించేవి రాయండి. కుడివైపు వరుసలో, ఆ అవరోధాన్ని పరిష్కరించే, పనిముట్లను మన జాబితానుండి ఎన్నుకొనండి. మీరు మన జాబితాలో లేని అదనపు ఆలోచనలను కూడా ఆలోచించవచ్చు.

**బృందం 1 : కఠిన మార్గంలో ఉండే అవరోధాలు**

ఇతరులు తమకు రక్షకుని యొక్క అవసరతను గుర్తించకుండా మార్గంలో అడ్డుగా ఉండే విషయాలు

| మన సమాజంలో కనుగొనే<br>**కఠిన మార్గంలోని అవరోధాలు** | కఠిన మార్గ అవరోధాలను<br>**తీసివేయడానికి పనిముట్లు** |
|---|---|
| **మానవ పాపస్వభావం**<br>*(మీ సమాజంలో కనుగొనే కీలక పాపాలను రాయండి)* | **ప్రార్ధన! మరియు....**<br>*(సూచన: ప్రస్తావించిన పాపంపై వెలుగును ప్రసరింపజేసే మూల వచనాల పట్టికను రాయండి)* |
| **సాతానీయ అబద్ధాలు**<br>*( మీ సమాజంలో కనుగొనే సర్వసాదారణ అబద్ధాల పట్టికను రాయండి)* | **ప్రార్ధన! మరియు...** |
| **మతపరమైన నమ్మకాలు**<br>*(ప్రజలను క్రైస్తవులుగా మారకుండా చేసే కొన్ని మతపరమైన నమ్మకాల జాబితాను రాయండి)* | **ప్రార్ధన !మరియు...**<br>*(కీలక వచనాలను ఉపయోగించండి. అవే ఇబ్బందులలో ఉన్న విశ్వాసులను వారికి పరిచయం చేయండి)* |
| **జ్ఞానం లేకపోవడం** | **ప్రార్ధన ! మరియు...**<br>*లేఖనాలను చదవండి..మొ॥నవి* |
| **ఇతరమైనవి**<br>*(ఇతర ఉదాహరణలు రాయండి)* | **ప్రార్ధన ! మరియు** |

## బృందం 2 : రాళ్ళ అవరోధాలు

## ఇతరులు యేసుని తమ స్వంత రక్షకునిగా అంగీకరించకుండా మార్గంలో అడ్డుగా నిలిచేవి

| మన సమాజాలలో మనం కనుగొనే రాళ్ళు | రాళ్ళను తీసివేయుటకు పనిముట్లు |
|---|---|
| **మత లేదా రాజకీయ నాయకుల నుండి వ్యతిరేకత**<br>(ఇక్కడ, మీ సమాజంలో మీరు చూసే మతపరమైన మరియు రాజకీయ వ్యతిరేకతలను ఇక్కడ పేర్కోనండి) | ప్రార్ధన! మరియు.... |
| **సామాజిక ఒత్తిడులు**<br>(సామాజిక ఒత్తిడులకు ఉదాహరణలు రాయండి) | ప్రార్ధన! మరియు.... |
| **స్నేహితులు**<br>(స్నేహితుల నుండి వచ్చే ఒత్తిడులకు కొన్ని ఉదాహరణలు రాయండి) | ప్రార్ధన! మరియు.... |
| **కుటుంబ ఒత్తిడులు**<br>(కుటుంబపరమైన ఒత్తిడులకు కొన్ని ఉదాహరణలు రాయండి) | ప్రార్ధన! మరియు.... |
| **ఇతర అంశాలు**<br>(ఇతర ఉదాహరణలు రాయండి) | ప్రార్ధన! మరియు.... |

## బృందం 3 : ముళ్ళు & కలుపు అవరోధాలు

యేసు శిష్యులుగా నమ్మకంగా కొనసాగకుండా మార్గంలో నిలిచే అవరోధాలు

| మన సమాజంలో మనం కనుగొనే<br>**ముళ్ళు / కలుపుమొక్కలు** | **కలుపును & ముళ్ళను తీసివేసే పనిముట్లు** |
|---|---|
| **సహకరించే వ్యక్తులు లేదా సంఘం లేకపోవడం** | *ప్రార్ధన! మరియు*<br>*(ఎవరు సహాకారంగా ఉంటారు* |
| **వ్యసనాలు**<br>(మన సమాజంలో సాధారణంగా ఉండే వ్యసనాల జాబితాను చేయండి) | *ప్రార్ధన! మరియు...* |
| **పాత అలవాట్లు**<br>(మన సమాజంలో కనబడే పాత అలవాట్ల జాబితాను చేయండి ఉదా: కొండెలు చెప్పడం, అబద్ధాలు మొ॥నవి) | *ప్రార్ధన! మరియు...* |
| **ఆందోళనలు**<br>(సాధారణంగా ఉండే ఆందోళనల జాబితా రాయండి) | *ప్రార్ధన! మరియు...* |
| **కోరికలు**<br>(సాదారణంగా ఉండే కోరికలను రాయండి) | *ప్రార్ధన! మరియు...* |
| **ఇతర అంశాలు**<br>(కొన్ని ఇతరు ఉదాహరణలు రాయండి) | *ప్రార్ధన! మరియు...* |

## చర్చించిన విషయాలను చెప్పుట

***సహాయకునికి సూచనలు:*** *ప్రతి బృందం వారి సమాధానములను తరగతితో చెప్పమనండి. ఇక్కడ పేర్కోనబడిన జాబితాలోని ప్రధానమైన అంశాలను వారు చర్చించుటకు వారికి సహాయం చేయండి. విద్యార్థులు, విద్యార్థి మాన్యువల్స్‌ని నింపుటకు సమయం ఇవ్వండి మరియు ఈ కఠిన, రాతి, ముళ్ళు మరియు కలుపుమొక్కల పట్టికలను, సంఘంలో అందరూ చూసే ప్రాంతంలో, వ్యక్తులు తరువాత ఉపయోగించుకొనగలుగునట్లు పెట్టండి.*

## ఇప్పుడు వెళ్ళండి

మనం యేసు మనకు వాగ్ధానం చేత మరియు ఆయన ఆజ్ఞ చేత మన ప్రోత్సహించబడదాము.

మత్తయి 28:18–20 వరకు చదవండి. *( "మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి" అనే మాటను నొక్కి చెప్పండి.)*

మీరు ఇప్పటికి సౌవార్తీకరణ పని చేయడానికి, సిద్ధంగా లేరని భావిస్తున్నట్లయితే,ఇక్కడ యేసు చెప్పిన చివరి మాటలను బట్టి ధైర్యాన్ని మరియు ఆదరణను తెచ్చుకొనండి : "ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను" భూమి మీదను, పరలోకమందును సర్వాధికారము కలిగిన యేసు, తానే మనతో కూడా ఉంటానని వాగ్ధానం చేశాడు.

- సౌవార్తీకరణ పని చేయడానికి మీకు ఇంకా ఏమైనా భయాలు ఉంటే కనుక, ఇప్పుడు వాటిని పంచుకొనండి?

పరిశుద్ధాత్ముడు, ప్రతి ఒక్కరికి, జ్ఞానాన్ని, ఆదరణను, మరియు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్ధన చేద్దాం. *(చర్చించుటకును మరియు ప్రార్ధనకును సమయాన్ని ఇవ్వండి)*

## వ్యక్తిగత స్పందన మరియు ప్రణాళిక - వ్యక్తిగత సౌవార్తీకరణ ప్రణాళిక

వెళ్ళమని యేసు చేత మనం ఆజ్ఞాపించబడ్డాము! ఈ మాడ్యూల్ అంతటిలో, ప్రార్ధన ద్వారా, వాక్యం ద్వారా మరియు క్రియల ద్వారా సౌవార్తీకరణ పని ఎలా చేయాలి సాధన చేశారు, మరియు పని చేయుటకు సిద్ధపడ్డారు. ఇప్పుడు ఒక ప్రణాళికను సిద్ధపరచుకొనండి.

ప్రణాళిక వేసుకోవడానికి 5–10 నిముషాలు ఒంటరిగా గడపండి.

1. దేవుడు, ఒక వ్యక్తిని లేదా ఒక ప్రాంతాన్ని సువార్తీకరించడానికి పిలుస్తున్నాడని భావిస్తే దానిని గూర్చి ఆలోచించండి.
2. నేలలను పరిగణలోనికి తీసుకొనండి, ఈ నేల ఆ వ్యక్తిని లేదా ఆ ప్రాంతాన్ని ఉత్తమంగా సూచిస్తుందో ఆలోచించండి.
3. ఈ వ్యక్తుల జీవితాలలో గాని/ ప్రాంతాలలో గాని ఏవైనా ప్రత్యేకమైన అవరోధాలు ఉంటే వాటిని గూర్చి ఆలోచించండి.
4. చివరికి, దేవుడు ఈ వ్యక్తులతో గాని, ప్రాంతాలలో గాని సాధన చేయమని చెప్పున్న సౌవార్తీకరణ పనిముట్ల జాబితాను తయారు చేయండి. (4వ లేదా ఇతర పాఠ్యాంశాల నుండి)

చిన్న బృంద కార్యచరణ

మీ ప్రణళికను, 3–4 వ్యక్తులున్న చిన్న బృందాలలో పంచుకొనండి. ఇతరులతో కలిసి ఈ వ్యక్తులను మరియు ఈ ప్రాంతాలను ఎంత ప్రభావవంతముగా సువార్తీకరించవచ్చో ఆలోచనలు చెబుతూ వారిని ప్రోత్సహించండి. మీరు చేరుకోవడానికి దేవుడు

మిమ్మల్ని పిలుస్తున్న వ్యక్తుల కొరకు/ ప్రాంతాల కొరకు ప్రార్ధించుటతో మీ చిన్న బృంద సమయాన్ని ముగించండి.

## పున:సమీక్ష

మనం సౌవార్తీకరణను గూర్చి నేర్చుకోవడంలో చాలా సమయాన్ని గడిపాము. ఇప్పుడు కొంత సమయాన్ని తీసుకుని, మనం ఏం నేర్చుకున్నామో బిగ్గరగా అందరితో పంచుకుందాము.

తరగతితో పంచుకొనండి:

- మీరు నేర్చుకున్న క్రొత్త విషయం
- మీరు నేర్చుకున్న ఆచరణాత్మకమైన మరియు ఉపయోగకరమైన విషయాలు
- సౌవార్తీకరణ గురించి మీ ఆలోచనను మరియు మీ నమ్మకాలను సవాలు చేసిన అంశాలు.
- ఈ మాడ్యూల్ నుండి మీరు నేర్చుకోవాలనుకునే అతి ప్రాముఖ్యమైన విషయం

## **ముగింపు**

మనం సువార్తీకులం! మాటల ద్వారా మరియు క్రియల ద్వారా సువార్త పని ఎలా చేయాలో యేసు తానే వ్యక్తిగత మాదిరి ద్వారా చూపించాడు.మన సమాజాలు కోతకు సిద్ధంగా ఉన్నాయి! నూతన విశ్వాసుల కోతపనిలో మనం పరిశుద్ధాత్మని పనిలో భాగస్వాములం అవ్వాలి మరియు యేసు తానే నిరంతరం మనతో కూడా ఉంటాడు!

చివరకు, పౌలు చెబుతున్న ఈ మాటల చేత సువార్త పని కొరకు ప్రోత్సహించబడండి:

"వారు విశ్వసింపని వానికి ఎట్లు ప్రార్ధన చేయుదురు?
వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?
ప్రకటించువారు లేకుండ వారెట్లు విందురు?
ప్రకటించువారు పంపబడని యెడల ఎట్లు ప్రకటించుదురు?
ఇందు విషయమై, ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించు వారి
పాదములెంతో సుందరమైనవి అని వ్రాయబడియున్నది."

ఇప్పుడు వెళ్ళండి! యేసు క్రీస్తుని గూర్చిన సువార్తను మీ మాటల ద్వారా మరియు మీ క్రియల ద్వారా ఇతరులతో పంచుకొనండి.

# విద్యార్థి మార్గదర్శకం

**సహాయకునికి సూచనలు:**

**–** పాఠ్యాశం 2: నా వ్యక్తిగత సాక్ష్యమును రాయుట – ప్రతి వ్యక్తికి ఒక కాపీ ఇవ్వండి.

– పాఠ్యాంశం 10 : అవరోధాలు మరియు పనిముట్లు – ప్రతి పట్టికను ఒక కాపీ చేసి, ఒక్కొ బృందానికి ఒక చార్టు ఇవ్వండి.

# వ్యక్తిగత సాక్ష్యమును వ్రాయుట

నా జీవితంలో రక్షకుని అవసరత **గ్రహించుట**

యేసుని వెంబడించడానికి ముందు నేను ఎలా ఉన్నాను?

నేను బంధీగా ఉన్న భయాలు, తప్పుడు నమ్మకాలు, ఇబ్బందులు/పాపాల పేర్లు

నాకు రక్షకుడు అవసరం అని నేను ఎలా తెలుసుకున్నాను?

యేసుని నా రక్షకునిగా **అంగీకరించుట**

నాకు యేసుని గూర్చి ఎవరు చెప్పారు? లేదా నేను యేసుని ఎలా కలిసాను?

నేను యేసు వెంబడించాలని నిర్ణయం తీసుకోవడానికి కారణం ఏమిటి?

యేసుని పొందుకోవడానికి నేను వేటిని విడిచిపెట్టాలి?

యేసు యొక్క నమ్మకమైన శిష్యునిగా **కొనసాగడం**

నా జీవితం ఎలా మారింది?

నేను ఆత్మీయంగా ఎదగడానికి నాకు ఎవరు సహాయం చేశారు?

నేను ఆత్మీయంగా ఎలా ఎదుగుతున్నాను?

కొంతసమయం తీసుకుని, ఈ అంశాలను మీ వ్యక్తిగత జీవితానికి అన్వయించుకొనండి. ఈ సమయంలో, కొద్దిసమయంలో మీ తరగతిలో ఇతరులకు మీ వ్యక్తిగత సాక్ష్యమును పంచుకొనుటకు సిద్ధపడుటకు గాను ఈ ప్రశ్నలకు సమాధానాలను ఆలోచించండి.

**1. నా జీవితంలో రక్షకుని యొక్క అవసరతను గుర్తించుట**

**2. యేసుని నా రక్షకునిగా అంగీకరించుట**

**3. యేసు యొక్క శిష్యునిగా నమ్మకంగా కొనసాగుట**

## **అవరోధాలు & పనిముట్లు**

**బృందం 1 : కఠిన మార్గంలో ఉండే అవరోధాలు**

ఇతరులు తమకు రక్షకుని యొక్క అవసరతను గుర్తించకుండా మార్గంలో అడ్డుగా ఉండే విషయాలు

| మన సమాజంలో కనుగొనే<br>**కఠిన మార్గంలోని అవరోధాలు** | కఠిన మార్గ అవరోధాలను<br>**తీసివేయడానికి పనిముట్లు** |
|---|---|
| **మానవ పాపస్వభావం**<br>*(మీ సమాజంలో కనుగొనే కీలక పాపాలను రాయండి)* | **ప్రార్ధన! మరియు....**<br>*(సూచన: ప్రస్తావించిన పాపంపై వెలుగును ప్రసరింపజేసే మూల వచనాల పట్టికను రాయండి)* |
| **సాతానీయ అబద్ధాలు**<br>*( మీ సమాజంలో కనుగొనే సర్వసాదారణ అబద్ధాల పట్టికను రాయండి)* | **ప్రార్ధన! మరియు...** |
| **మతపరమైన నమ్మకాలు**<br>*(ప్రజలను క్రైస్తవులుగా మారకుండా చేసే కొన్ని మతపరమైన నమ్మకాల జాబితాను రాయండి)* | **ప్రార్ధన !మరియు...**<br>*(కీలక వచనాలను ఉపయోగించండి.అవే ఇబ్బందులలో ఉన్న విశ్వాసులను వారికి పరిచయం చేయండి)* |
| **జ్ఞానం లేకపోవడం** | **ప్రార్ధన ! మరియు...**<br>*లేఖనాలను చదవండి..మొ॥నవి* |
| **ఇతరమైనవి**<br>*(ఇతర ఉదాహరణలు రాయండి)* | **ప్రార్ధన ! మరియు** |

## అవరోధాలు & పనిముట్లు

### బృందం 2 : రాళ్ళ అవరోధాలు

### ఇతరులు యేసుని తమ స్వంత రక్షకునిగా అంగీకరించకుండా మార్గంలో అడ్డుగా నిలిచేవి

| మన సమాజాలలో మనం కనుగొనే రాళ్ళు | రాళ్ళను తీసివేయుటకు పనిముట్లు |
|---|---|
| **మత లేదా రాజకీయ నాయకుల నుండి వ్యతిరేకత**<br>(ఇక్కడ, మీ సమాజంలో మీరు చూసే మతపరమైన మరియు రాజకీయ వ్యతిరేకతలను ఇక్కడ పేర్కొనండి) | ప్రార్దన! మరియు.... |
| **సామాజిక ఒత్తిడులు**<br>(సామాజిక ఒత్తిడులకు ఉదాహరణలు రాయండి) | ప్రార్దన! మరియు.... |
| **స్నేహితులు**<br>(స్నేహితుల నుండి వచ్చే ఒత్తిడులకు కొన్ని ఉదాహరణలు రాయండి) | ప్రార్దన! మరియు.... |
| **కుటుంబ ఒత్తిడులు**<br>(కుటుంబపరమైన ఒత్తిడులకు కొన్ని ఉదాహరణలు రాయండి) | ప్రార్దన! మరియు.... |
| **ఇతర అంశాలు**<br>(ఇతర ఉదాహరణలు రాయండి) | ప్రార్దన! మరియు.... |

## అవరోధాలు & పనిముట్లు

### బృందం 3 : ముళ్ళు & కలుపు అవరోధాలు

యేసు శిష్యులుగా నమ్మకంగా కొనసాగకుండా మార్గంలో నిలిచే అవరోధాలు

| మన సమాజంలో మనం కనుగొనే<br>**ముళ్ళు / కలుపుమొక్కలు** | **కలుపును & ముళ్ళను తీసివేసే<br>పనిముట్లు** |
|---|---|
| **సహకరించే వ్యక్తులు లేదా సంఘం లేకపోవడం** | *ప్రార్థన! మరియు*<br>*(ఎవరు సహకారంగా ఉంటారు* |
| **వ్యసనాలు**<br>(మన సమాజంలో సాధారణంగా ఉండే వ్యసనాల జాబితాను చేయండి) | *ప్రార్థన! మరియు...* |
| **పాత అలవాట్లు**<br>(మన సమాజంలో కనబడే పాత అలవాట్ల జాబితాను చేయండి ఉదా: కొండెలు చెప్పడం, అబద్ధాలు మొ॥నవి) | *ప్రార్థన! మరియు...* |
| **ఆందోళనలు**<br>(సాధారణంగా ఉండే ఆందోళనల జాబితా రాయండి) | *ప్రార్థన! మరియు...* |
| **కోరికలు**<br>(సాదారణంగా ఉండే కోరికలను రాయండి) | *ప్రార్థన! మరియు...* |
| **ఇతర అంశాలు**<br>(కొన్ని ఇతరు ఉదాహరణలు రాయండి) | *ప్రార్థన! మరియు...* |